

ESTD: 1999

www.voodayam.com

వుదయం

మీ నమ్మకమే మా తరగని సంపద
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
46 Years
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

ఖమ్మం | 01-11-2026 ఆదివారం | సంపుటి : 14 | సంచిక :23 | SINCE 27 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 1.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously published from Khammam, Hyderabad, Adilabad, Karimnagar, Guntur & Warangal | Follow us on

జల సంరక్షణకు ప్రతి ఒక్కరూ

ప్రాధాన్యత ఇవ్వాలి

నీటి వనరుల పరిరక్షణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

హైదరాబాద్ నీటి భద్రతకు సమష్టి కృషి అవసరం

శుద్ధి చేసిన మురుగునీటి వినియోగాన్ని పెంచాలి: రేవంత్ రెడ్డి



హైదరాబాద్, నవంబర్ 1 (వుదయం) :

నగర ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరాతో పాటు మురుగునీటి నిర్వహణ సేవలు అందిస్తున్న హైదరాబాద్ జలమండలి 37వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జలమండలి అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.గత 37 ఏళ్లుగా హైదరాబాద్ ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడంలో, మురుగు నీటి నిర్వహణలో జలమండలి కీలకంగా వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నగర అభివృద్ధి, ప్రజల ఆరోగ్య పరిరక్షణతో పాటు సమగ్ర ప్రగతికి సంస్థ అందించిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు.

వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగర అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి భద్రత, జల వనరుల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావం, మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో మంచినీటి వనరులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గృహావసరాలకు కాకుండా ఇతర అవసరాలకు తాగునీటిని వినియోగించడాన్ని తగ్గించేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

జల సంరక్షణలో భాగంగా జలమండలి ప్రారంభించిన 'హరిత ట్యాంకర్ కార్యకలాపాలు' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి అభినందించారు. సుస్థిర నీటి నిర్వహణ దిశగా ఇది సరైన సమయంలో తీసుకున్న కీలక నిర్ణయమని పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖలు, పరిశ్రమలు, నిర్మాణ సంస్థలు, వాణిజ్య సంస్థలు తమ తోటల పెంపకం, నిర్మాణ పనులు, పారిశ్రామిక అవసరాల కోసం శుద్ధి చేసిన మురుగునీటిని విరివిగా వినియోగించాలని రేవంత్ రెడ్డి కోరారు. ఇలా చేయడం ద్వారా తాగునీటిపై ఆధారపడటాన్ని తగ్గించవచ్చని, గృహావసరాలకు అవసరమైన మంచినీటిని సమృద్ధిగా అందుబాటులో ఉంచవచ్చని తెలిపారు. నీటి సంరక్షణ అనేది ఒక్క ప్రభుత్వానికే పరిమితమైన బాధ్యత కాదని, ప్రజలందరూ సమిష్టిగా భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. భవిష్యత్తు తరాలకు జల వనరులను అందించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నీటి భద్రత కలిగిన హైదరాబాద్ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా హైదరాబాద్ జలమండలి తన ప్రస్థానంలో మరిన్ని విజయాలు సాధించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

అబద్ధాలు, అరాచకమే

విపక్షాల విధానం: అమిత్ షా

చండీగఢ్, నవంబర్ 1 (ఎఎంస్) :



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రధానమంత్రి కావాలనే ఆశ ఉంటే జీవితాంతం మాక్ పార్లమెంటులోనే గడపాలని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. 1984లో సిక్కుల ఊచకోత జరిగిన రోజునే రాంలీలా మైదానంలో సభ నిర్వహించడం బాధితుల గాయాలను మళ్లీ కెలికినట్లుగా ఉందని మండిపడ్డారు. చండీగఢ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అబద్ధాలను ప్రచారం చేయడం, అరాచక పరిస్థితులను సృష్టించడం, పార్లమెంటు కార్యకలాపాలకు అడ్డంకులు కల్పించడమే ప్రతిపక్షాల అసలు విధానమని అమిత్ షా విమర్శించారు.

1984 నవంబర్ 1న దేశవ్యాప్తంగా వేలాది మంది సిక్కులు ఊచకోతకు గురయ్యారని గుర్తుచేశారు. ఒక రాజకీయ పార్టీ ప్రేరేపణతో జరిగిన ఇలాంటి హింసాత్మక ఘటనలు దేశ చరిత్రలో గతంలో ఎన్నడూ చోటుచేసుకోలేదని వ్యాఖ్యానించారు. 2014లో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిక్కు వ్యతిరేక అల్లర్లకు సంబంధించిన కేసులను తిరిగి విచారణకు స్వీకరించిందని తెలిపారు. ఈ ఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున పరిహారం అందించడంతో పాటు, హింసాకాండలో భాగస్వాములైన కాంగ్రెస్ నాయకులను జైలుకు పంపించినట్లు అమిత్ షా పేర్కొన్నారు. మరోవైపు, ప్రతిపక్షాలు నిర్వహించిన 'చలో దిల్లీ' సభపై కేంద్ర మంత్రి జేపీ నడ్డా తీవ్ర విమర్శలు చేశారు. ఈ కార్యక్రమాన్ని బాధ్యతారహితమైన రాజకీయ నాటకంగా అభివర్ణించారు. దిల్లీలో అశాంతి సృష్టించి, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని అస్థిరపరచడమే ఈ ర్యాలీ వెనుక ఉద్దేశమని ఆరోపించారు. పండుగల సమయంలో దుకాణదారులు, వ్యాపారులకు ఇబ్బందులు కలిగించడం, దేశ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో దెబ్బతీయడం కూడా ఈ నిరసన కార్యక్రమం లక్ష్యాల్లో భాగమని జేపీ నడ్డా విమర్శించారు. భారత్ బలమైన ప్రజాస్వామ్య దేశమని, ఇక్కడ పాలన అల్లర్లు, అందోళనల ఆధారంగా కాకుండా రాజ్యాంగం, ప్రజల తీర్పు ప్రకారమే కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ఓట్ల తొలగింపుతో ప్రజాస్వామ్యానికి ముప్పు: సీఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ, నవంబర్ 1 (ఎఎంస్) :

ఓట్ల తొలగింపు కుట్రకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు కదిలారు. దిల్లీలోని తెలంగాణ భవన్ నుంచి రాంలీలా మైదానానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ర్యాలీగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 13.5 కోట్ల ఓట్లను తొలగించారని ఆరోపించారు. రానున్న రోజుల్లో మరో 20 కోట్ల ఓట్లను తొలగించేందుకు కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. దిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారాన్ని కాపాడేందుకే పేదల ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తొలుత ప్రయోగాత్మకంగా మూడు రాష్ట్రాల్లో ఇలాంటి చర్యలకు పాల్పడి ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకున్నారని విమర్శించారు.

పది నిమిషాల్లో ఇరాన్ అణు సామర్థ్యాన్ని ధ్వంసం చేయగలం: ట్రంప్



వాషింగ్టన్: అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు ఎలాంటి దాడులకు పాల్పడినా వాటికి అదే స్థాయిలో ప్రతిదాడులు చేయాలని ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ తన సైనిక దళాలకు పిలుపునిచ్చారు. ఈ వ్యాఖ్యలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇరాన్ అణు సామర్థ్యాన్ని ఇప్పటికే చాలా వరకు నిర్వీర్యం చేశామని, ఇక రెండు లక్ష్యాలు మాత్రమే మిగిలి ఉన్నాయని వెల్లడించారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. తమకు అవసరమైతే కేవలం పది నిమిషాల్లోనే ఇరాన్ అణు సామర్థ్యాన్ని పూర్తిగా ధ్వంసం చేయగలమని హెచ్చరించారు. తమ లక్ష్యాల్లో పికాక్స్ పర్వతం కూడా ఉందని స్పష్టం చేశారు. అయితే ఇరాన్‌తో చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆ దేశ నాయకత్వంపై మాత్రం తనకు ఏమాత్రం నమ్మకం లేదని వ్యాఖ్యానించారు. అమెరికా ఎప్పుడు దాడులు చేస్తుందనే విషయాన్ని ముందుగానే ప్రకటిస్తుందా? అని ప్రశ్నించిన ట్రంప్.. దాడులు చేయాలని నిర్ణయించుకున్నప్పుడు అందరికీ ముందస్తు సమాచారం ఇచ్చి మరీ వ్యవహరిస్తామా? అంటూ వ్యాఖ్యానించారు.

పికాక్స్ పర్వతంపై అమెరికా గురి

ఇరాన్‌లోని కుహ్ఏ కోలాంగ్ గాజ్ లా పర్వత ప్రాంతాన్ని స్థానికంగా పికాక్స్ పర్వతంగా పిలుస్తారు. ఇది జాగ్రాస్ పర్వత శ్రేణిలో ఉండగా, నతాంజ్ అణు కేంద్రానికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇరాన్ తన అణు కార్యక్రమానికి అవసరమైన కేంద్రాపగామి యంత్రాలను ఈ పర్వత ప్రాంతంలోని భూగర్భ కేంద్రాలకు తరలించి ఉండవచ్చని ఇజ్రాయెల్ నిఘా వర్గాలు గతంలో అనుమానించాయి.

రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై దాడిని సహించం: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, నవంబర్ 1 (ఎఎంస్) :



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థలపై దాడికి పాల్పడిన వారు ప్రస్తుతం నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని వ్యాఖ్యానించారు. దేశానికి ఆత్మలాంటి రాజ్యాంగాన్ని బలహీనపరిచే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని స్పష్టం చేశారు. దిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ తన బాధ్యతల నుంచి తప్పించుకోలేరని, ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. దేశంలో జరుగుతున్న పరిణామాలపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది ఏ ఒక్క రాజకీయ నాయకుడికో, పార్టీకి సంబంధించిన పోరాటం కాదని, దేశంలోని యువత, మహిళలు, రైతులు, కార్మికుల ఆకాంక్షలకు ప్రతిరూపమని పేర్కొన్నారు. తనకు మతం కంటే ప్రతి భారతీయుడి గొంతుకే ముఖ్యమని స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని దెబ్బతీసే చర్యలను ఎంతమాత్రం సహించబోమన్నారు. దేశంలో చాలా కాలంగా ఓట్ల చోరీ జరుగుతోందని, ఈ అక్రమాల ఆధారంగానే 2024 లోక్‌సభ ఎన్నికలతో పాటు పలు రాష్ట్రాల ఎన్నికల్లో విజయం సాధిస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశంలోని కీలక వ్యవస్థలన్నీ ఇద్దరు, ముగ్గురు వ్యక్తుల చేతుల్లోనే ఉండాలనే విధానాన్ని తాము అంగీకరించబోమని తెలిపారు. దేశాన్ని సరైన మార్గంలో నడిపించాలంటే ముందుగా కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఆయన చట్టపరమైన చర్యలను ఎదుర్కొని జైలుకు వెళ్లాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ ఎక్కడికీ వెళ్లడం లేదంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపైనా రాహుల్ గాంధీ స్పందించారు. తప్పించుకోవాలని ప్రయత్నించినా అది సాధ్యం కాదని అన్నారు. గత పన్నెండేళ్లలో దేశంలోని ఏ వర్గానికైనా నిజంగా ప్రయోజనం చేకూరిందా? అని ప్రశ్నించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో, రైతుల ఆదాయాన్ని పెంచడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కొంతమంది సంపన్న వ్యాపారవేత్తలకు లాభాలు చేకూర్చడమే లక్ష్యంగా మోదీ పాలన సాగుతోందని ఆరోపించారు. బెలికాం రంగం, ఓడరేవులు, బ్యాంకులు వంటి కీలక రంగాలను ఒకే వ్యక్తి ఆధీనంలోకి వెళ్లేలా చేస్తున్నారని మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షా కలిసి దేశ సంపదను అమ్ముకుంటున్నారని రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విమర్శించారు.

హరీశ్ రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో చిక్కు



హైదరాబాద్, నవంబర్ 1 (వుదయం) :

తెలంగాణలో తీవ్ర రాజకీయ దుమారం రేపిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్ రావుపై కేసు నమోదైంది. చక్రధర్‌గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ చర్యలు తీసుకున్నారు. 2023లో తనతో పాటు తన భార్య ఫోన్‌ను కూడా అక్రమంగా నిఘా పెట్టి వినికిడి చేశారని చక్రధర్‌గౌడ్ గతంలో ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఫిర్యాదుతో పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో తొలుత కేసు నమోదైంది. అనంతరం ఈ కేసును పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ నుంచి సిద్దిపేట పన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. అక్కడ తాజాగా ప్రథమ సమాచార నివేదిక నమోదు చేయడంతో పాటు, పంజాగుట్టలో గతంలో నమోదైన కేసుకు అదనపు సెక్షన్లను జతచేశారు. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రూ.60 లక్షల నకిలీ నోట్లు పట్టివేత

సికింద్రాబాద్ నవంబర్ 1 (వుదయం) :

రైలు మార్గంలో భారీ మొత్తంలో నకిలీ కరెన్సీని తరలించే ప్రయత్నాన్ని రైల్వే పోలీసులు భగ్నం చేశారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో తనిఖీలు నిర్వహిస్తుండగా రూ.60 లక్షల విలువైన నకిలీ నోట్లు పట్టుబడ్డాయి. ఈ ఘటనలో రాజస్థాన్‌కు చెందిన శివరతన్ మహియాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. రాజస్థాన్‌లోని బికనేర్ జిల్లాకు చెందిన శివరతన్ మహియాకు మరో నిందితుడు ఓం ప్రకాశ్ నకిలీ నోట్లను అప్పగించాడు. అక్టోబరు 28న జైపూర్ రైల్వే స్టేషన్‌లో నకిలీ కరెన్సీతో కూడిన సంచిని శివరతన్‌కు అందజేసిన ఓం ప్రకాశ్.. దానిని ముంబయిలోని ఓ వ్యక్తికి చేరవేయాలని సూచించాడు. ఈ పని చేసినందుకు ప్రతిఫలంగా రూ.2.20 లక్షలు చెల్లిస్తానని ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఒప్పందం ప్రకారం శివరతన్ మైసూరు రైలులో కాచిగూడకు చేరుకున్నాడు. అనంతరం అక్టోబరు 31న ముంబయి ఎల్‌టీటీ రైలులోని సాధారణ బోగీలో ప్రయాణిస్తూ నకిలీ నోట్లను తరలిస్తున్నాడు.



ఇంతే కదా...!



న్యాయ విద్యార్థిని ఆత్మహత్య

శాతవాహన విశ్వవిద్యాలయంలో విషాదం

కరీంనగర్, నవంబర్ 1 (వుదయం) :



శాతవాహన విశ్వవిద్యాలయంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. విశ్వవిద్యాలయ వసతి గృహంలో ఎల్ఎల్బీ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని చంద్రకళ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనతో ప్రాంగణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన చంద్రకళ శాతవాహన విశ్వవిద్యాలయంలో న్యాయ విద్యను అభ్యసిస్తోంది. ఈ క్రమంలో ఆదివారం (నవంబర్ 1) వసతి గృహంలోని గదిలో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. దీనిని గమనించిన తోటి విద్యార్థులు వెంటనే విశ్వవిద్యాలయ సిబ్బందికి సమాచారం అందించారు. సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకున్నారు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. చంద్రకళ ఆత్మహత్యకు గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా ఆమె ఫోన్‌ను పరిశీలిస్తూ, చివరిసారిగా ఎవరితో మాట్లాడిందనే వివరాలను సేకరిస్తున్నారు. విద్యార్థిని ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులపై పూర్తి వివరాలు తెలి



ఇందిరా గాంధీ 42వ వర్ధంతి సందర్భంగా
నాచారంలో కాంగ్రెస్ నాయకుల ఘన నివాళులు

కాప్రా (వుదయంప్రతినిధి) అక్టోబర్ 31,

మేడ్చల్ జిల్లా నాచారం సర్కిల్ పరిధిలోని 19వ డివిజన్ హౌసింగ్ బోర్డు కాలనీలో భారత మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలేపాక అంజయ్య వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది
ఈ కార్యక్రమంలో , శక్తి సాయినగర్ డివిజన్ అధ్యక్షులు కిట్టు హెచ్ఎంటీ నగర్ డివిజన్ అధ్యక్షులు మహేష్ అలాగే ముఖ్య నాయకులు అశ్వద్ధామ రెడ్డి సీతారామ రెడ్డి పాల్గొన్నారు
ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు ఇంజ మల్లేష్, జెమినీ, సమ్మయ్య , నరేందర్ , శ్రీనివాస్ రెడ్డి , యాదన్న, గౌడ్ ,అనిల్ సురేష్‌గౌడ్ జానీ , బాబు , పంగ యాకూబ్ , కాంతారావు , లాజర్ గడ్డం యాదగిరి , బి. అంజయ్య, మరియు *మహిళా నాయకురాలు రజిత రాణి పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటు నమోదుకు బీఆర్ఎస్ బాట

- ఆమనగల్లులో ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో నమోదు కార్యక్రమం
- ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ఇన్‌చార్జి రజిని సాయిచంద్
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న పట్టభద్రులు





ఆమనగల్లు, నవంబర్ 1 (వుదయం):
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు పట్టణ కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆమనగల్ మండల ఇన్‌చార్జి ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కల్వకుర్తి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇన్‌చార్జి రజిని సాయిచంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టభద్రులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఓటరు నమోదును చేసుకున్నారు. పట్టభద్రుల ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో కీలకమని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని తమ హక్కును కాపాడుకోవాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, పుల్లారెడ్డి అనూష శ్రీశైలం, ఏనమల్ల రమేష్, సీనియర్ నాయకుడు గుత్తి బాలస్వామి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు శ్రీను నాయక్, సైదులు గౌడ్, విటాయిపల్లి రమేష్, జంతుక కిరణ్, గుజ్జరి గోపి, ప్రశాంత్ నాయక్, పంతు నాయక్, సాలెయ్య, బండగల చందు, అశ్విన్, కొమ్ము కిరణ్, కొప్పు మహేష్, శ్రీకాంత్, సురిగి మల్ల, శేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

తుపానుపై ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి

- వరి కోతలను వాయిదా వేసుకోవాలి.. ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- అధికారులంతా మండలాల్లో అందుబాటులో ఉండాలి: జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



మెదక్, నవంబర్ 02 (చిలిపిచెడ్ వుదయం ప్రతినిధి):
తుపాను ప్రభావంతో వర్షాలు కురుస్తున్నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. రైతులకు ముందస్తు సమాచారం అందిస్తూ పంటలకు నష్టం వాటిల్లకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.
వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా వరి పంట కోతకు వచ్చిన నేపథ్యంలో రైతులు ప్రస్తుతానికి కోతలను వాయిదా వేసుకోవాలని కోరారు. ఇప్పటికే కోతలు కోసి కల్లాల్లో ఆరబోసిన వరి ధాన్యం వర్షానికి తడవకుండా టార్పాలిన్లు కప్పి రక్షించుకోవాలని సూచించారు.రైతులకు పంటల రక్షణపై వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తు సూచనలు అందించాలని, క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. తుపాను ప్రభావంతో ఎలాంటి నష్టం జరగకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని మండలాల అధికారులు స్థానికంగా అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే స్పందించి ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు. ప్రజలు, రైతులు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ అధికారుల సూచనలు పాటించాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ కోరారు.

కేసీఆర్ పాలనను ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారు
మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

- చించోడ్ గ్రామంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు





రంగారెడ్డి జిల్లా
ఫరూఖ్ నగర్ మండలం చించోడ్ గ్రామం, పటేల్ కుంట తండాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ షాద్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై. అంజయ్య యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. నాయకులు గౌస్ ఖాన్, లచ్చు నాయక్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీని వీడి గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో సాగిన ప్రజా సంక్షేమ పాలనను ప్రజలు మరోసారి కోరుకుంటున్నారని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతులకు, అన్ని వర్గాల ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు నేటికీ గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే రాష్ట్రంలో పరిస్థితులు మరోలా ఉండేవని అభిప్రాయపడ్డారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని, దీంతో ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుందని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని, అందరూ ఐక్యంగా పనిచేసి షాద్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు, కార్యకర్తలు:
లచ్చు నాయక్, శ్రీకాంత్, సంతోష్, ప్రవీణ్ కుమార్, నవీన్, గణేష్, రాజేష్, బసు, పి.టి. ప్రకాష్, సోను ప్రకాష్, లడ్డు, సోను, అశోక్, చింటూ, చందర్ నాయక్, మెగ్యా నాయక్, ప్రతాప్ నాయక్, సురేష్, గణేష్ తొల్యా, ప్రసాద్, కిషన్ నాయక్, నాగ చైతన్య, దశరథ్ నాయక్, ధర్మ నాయక్, షక్రు నాయక్, శంకర్ నాయక్, వంశీ, నర్సింహ నాయక్, రేక్యా నాయక్, లక్ష్మణ్ నాయక్, శ్రీను చున్నుమియా నాయక్, బద్రి, వినోద్ నాయక్, శ్రీను జేసీబీ నాయక్, తరుణ్, సోని నాయక్, నరేష్ నాయక్, రెడ్డి నాయక్, రమేష్ నాయక్, గౌస్ ఖాన్, నవాబ్, ఖదీర్ భాయ్, సిరాజ్, అలీ, ఘనీ మియా, షోయబ్, అను ఎండీ, మోసిన్ ఎండీ, టి. రాజు, అరుణ్, సాయికుమార్, నరసింహ, కిరణ్, ప్రవీణ్, ప్రకాష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, సర్పంచ్ గీత వీరేశం, మాజీ సర్పంచులు రంగయ్య గౌడ్, మచ్చేందర్, స్థానిక మాజీ సర్పంచ్ దామోదర్ తోపాటు బాలరాజ్ పి, లోకేష్, మహమ్మద్, అన్వర్, మహబూబ్, రమేష్, రాజేష్, సిద్దయ్య, అమీర్, జి. శివ, గణేష్, ప్రతాప్, నరేష్, శ్రీను, వినోద్, నర్సింహులు, సద్దాం, ప్రవీణ్, శ్రీను బద్రు, కె. పండు, జి. వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల రిలే నిరాహార దీక్షలు 46 వ రోజుకు చేరిక



ఆల్వాల్ నవంబర్ 1 : వూదయ్యం ప్రీతినిధి
తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అల్వాల్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 46 వ రోజుకు చేరుకున్నాయి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసి, ఉద్యమంలో ముందుండి పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి, వారికి తగిన గౌరవం కల్పించాలని దీక్షా శిబిరం వేదికగా నాయకులు డిమాండ్ చేశారు. *
ఉద్యమకారుల సంక్షేమానికి సంబంధించిన విధివిధానాలను వెంటనే ఖరారు చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ గుర్తింపు కార్డులు, సంక్షేమ పథకాలు అందించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.
*
ఈరోజు రిలే నిరాహార దీక్షలో బి. పరమేశ్వర్, బి. బాల్ రెడ్డి * కూర్చున్నారు
ఈ కార్యక్రమంలో పటోళ్ల సురేందర్ రెడ్డి, పుట్నాల కృష్ణ, డోలి సుదీర్, అనంతుల సంతోష్, ముత్యాలు అరుణ్ తదితరులు పాల్గొని దీక్షకు సంఘీభావం తెలిపారు.

నవంబర్ 28న నవోదయ ఆరో తరగతి ప్రవేశ పరీక్ష..
హాల్‌టికెట్లు విడుదల

- ఆన్ లైన్ లో డౌన్లోడ్ చేసుకోవచ్చు



వుదయం ప్రతినిధి కీసర నవంబర్ 1.
జవహర్ నవోదయ విద్యాలయం లో 20272028 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశాల కోసం నిర్వహించనున్న ప్రవేశ పరీక్ష ఈ నెల 28 న ఎంపిక చేసిన పరీక్ష కేంద్రాలలో పరీక్ష జరగనుందని పాఠశాల ప్రిన్సిపల్ కే మాధవరావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల హాల్ టికెట్లు విడుదలైనట్లు పేర్కొన్నారు.విద్యార్థులు,తల్లిదండ్రులు నవోదయ అధికారిక వెబ్ సైట్ https://cbseitms.rcil.gov.in/nvs/ ద్వారా హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.

కేసీఆర్ నగర్ ఫేజ్-2లో ఘనంగా గ్యారహ్వీ షరీఫ్ కార్యక్రమం..



వుదయం, తెల్లాపూర్ ప్రతినిధి (నవంబర్ 1)
తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కేసీఆర్ నగర్ ఫేజ్ 2, 101వ బ్లాక్ సమీపంలో ఆదివారం బీఆర్ఎస్ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో గ్యారహ్వీ షరీఫ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, తెల్లాపూర్ బీఆర్ఎస్ గ్రామ మాజీ అధ్యక్షుడు ఇంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ నగర్ ఫేజ్ 2 బీఆర్ఎస్ నాయకులు మల్లేష్ యాదవ్, కోటేష్ నాయక్, సిరాజ్, రవి, మహేష్, అనిల్ రాథోడ్, సుధాకర్, లింగన్న, బైరెడ్డి, పాండు నాయక్, రామ్ రెడ్డి, గోపి, రాము, జహీంఖీర్, మధు చారి, అజిజ్, నాగమణి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారికి డిన్నర్ ఏర్పాటు చేశారు.

ఆల్వాల్ జానకీనగర్‌లో భారీ చోరీ..
29.2 తులాల బంగారం, నగదు అపహరణ





ఆల్వాల్ నవంబర్ 1వుదయం
ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగతనానికి పాల్పడ్డారని సుమారు 29.2 తులాల బంగారం, 28 గ్రాముల వెండి, లక్షా ఇరవై వేయిల నగదు ఎత్తుకపోయినట్లు బాధితులు తెలిపారు.
దమ్మాయి గూడలోని బంధువుల ఇంటికి వెళ్లివచ్చేసరికి దొంగతనం జరిగినట్లు తెలిపారు.
ఎదురుగా ఉండే ఇంటి వారు తమ ఇంటి తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించి సమాచారం ఇచ్చారని, దమ్మాయి గూడ నుంచి వచ్చి చూసే సరికి ఇలా జరిగిందని నర్సింహా మూర్తి తెలిపారు. అయితే ఎవరో తాము బయటకు వెళ్ళే విషయం తెలిసే ఈ ఘటనకు పాల్పడి ఉంటారని అనుమానంగా ఉందని బాధితులు తెలిపారు.
ఆల్వాల్ పోలిస్టేషన్ లో ఫిర్యాదు చేశామని. ఆల్వాల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

అఖిల భారత కిసాన్ సభ 36వ మహాసభలను జయప్రదం చేయండి : ఎం. శ్రీనివాసులు



నాగర్ కర్నూల్ రూరల్, నవంబర్ 1 (వుదయం ప్రతినిధి) :
అఖిల భారత కిసాన్ సభ (AIKS) 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాసులు కోరారు.ఆదివారం నాగర్ కర్నూల్ లోని సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలు నల్లగొండ పట్టణంలో ఈ నెల 15,16,17,18 తేదీలలో జరుగుతున్నాయన్నారు. 15వ తేదీన లక్ష మందితో బహిరంగ సభ జరుగుతుందని, ఈ బహిరంగ సభలో జిల్లా వ్యాప్తంగా రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.
అఖిల భారత మహాసభల్లో దేశవ్యాప్తంగా వెయ్యి మందికి పైగా ప్రతినిధులు పాల్గొంటారని, దేశంలోని వివిధ రాష్ట్రాల రైతు సమస్యలు, వ్యవసాయ రంగ సమస్యలు, వస్తున్న మార్పులపై కూలంకషంగా చర్చించి భవిష్యత్తులో దేశవ్యాప్త రైతాంగ ఉద్యమాల నిర్వహణపై నిర్ణయాలు తీసుకుంటారన్నారు. భారతదేశంలోనే అతిపెద్ద రైతు సంఘంగా అఖిల భారత కిసాన్ సభ కొనసాగుతోందని, 1936 ఏప్రిల్ 11న బీహార్‌లో ఏర్పాటైన ఈ సంఘానికి మొదటి కార్యదర్శిగా ఎన్.జి. రంగా, అధ్యక్షుడిగా సహజానంద సరస్వతి ఎన్నికయ్యారని గుర్తు చేశారు. సాయుధ తెలంగాణ రైతాంగ పోరాటం జరిగిన గడ్డపై 36వ మహాసభలు జరగడం చారిత్రాత్మకమని, భవిష్యత్తులో రైతాంగ ఉద్యమాలను బలోపేతం చేసేందుకు ఈ సభలు ఉపయోగపడతాయన్నారు.
ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగరాజు గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు వి. వెంకటేష్, ప్రజా సంఘాల నాయకులు మధు, పొదిల రామయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి తనయుడు అవినాష్ రెడ్డి
హల్‌చల్.. నూతన వధూవరులకు ఆశీస్సులు!



తాండూరు నవంబర్ 1 వుదయం ప్రతినిధి)
తాండూరు పట్టణంలో ఆదివారం నిర్వహించిన పలు వివాహ వేడుకల్లో తాండూరు శాసనసభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డి తనయుడు, యువనేత బుయ్యాని అవినాష్ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పట్టణంలోని వివిధ ఫంక్షన్ హాళ్లలో జరిగిన శుభకార్యాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ.. నూతన దంపతులు ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్ల సుఖసంతోషాలతో దంపత్య జీవితాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే తనయుడి రాకతో కళ్యాణ వేదికల వద్ద కోలాహలం నెలకొంది. ఈ కార్యక్రమాల్లో తాండూరు నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, తాండూర్ మున్సిపల్ చైర్మన్ నీరజ బాలెడ్డి, కోట బాస్ పల్లి సర్పంచ్ సరూప వెంకటరామిరెడ్డి, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అవినాష్ రెడ్డికి ఘనస్వాగతం పలికారు. వారితో పాటు కాంగ్రెస్ నాయకులు రవీందర్ గౌడ్ ఎమ్మార్వో మహేష్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, హరీశ్వర్ రెడ్డి, రాసునం మల్ రెడ్డి, చెంగోల్ రాము యాదవ్, కౌన్సిలర్ దివిటి ఎల్లప్ప, పాల్గొన్నారు

ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు యువత ఉద్యమించాలి : కిల్లె గోపాల్



నాగర్ కర్నూల్, నవంబర్ 1 (వుదయం ప్రతినిధి) :
ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకై యువత ఉద్యమించాలని డీవైఎఫ్ఐ ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి కిల్లె గోపాల్ పిలుపునిచ్చారు.
ఆదివారం డీవైఎఫ్ఐ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో ఆయన డీవైఎఫ్ఐ జెండాను ఎగురవేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డీవైఎఫ్ఐ 1980 నవంబర్ 1,2,3 తేదీలలో పంజాబ్ రాష్ట్రంలో ఏర్పడిందన్నారు. ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు దేశంలో యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ప్రజల కోసం పనిచేస్తూ డీవైఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు ప్రాణాలను సైతం అర్పించారన్నారు.
దేశంలో నేడు ప్రజాస్వామ్యం లేకుండా నియంతృత్వ పోకడలు పోతున్నారని, ఎస్ఐఆర్ పేరుతో దేశంలో 13 కోట్ల ఓటర్లను తొలగించారని ఆరోపించారు. నరేంద్ర మోడీ ఆశీస్సుల కోసం ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ పనిచేస్తున్నారని, రాజ్యాంగ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని, వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా యువత నిర్వహిస్తున్న పోరాటాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగపూర్ మధు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం. శ్రీనివాసులు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న, ఉపాధ్యక్షుడు అశోక్, డీవైఎఫ్ఐ నాయకులు సురేష్, అంబేద్కర్, రాము, వెంకటేష్, మణి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుక



(వుదయం ప్రతినిధి) పాపన్నపేట, నవంబర్: 1
మెదక్ యువ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ రావు పుట్టిన రోజు వేడుకను ఆదివారం పాపన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ప్రధాన చౌరస్తా సమీపన కేకు కట్ చేశారు. పాపన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పేరిట ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నరేందర్ గౌడ్,సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు నీరుడి వెంకటేశం,సర్పంచులు పావని,రాణెమ్మ,స్వప్న,విజయదుర్గా,సుశీల,అంజయ్య,శ్రీనివాస్,నాయకులు గోవింద్ నాయక్,ఖలీమ్, కిష్టయ్య,సంగమేశ్వర్,భూమన్న, మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

రామాయణం మానవ జీవితానికి ఆదర్శం : మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి



తిమ్మాజిపేట, నవంబర్ 1 (వుదయం ప్రతినిధి) :
తిమ్మాజిపేట మండలం నేరళ్లపల్లి గ్రామంలో సంపూర్ణ రామాయణ పారాయణం ముగింపు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.
ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ప్రార్థించినట్లు తెలిపారు. రామాయణం మానవ జీవితానికి ఆదర్శప్రాయమైన మహోన్నత ఇతిహాసమని, శ్రీరాముని జీవితం సత్యం, ధర్మం, త్యాగం, న్యాయం, కర్తవ్యనిష్ఠ వంటి విలువలను బోధిస్తుందన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు ప్రజల మధ్య ఐకత్య, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయన్నారు.
ఈ పవిత్ర కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించిన నిర్వాహకులను, గ్రామ పెద్దలను, భక్తులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



గ్రేటర్ హైదరాబాద్





అమిత్ షా పాదయాత్రను విజయవంతం చేయాలి – ఎ. వినయ్ కుమార్ పిలుపు

ముషీరాబాద్, నవంబర్ 01(వుదయం)

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ నెల 2న హైదరాబాద్‌లో నిర్వహించనున్న భారీ పాదయాత్రలో గాంధీనగర్ డివిజన్ నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆదివారం గాంధీనగర్ డివిజన్‌లోని సబర్మతి నగర్, అరుంధతి నగర్, అన్నా నగర్, వాల్మీకి నగర్, గిరినగర్ బస్తీలతో పాటు పలు కాలనీలు, అపార్ట్‌మెంట్లలో బీజేపీ నాయకులతో కలిసి పాదయాత్రకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వి. నవీన్ కుమార్, శ్రీకాంత్, వీఎస్టీ రాజు, ఎం. ఉమేష్, మహమూద్, ఆనందరావు, నర్సింహ, కుమార్, సురేష్, రహమత్ అలీ, హన్మంతు, శేషికాంత్, విజయలక్ష్మి, సంధ్యారాణి, సంయుక్త రాణి తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఓట్‌చోరీపై రాంలీలా మైదానంలో కాంగ్రెస్ ధర్నా

- ఢిల్లీ ధర్నాలో పాల్గొన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- మంత్రులు. ఎమ్మెల్యేలు కార్యకర్తలు
- ఢిల్లీలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ నేతలు

ఢిల్లీ, నవంబర్ 1



దేశంలో ఓట్ల తొలగింపు వ్యవహారంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీ ప్రస్థాయిలో స్పందించారు. ఓట్‌చోరీకి వ్యతిరేకంగా ఢిల్లీలోని రాంలీలా మైదాన్ వేదికగా యుద్ధం చేస్తామని ప్రకటించారు. దేశవ్యాప్తంగా ఇప్పటికే 13.5 కోట్ల ఓట్లను తొలగించారని.. ముఖ్యంగా పేదల ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగిస్తున్నారని ఆరోపించారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో మొత్తం 20 కోట్ల ఓట్లు తొలగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని.. అలాంటి ఓటు హక్కును కాలరాసే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేశారు. ఓట్ల తొలగింపు ద్వారా మరోసారి అధికార పీఠాన్ని దక్కించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ కుట్రలు చేస్తున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు.ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ ఆందోళన కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పెద్ద కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలోని పేదలు, సామాన్య ప్రజల ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.రాంలీలా మైదాన్‌లో నిర్వహించనున్న పోరాటానికి పెద్దఎత్తున ప్రజలు తరలిరావడంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. రైళ్లు ఇవ్వకపోయినా భారీ సంఖ్యలో జనం ఢిల్లీకి చేరుకున్నారని అన్నారు. ప్రజల్లో ఓటు హక్కు పరిరక్షణపై ఉన్న చైతన్యానికి ఇదే నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఓట్ల తొలగింపు వ్యవహారాన్ని దేశవ్యాప్త సమస్యగా అభివర్ణిస్తూ.. దీనిపై రాంలీలా మైదాన్ వేదికగా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజల ఓటు హక్కును కాపాడటం.. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఉండేలా చూడటం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మళ్లీ అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో ప్రజాస్వామ్య వ్యవస్థను ప్రభావితం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఓట్‌చోరీ అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, ఓటర్ల జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేదో ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని పిలుపునిచ్చారు.





ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమానికి విశేష స్పందన

- అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపు

ముషీరాబాద్,నవంబర్ 01(వుదయం):

ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకుని ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహాసభ అధ్యక్షుడు గంప చంద్ర మోహన్, అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని మహాసభ అధ్యక్షుడు గంప చంద్ర మోహన్, మ్యారేజ్ బ్యూరో చైర్మన్ గోపాల రాధాకృష్ణ ముఖ్య పిలుపునిచ్చారు. ఓటరు నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సికింద్రాబాద్ అధ్యక్షుడు లింగిశెట్టి హనుమంతరావు, కోశాధికారి చెరియాల శ్రీనివాస్, కట్కూరి శ్రీకాంత్, మాడా ప్రమోద్, మదన్ మోహన్, ఎన్నారై తొడిమెల దేవేష్, షకీలీ మధు, బత్తుల రాములు, సుంకరి రాము, సుంకరి భానుమతి, తెల్ల శ్రవణ్, యాద క్రాంతి, బాలగిరి శ్రీనివాస్, అల్లెగపల్లి హరికృష్ణ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి నగర్ ప్రభుత్వ పాఠశాల స్థల పరిరక్షణకు జేఏసీ పోరాటం

ఈ నెల 7న విద్యార్థులు, తల్లిదండ్రులతో భారీ ర్యాలీ



బాచుపల్లి, నవంబర్ 1,(వుదయం ప్రతినిధి),

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బాచుపల్లి మండల్, నిజాంపేట్ సర్కిల్, ప్రగతి నగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సుమారు రెండు ఎకరాల విస్తీర్ణంలో ఉండగా, దాదాపు 700 మంది విద్యార్థులు విద్యను అనభ్యసిస్తున్నారు. పాఠశాలకు అనుబంధంగా ఉన్న సుమారు 3,000 గజాలకు పైగా ఆట స్థలాన్ని పరిరక్షించేందుకు జేఏసీ ఆధ్వర్యంలో పోరాట కార్యాచరణ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ పాఠశాల స్థలంపై భవిష్యత్తులో ఎలాంటి ఆక్రమణలు, బెదిరింపులు లేదా అనధికార జోక్యం జరగకుండా సంబంధిత ప్రభుత్వ రికార్డులను సేకరించి, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ తదితర అధికారులను కలిసి పాఠశాల స్థలాన్ని ప్రభుత్వ ఆస్తిగా అధికారికంగా గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలని వినతిపత్రాలు సమర్పించాలని నిర్ణయించారు.

ప్రభుత్వ పాఠశాల భూమిని కాపాడేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులతో కలిసి నవంబర్ 7వ తేదీ శనివారం భారీ ర్యాలీ నిర్వహించాలని జేఏసీ ఏకగ్రీవంగా తీర్మానించింది.ఈ సమావేశంలో ఆకుల సతీష్, మాజీ కార్పొరేటర్ వెంకటరామయ్య, మేడ శ్రీనివాస్, రామచందర్ నాయక్, ఏ.వి. రెడ్డి, రామకృష్ణారెడ్డి, బాల వెంకటేశ్వరరావు, సైదా రెడ్డి, లక్ష్మీ నరసింహ, శ్రీకృష్ణ మల్లికార్జున రెడ్డి, సంతోష్, శివ ఎల్లస్వామి, నాగిరెడ్డి, లక్ష్మీనారాయణ, వేణుబాబు, శ్రీకాంత్, యశోవర్ధన్, రామ్మోహన్ నాయక్, రాంబాబు, వీరన్న మాధవులు, తదితరులు పాల్గొన్నారు.

మూడు గంటల్లోనే ఇద్దరు బాలుర ఆచూకీ..

ఘట్‌కేసర్ పోలీసుల సూపర్ ఆపరేషన్!

హైదరాబాద్

వరంగల్ రైల్వే స్టేషన్‌లో గుర్తింపు.. క్షేమంగా తల్లిదండ్రుల చెంతకు మైనర్లుమెదర్చల్ -మల్కాజిగిరి జిల్లా, ఘట్‌కేసర్:తప్పిపోయిన ఇద్దరు మైనర్ బాలురను కేవలం మూడు గంటల్లోనే గుర్తించి క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించిన ఘట్‌కేసర్ పోలీసులు.

అక్టోబర్ 31 రాత్రి 8.40 గంటలకు కొండాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలు తమ కుమారులు కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఓర్సు శివప్రసాద్ (12), ములుగురం యశ్వంత్ (13) అనే ఇద్దరు బాలురు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నారు.ఫిర్యాదు అందిన వెంటనే ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పి. కిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు గాలింపు చర్యలు ప్రారంభించారు. ఎస్ఐలు ఎ. శేఖర్, ఎ. రాఘవేంద్ర ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి బాలుర ఆచూకీ కోసం విస్తృతంగా గాలించారు.కానిస్టేబుళ్లు సత్యనారాయణ, రాజు సమన్వయంతో చేపట్టిన చర్యలు సత్ఫలితాన్నిచ్చాయి. కేవలం మూడు గంటల్లోనే వరంగల్ రైల్వే స్టేషన్‌లో ఇద్దరు బాలురను పోలీసులు గుర్తించారు.పాఠశాలకు వెళ్లకపోవడంతో తల్లిదండ్రులు మందలించగా మనస్తాపానికి గురై ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు విచారణలో వెల్లడైంది.



బాలురకు కౌన్సెలింగ్ నిర్వహించి క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు.

పిల్లలతో ప్రేమగా, స్నేహపూర్వకంగా మెలగాలని పోలీసులు తల్లిదండ్రు

ఓట్ బచావో – దేశ్ బచావో' నిరసనలో పాల్గొన్న

కాంగ్రెస్ నాయకులు



కుత్బుల్లాపూర్, నవంబర్ 1,(వుదయం ప్రతినిధి),

ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన ఓట్ బచావో - దేశ్ బచావో భారీ నిరసన కార్యక్రమంలో మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, ప్రగతి నగర్ డివిజన్ అధ్యక్షులు బొమ్మ వెంకటేశ్వరరెడ్డి (తాతి రెడ్డి),బండారి లే అవుట్ డివిజన్ అధ్యక్షులు వరగాని వాసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు పవిత్రతను, రాజ్యాంగ విలువలను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డిసిసి కమిటీ సభ్యులు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు అనుభవిస్తూ కూడా అంబేద్కర్ ను విస్మరిస్తున్నారు

మల్కాజ్గిరి (వుదయం

మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 402వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు, బిజెపి నాయకులు బజ్జూరి శ్రీనివాస్ గుప్తా, బోడుప్పల్ ఫెడరేషన్ అధ్యక్షుడు అబ్రహం లింకన్ తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి జ్ఞాన మాల సమర్పించి నివాళులర్పించారు. అనంతరం సాయి బండారి జన్మదినం సందర్భంగా ఆయనను సభ్యులు ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ల పుణ్యమా అని ఉన్నత ఉద్యోగాలు, అత్యున్నత పదవులు అనుభవిస్తూ వారంలో కనీసం ఒక్క రోజైనా అంబేద్కర్ ను స్మరించుకునే తీరిక లేదని, పైగా అంబేద్కర్ ఆశయాల కార్యక్రమాలను నిర్వహిస్తున్న వారిపై చులకనగా మాట్లాడడం సిగ్గుచేటని, భవిష్యత్తులో అలాంటి వారికి పుట్టగతులు ఉండవని నత్తి మైసయ్య హెచ్చరించారు. ఉన్నత స్థానాల్లో ఉన్న దళిత, బహుజనులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను నిత్యం స్మరించుకుంటూ ఆయన ఆశయాల కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య, గరుగుల యాకయ్య,, బండారి సాయి, రాపోలు వెంకటేష్, రామకృష్ణ, , చిల్ల అంజయ్య, జి శ్రీనివాస్, రమణ తదితరులు పాల్గొన్నారు.



అమీన్‌పూర్‌లో డ్రగ్స్ కలకలం





- 10.50 గ్రాముల MDMA స్వాధీనం, ఇద్దరు నిందితుల అరెస్ట్

అమీన్‌పూర్, నవంబర్ 1 వుదయం .

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అమీన్‌పూర్‌లో భారీగా మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. విశ్వసనీయ సమాచారం మేరకు అమీన్‌పూర్ పోలీసులు శనివారం (అక్టోబర్ 31) బీరంగూడ సోమవారం మార్కెట్ బస్ స్టాప్ సమీపంలో ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఇద్దరు వ్యక్తులను పట్టుకొని, వారి వద్ద నుంచి 10.50 గ్రాముల MDMA డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన డ్రగ్స్ విలువ సుమారు ₹1,26,000/ ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. అరెస్టయిన నిందితులను కర్ణాటకకు చెందిన హృతిక్ డి. పాటిల్ (26), పాశమైలారానికి చెందిన సిద్ధార్థ్ (25)గా గుర్తించారు. నిందితుల నుంచి డ్రగ్స్‌తో పాటు రెండు మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. బెంగళూరుకు చెందిన సలోజ్ అనే వ్యక్తి వద్ద తాము ఈ MDMA కొనుగోలు చేసినట్లు నిందితులు ప్రాథమిక విచారణలో అంగీకరించారు. ప్రస్తుతం పరారీలో ఉన్న సలోజ్ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

ఈ ఘటనపై అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ఎన్డీపీఎస్ (NDPS) యాక్ట్ కింద కేసు (Cr.No.787/2026) నమోదు చేశారు. అరెస్టయిన ఇద్దరు నిందితులను జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు దర్యాప్తు అధికారి, అమీన్‌పూర్ పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీ మండడి ప్రవీణ్ రెడ్డి తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు సైబరాబాద్ పోలీసులు కట్టుబడి ఉన్నారని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

జిన్నారంలో అయ్యప్ప మండల దీక్షలు ప్రారంభం

జిన్నారం నవంబర్ 1 (వుదయం ప్రతినిధి)

జిన్నారం మున్సిపల్ కేంద్రానికి చెందిన అయ్యప్ప స్వామి భక్తులు ఆదివారం 45 రోజుల మండల దీక్షలను భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. జిన్నారం కోదండ రామాలయంలోని సన్నిధానంతో పాటు వీరన్నగూడెం సమీపంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం సంతోష్, ఆనంద్ గురుస్వామిల ఆధ్వర్యంలో భక్తులు మండల దీక్షను స్వీకరించారు. స్వామివారి నామస్మరణతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. దీంతో జిన్నారంలోని కోదండ రామాలయ అయ్యప్ప సన్నిధానం అయ్యప్ప స్వాములతో సందడిగా మారింది. మండల దీక్షలో భాగంగా 45 రోజుల పాటు నియమ నిష్ఠలతో స్వామివారిని ఆరాధిస్తూ దీక్షను కొనసాగించనున్నట్లు భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, అయ్యప్ప స్వాములు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



సేవా కార్యక్రమాలతో దద్దరిల్లిన లక్ష్మీపతిగూడెం



జిన్నారం నవంబర్1 (వుదయం ప్రతినిధి)

గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు లక్ష్మీపతి గూడెంలో హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సత్యసాయి సేవా సంస్థ ప్రతినిధుల సహకారంతో సత్యసాయి పల్లకీ సేవ, మాతృమూర్తుల పాదపూజ కార్యక్రమాలను ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యసాయి పల్లకీ సేవను భక్తులు అత్యంత భక్తిప్రపత్తులతో నిర్వహించారు. అనంతరం మాతృమూర్తులను గౌరవిస్తూ వారి పాదాలకు పూజలు నిర్వహించారు. మాతృమూర్తులను గౌరవించడం, సేవాభావాన్ని పెంపొందించడం, ఆధ్యాత్మిక విలువలను ప్రతి ఒక్కరిలో చాటిచెప్పడమే ఇలాంటి కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. పల్లకీ సేవ, పాదపూజ కార్యక్రమాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కుమ్మరి కృష్ణ, హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు, సత్యసాయి సేవా సంస్థ ప్రతినిధులు, మహిళలు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : SECUNDERABAD
O.S.No. 738 OF 2026

Between :
Mr. Pullala Raju ...Plaintiff

AND
1. Tahsildar, Marredpally Mandal,
2. All Concerned. ...Defendants

NOTICE

To
All Concerned.

This is to inform to general public that the plaintiff has filed suit for declaration to declare him as Legal Heir and Successor of his deceased adopted parents i.e., late Smt. Muthyala Kalavathy (adopted mother) who died on 14-6-2023 and Sri.J.Ramchander (adopted father) who died on 20-4-2019. As such general public hereby informed that if anybody having any objections kindly appear before the above Hon'ble Court on 16-11-2026 at 10.30 A.M. either in person or through advocate, failing which matter will be decided as per law. Hence the notice.

Date:02-11-2026
Hyderabad.

// BY ORDER OF THE COURT //
Sd/-
E.Ramesh,
D.Prem Kumar, Mrs.Kalyani,
Advocates,
D. No. 1-9-295/13/B/1, Street No.7, Masjid Lane, Vidya Nagar, Hyderabad. Ph. No. 9393493905

IN THE COURT OF THE HON'BLE IV ADDL. JUNIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DIST., AT: KUKATPALLY
O.S.NO. 200 OF 2026

Between :
1. Master Vedanth Tiruvathur S/o.T R Bharani Kumar Age : 9 years, Occ : Student, R/o:H. No:Plot No-178,Flat No-404, Venkateswara Nagar Arcade, Near IOB, Mothinagar, Hyderbad-500018 Being minors Rep.By His Guardian and Father. 2. Sri. Tiruvathur Raghothama Bharani Kuamar S/o : Late T Raghothama Rao Age : 50 years, Occ : Business, R/o: H.No: 8-3-167/K/4, Plot No-4, Flat No-402, Sarva Shakthi Sadan, Kalyan Nagar Phase-3, Beside Gowtham model School, Mothinagar, Hyderbad-500018.
...Plaintiffs

AND
1. Mandal Revenue Officer (Tahsildhar), Medchal-Malkajgiri, (Balanagar Mandal).
2. All Concerned ...Defendants

To.
All CONCERNED (D2)

Please take notice that the above suit is filed for declaration to declare the plaintiffs No.1 to 2 are the legal heirs of the Late Pragati Shripad Bothe who died on 27.04.2021. The matter is posted to 15.11.2026 for appearance. If any persons having any sort of right, objection or claim may appear before the Hon'ble IV ADDL. JUNIOR CIVIL JUDGE Medchal - Malkajgiri District At: Kukatpally court on 15.11.2026 at 10.30 am. Failing which the matter will heard and decided on merits on your absence.

//BY ORDER OF THE COURT//
Sd/-
B.RAMANI
ADVOCATE
OFF: LIG 30/6 floor No.1, IVth phase KPHB, Kukatpally, Hyderabad : 500072
Ph: 8686309661

ఉషా
వుదయం సాహిత్యం

కోట్లలోవెతికినా దొరకనిది
కోట్లల్లో దాచినా లభించనిది
నిజమైన ఆనందం ఎక్కడ ఉంది?
మనసు లోతుల్లోనే దాగి ఉంది

నీపై నీకు నమ్మకం లేనంతవరకు
నువ్వు ఆ భగవంతుడిని కూడా నమ్మలేవు. నీలోని అనంతమైన శక్తిని గుర్తించడమే నిజమైన ఆనందం.
స్వామి వివేకానంద.

బ్యాంకు బ్యాలెన్స్ లు విలాసవంతమైన వస్తువులు
భోగభాగ్యాలలో మాత్రమే అసలైన ఆనందం ఉండదు.

ఆరోగ్యం మనోశాంతి

నిజమైన ఆనందం ఎక్కడ ?

సంతోషం
సంతృప్తి పరోపకారంలో
ఆనందం ఉంటుంది
మనం సంపాదించిన
అనుభవాన్ని
జీవిత సత్యాలను
క్రమశిక్ష ణను
నడిచిన మంచి బాటను
పిల్లలకు
భావితరాలకు వారసత్వంగా
అందించడంలోనే నిజమైన
సంతృప్తి లభిస్తుంది.

అద్దాలమేడల
ఆడంబరాలలో కాదు
అధికార
గర్వపుఅహంకారాల్లో కాదు
పచ్చని ప్రకృతి ఒడిలో ఉంది
పసిపాపల స్వచ్ఛమైన
నవ్వులో ఉంది

స్వార్థం వీడి సాయం
చేయడంలో ఉంది
కోపం మరిచి క్ష మించి
చూడడంలో ఉంది
ఆశలు తగ్గించి తృప్తిగా
బతకడంలో ఉంది
కష్టాలు సైతం నవ్వుతూ
జీవితాన్ని గెలవడంలో
ఆనందం ఉంది
నిజమైన కర్మయోగం అంటే
నిస్వార్థమైన సేవ మరియు
సమాజం కోసం తోటి వారి
విముక్తి కోసం శ్రమించడమే
జీవితానికి పరమార్థం.
స్వామి రామానంద తీర్థ.
ఆనందం అనేది ఎక్కడో
దొరికే
వస్తువు కాదు .అది మన
ఉన్నతమైన ఆలోచనల
నుంచే
పుడుతుంది.

వివేకానందుని
ఆత్మవిశ్వాసాన్ని
రామానందతీర్థ గారి నిస్వార్థ
సేవా
భావాన్ని అలవర్చుకొని
ఎదుటి
వారి ముఖంలో నవ్వును
చూడగలిగినప్పుడు
మాత్రమే
మనసుకు నిజమైన తృప్తి
శాశ్వతమైన ఆనందం
లభిస్తుంది.
ఎదుటివారి ముఖంలో
నవ్వును
చూడగలిగినప్పుడే మన
మనసుకు నిజమైన తృప్తి
శాశ్వతమైన ఆనందం
లభిస్తాయి.


నేదునూరి కనకయ్య

చరిత్రకు తెలియని మనుషులు!





చరిత్ర అనేది సింహాసనాల కథ మాత్రమే కాదు; ప్రజలు ఎలా బతికారు, ఏ కష్టాలు ఎదుర్కొన్నారు, తమ కుటుంబాల కోసం ఏమి త్యాగం చేశారు అనే సమగ్ర జీవన గాథ. పాలకుల నిర్ణయాలు చరిత్రను మలిస్తే, సామాన్యుల శ్రమ దానికి పునాది వేస్తుంది అసమతౌల్యం.

చరిత్ర పుటల్లో రాజులు, పాలకులు, యుద్ధాలు, విజయాలు, సామ్రాజ్యాల వివరాలు కనిపిస్తాయి. శిలాఫలకాలపై దాతల పేర్లు, కట్టడాల వెనుక పాలకుల వివరాలు దొరుకుతాయి. కానీ ఆ నిర్మాణాల కోసం రాళ్లు మోసిన కూలీలు ఎవరు? వాటిని చెక్కిన శిల్పులెవరు? ఎండలో, వానలో, ఆకలితో శ్రమించిన మహిళలు, పురుషుల జీవితాలు ఎలా సాగాయి? వారి పేర్లు, వారి బాధలు, వారి కలలు ఎక్కడా కనిపించవు. ఇదే చరిత్రలోని ఒక పెద్ద ఖాళీ. ఆ ఖాళీని పూరించాల్సింది కేవలం పరిశోధకులే కాదు; సమాజం, సాహిత్యం, మీడియా కూడా.చరిత్ర అనేది సింహాసనాల కథ మాత్రమే కాదు; ప్రజలు ఎలా బతికారు, ఏ కష్టాలు ఎదుర్కొన్నారు, తమ కుటుంబాల కోసం ఏమి త్యాగం చేశారు అనే సమగ్ర జీవన గాథ. పాలకుల నిర్ణయాలు చరిత్రను మలిస్తే, సామాన్యుల శ్రమ దానికి పునాది వేస్తుంది. పునాది వేసినవారి పేర్లు మరుగునపడి, కట్టడంపై పేరు చెక్కించుకున్నవారే నిలవడం చరిత్ర రచనలోని అసమతౌల్యం.కోట గోడల వెనుక చెమట చరిత్ర
గోల్కొండ వంటి కోటలు, చార్మినార్ వంటి కట్టడాలు, మక్కా మసీదు వంటి నిర్మాణాలు నేటికీ గత వైభవాన్ని గుర్తుచేస్తున్నాయి. వాటి నిర్మాణ శైలి, శిల్పకళ, పాలకుల కాలం గురించి మనం చదువుతాం. కానీ భారీ రాళ్లను తరలించిన బలమైన భుజాలు, సున్నం కలిపిన చేతులు, ఎత్తైన కట్టడాలపై ప్రమాదాన్ని లెక్కచేయకుండా పనిచేసిన కార్మికులు మన ఊహల్లోకీ అరుదుగా వస్తారు.కట్టడాల అందాన్ని ఆస్వాదించేటప్పుడు వాటి వెనుక శ్రమనూ గుర్తుచేసుకోవాలి. తేదీలు, పాలకుల పేర్లతో పాటు శిల్పులు, కూలీలు, సరఫరాదారులు, నీరు మోసినవారి గురించి వెతకాలి. ఆధారాలు లేని చోట ఊహలను చరిత్రగా చెప్పకుండా, పత్రాలు, శాసనాలు, స్థానిక కథనాలు, పురావస్తు ఆధారాలను పరిశీలించాలి.పొలంలో మొదలయ్యే నాగరికత
రాజ్యాల సంపదకు వ్యవసాయం ఆధారం. రైతు విత్తనం వేయకపోతే గోదాములు నిండవు; పంట పండకపోతే పట్టణాల బతుకు సాగదు. అయినా చరిత్రలో పంట దిగుబడులు, పన్నుల వివరాలు కనిపించినంతగా రైతు కుటుంబాల రోజువారీ పోరాటం కనిపించదు. వర్షం కోసం ఎదురుచూపు, ఎండిపోయిన బావి, అప్పు తెచ్చిన విత్తనం, పంటను కాపాడే రాత్రి కాపలా, మార్కెట్‌లో ధర కోసం పడే ఆరాటం—ఇవి కూడా ఒక యుగపు చరిత్రే. కరువు వచ్చినప్పుడు ఊరు విడిచి వలస వెళ్లిన కుటుంబాల అనుభవాలు, భూమి కోల్పోయిన రైతుల గాథలు నమోదు కాకపోతే భవిష్యత్తు తరాలకు ఆ కాలపు నిజమైన సామాజిక పరిస్థితి అర్థం కాదు.వ్యవసాయ కూలీ, పశువుల కాపరి, నీటి వనరులను సంరక్షించినవాడు, విత్తనాలు దాచిన మహిళ—అందరి శ్రమతోనే ఆహారం మన ముందుకు వస్తుంది. కొనుగోలుదారుల లెక్కలతో పాటు పండించిన వారి జీవన పరిస్థితులూ చరిత్రలో ఉండాలి.కుటుంబాన్ని మోసిన మహిళల కనిపించని పనిచరిత్రలో మహిళల పేర్లు ప్రస్తావించినప్పుడు రాణులు, రాజమాతలు, ప్రముఖ నాయకురాళ్ల గురించి ఎక్కువగా రాస్తాం. కానీ గ్రామీణ మహిళల నిరంతర శ్రమను ఎవరు లెక్కపెట్టారు? తెల్లవారుజామున నీరు తెచ్చి, వంట చేసి, పిల్లలను చూసుకుని, పొలంలో పని చేసి, తిరిగి ఇంటి బాధ్యతలు నిర్వహించిన మహిళ రోజుకు ఎన్ని గంటలు శ్రమించిందో ఎవరైనా నమోదు చేశారా? కుటుంబం చదువుకోవాలని తన చదువును వదిలిన అక్క, పిల్లల చదువు కోసం ఆభరణం అమ్మిన తల్లి, భర్త మరణించిన తరువాత కుటుంబాన్ని నిలబెట్టిన మహిళ—వారి జీవితాలు కూడా సామాజిక చరిత్రలో భాగమే.మహిళల పనిని “సహాయం”గా చూడటం వల్ల వారి శ్రమ విలువ మరుగునపడింది.వ్యవసాయం, పశుపోషణ, చేతివృత్తులు, నీటి సేకరణ, పిల్లల సంరక్షణలో వారి కృషిని వారి మాటల్లో నే నమోదు చేయాలి.కార్మికుడి పేరు లేని నిర్మాణాలు
రహదారి, వంతెన, ఆనకట్ట, రైల్వే మార్గం, పరిశ్రమ—ప్రతి నిర్మాణం వెనుక వేల చేతుల శ్రమ ఉంటుంది. ప్రారంభోత్సవ ఫలకంపై పాలకుల, అధికారుల పేర్లు ఉండొచ్చు; కానీ ఇటుకలు మోసిన కూలీ, ఇనుము కట్టిన కార్మికుడు, రాత్రింబవళ్లు పనిచేసిన బృందం పేర్లు ఉండవు. నిర్మాణ చరిత్రలో పనివారి వేతనాలు, భద్రత, ఆరోగ్యం, వలస పరిస్థితులూ నమోదు కావాలి. అభివృద్ధి అంటే కట్టడం నిలవడమే కాదు; దాన్ని నిర్మించినవారి జీవితం గౌరవంగా ఉండటం కూడా.వృత్తులు కనుమరుగైతే జ్ఞానం కూడా పోతుంది
కుమ్మరి మట్టిని పాత్రగా మలిచాడు; కమ్మరి పనిముట్లకు పదును పెట్టాడు; వడ్రంగి ఇంటికి తలుపులు, బండికి చక్రాలు తయారు చేశాడు; చేనేత కార్మికుడు నూలును వస్త్రంగా నేసాడు. ఈ వృత్తులు వస్తువులు మాత్రమే సృష్టించలేదు—ప్రత్యేక నైపుణ్యాలు, పదజాలం, పాటలు, పనిముట్లు, సామాజిక సంబంధాలను కూడా తరతరాలకు అందించాయి. యంత్రాలు, మార్కెట్ మార్పులతో సంప్రదాయ వృత్తులు తగ్గుతున్నప్పుడు వాటితో పాటు ఆ జ్ఞానం కూడా అంతరించిపోతోంది. ఒక వృద్ధ వృత్తిదారుడి చేతిలోని నైపుణ్యం పుస్తకంలోకి రాకపోతే, ఆయనతోపాటే

రాజుల గాథల వెనుక
మరుగునపడిన శ్రమజీవుల
జీవితాలు
కోటలు, గోపురాలు,
చెరువులు, పట్టణాలు

అది కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. వృత్తి విధానాలు, పనిముట్లు, శిక్షణ పద్ధతులు, మార్పులను నమోదు చేయాలి.
పోరాటాల్లో పేరులేని పాత్రలుస్వాతంత్ర్య ఉద్యమం, రైతాంగ పోరాటాలు, సామాజిక సంస్కరణలు—వాటి చరిత్రలో ప్రముఖ నాయకుల పేర్లు నిలిచాయి. కానీ ఉద్యమకారులకు ఆశ్రయం ఇచ్చిన కుటుంబాలు, ఆహారం అందించిన మహిళలు, సమాచారం చేరవేసిన యువకులు, ప్రజలను సమీకరించిన గ్రామస్తుల పాత్ర ఎంతవరకు నమోదైంది? తెలంగాణ చరిత్రలో నిజాం పాలన, రజాకార్ల హింస, రైతాంగ పోరాటాలు, గ్రామీణ ప్రతిఘటనల నేపథ్యంలో అనేక కుటుంబాల అనుభవాలు దాగి ఉన్నాయి. వాటిని సేకరించేటప్పుడు మౌఖిక జ్ఞాపకాలను పత్రాలు, సమకాలీన రికార్డులు, ఇతర సాక్ష్యాలతో సరిపోల్చాలి. జ్ఞాపకాలను గౌరవిస్తూనే నిర్ధారణ కాని విషయాలను ఖచ్చితమైన చరిత్రగా ప్రకటించకూడదు.ఊరి జ్ఞాపకాలు రేపటి ఆధారాలుప్రతి గ్రామంలో బావులు, చెరువులు, మొదటి పాఠశాల, పాత ఉపాధ్యాయులు, వైద్య సేవకులు, కరువు వేళ అన్నం పెట్టిన కుటుంబాల జ్ఞాపకాలు ఉంటాయి. వృద్ధుల అనుభవాలు రికార్డు చేయాలి. పాత ఫొటోలు, ఉత్తరాలు, పత్రాలు, పనిముట్లు, పాటలు, స్థానిక పేర్లను భద్రపరచి కాలం, ప్రదేశం, మూలాన్ని నమోదు చేయాలి. గ్రామ జీవనం, రవాణా, పంటలు, పండుగల గురించి వారి అనుభవాల్లో ఎన్నో సమాధానాలు దొరుకుతాయి. వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ గ్రామాల్లో చెరువులు, పాత బాటలు, వ్యవసాయ పద్ధతులు, చేతివృత్తులు, స్థానిక పోరాటాలపై సేకరించాల్సిన కథలు ఎన్నో ఉన్నాయి. యువత, ఉపాధ్యాయులు, గ్రంథాలయాలు, రచయితలు కలిసి ఆధారాలతో గ్రామ చరిత్రను నమోదు చేయాలి.
సాహిత్యం వెలుగులోకి తేవాల్సిన ముఖాలుసాహిత్యం ప్రముఖులతో పాటు అంచుల్లో నిలిచిన మనుషుల అనుభవాలనూ పలకాలి. రైతు జీవితాన్ని కథగా, వృత్తిదారుడి నైపుణ్యాన్ని వ్యాసంగా, మహిళ అనుభవాన్ని జీవితచరిత్రగా, వలస కుటుంబం ప్రయాణాన్ని నవలగా మలచవచ్చు. పేదరికాన్ని కన్నీటి దృశ్యంగా మాత్రమే కాకుండా వారి నైపుణ్యం, ఆత్మగౌరవం, నిర్ణయాలు, పోరాట పటిమతో చూపాలి. వ్యక్తిగత గౌరవాన్ని కాపాడుతూ వాస్తవం, కల్పన మధ్య తేడా ఉంచాలి.చరిత్రలో పేరు లేకపోవడం ఒక మనిషి జీవితానికి విలువ లేదని కాదు. కుటుంబాన్ని నిలబెట్టిన తండ్రి, పిల్లలకు దారి చూపిన తల్లి, ఊరికి నీరు అందించేందుకు కృషి చేసిన వ్యక్తి, తరతరాలకు వృత్తి నేర్పిన గురువు—వారి ప్రభావం ప్రజల జీవితాల్లో ఉంటుంది. వారిని స్మరించడం దయ చూపడం కాదు; సమాజ నిర్మాణంలో వారి పాత్రకు తగిన గౌరవం ఇవ్వడం.చరిత్రను సంపూర్ణం చేసే బాధ్యత ఇకపై చరిత్రను రాజుల జాబితాగా, యుద్ధాల వరుసగా మాత్రమే చూడకూడదు.కట్టడాన్ని చూసినప్పుడు దాని వెనుక పనిచేసిన చేతులను గుర్తు చేసుకోవాలి. పంటను తిన్నప్పుడు దాన్ని పండించిన కుటుంబాన్ని తలచుకోవాలి. పట్టణం అభివృద్ధిని ప్రశంసించినప్పుడు ఆ అభివృద్ధికి శ్రమించిన కార్మికుల జీవన స్థితినీ ప్రశ్నించాలి. పాత తరాలు మనకు అందించిన జ్ఞానాన్ని సేకరించి తరువాతి తరాలకు అందించాలి.కనిపించని మనుషులను వెతకడం గతాన్ని తవ్వడమే కాదు; నేడు ఎవరి శ్రమకు గుర్తింపు లేదో ప్రశ్నించడం కూడా. వారి పేర్లు నమోదు కావాలి, హక్కులు గౌరవించబడాలి, అనుభవాలు వినబడాలి. అప్పుడే చరిత్ర ప్రజలందరి జీవన గాథ అవుతుంది.కోట గోడలు నిలిచిపోతాయి; వాటిని కట్టిన చేతులు కాలంతో కనుమరుగవుతాయి. కానీ ఆ చేతుల కథలను మనం రాస్తే, మరచిపోయిన జీవితాలకు అక్షరాల్లో చిరస్థానం కల్పించగలం. చరిత్రను నిర్మించిన శ్రమజీవుల పేర్లు వెతకడం మన బాధ్యత; వారి గౌరవాన్ని కాపాడటం మన సమాజపు నిజమైన పరీక్ష.
చరిత్రలో పేర్లు లేకపోయినా, చరిత్ర నిలబడటానికి కారణమైన మనుషులే అసలైన పునాదులు!

నిర్మించిన చేతులకు
చరిత్రలో చోటేది?
పేరు లేని మనుషుల శ్రమకు
గుర్తింపు కల్పించాల్సిన
సమయం వచ్చింది!


ఎం రవీందర్
7901503777

సాహిత్యం కొత్త బాధ్యత



ఆ భాష వెనుక ఉన్న మనిషిని, అతని జీవితాన్ని, అతని సామాజిక స్థితిని రచయిత ఎంతవరకు పట్టుకున్నాడన్నదే ముఖ్యం. భూస్వామ్య అవశేషాలు, గ్రామీణ అధికార సంబంధాలు, కుల నిర్మాణాలు, వలసలు, పట్టణీకరణ వంటి పరిణామాలు కథల్లో ఎలా ప్రతిఫలించాయో పరిశీలించినప్పుడే దశాబ్దపు కథా సాహిత్యాన్ని సరిగ్గా అంచనా వేయగలం. ‘ఒక దశాబ్ది తెలంగాణ నవల’ అనే అంశం కూడా ఇలాంటి ప్రశ్నలను ముందుకు తెస్తుంది. నవలకు విస్తృతమైన జీవన చిత్రణకు అవకాశం ఉంటుంది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణలో చోటు చేసుకున్న సామాజిక మార్పులను నవల ఎంతవరకు తనలోకి తీసుకుంది? తెలంగాణను కేవలం నేపథ్యంగా ఉపయోగించిన నవలలు ఎన్ని? తెలంగాణ సమాజపు అంతర్గత సంఘర్షణలను కథా వస్తువుగా చేసుకున్న రచనలు ఎన్ని? అనే ప్రశ్నలు పరిశోధకుల ముందున్నాయి. ఈ దిశలో మరింత సమగ్ర పరిశీలన జరగాల్సి ఉంది.

తెలంగాణ సాహిత్యాన్ని పాట లేకుండా ఊహించలేం. గద్దర్, గూడ అంజయ్య, అందెశ్రీ, కందికొండ వంటి గీత రచయితలపై వచ్చిన రచనలు ఈ సంప్రదాయాన్ని గుర్తుచేస్తాయి. ‘తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతర పాట’, ‘సినిమాపాటల్లో సాహిత్యపు విలువలు’ వంటి అంశాలు పాటకు సంబంధించిన చర్చను మరింత విస్తరిస్తాయి. ఉద్యమ కాలపు పాటకు ఉన్న ఉత్సాహం ఒకవైపైతే, ఉద్యమానంతర కాలపు పాట ఎదుర్కొనే సామాజిక వాస్తవికత మరోటి.ప్రజాదరణ పొందిన ప్రతి పాటను సాహిత్యపరంగా గొప్పదిగా చూడటం ఎంత సరైంది కాదో, ప్రజల మధ్య బతికిన పాటను పుస్తకాల్లో లేదనే కారణంతో విస్మరించడం కూడా అంతే సరికాదు. ఈ దశాబ్దంలో తెలంగాణ సాహిత్యానికి వచ్చిన మరో ముఖ్యమైన మార్పు అస్తిత్వ స్వరాల విస్తరణ. దళిత, బహుజన, ముస్లిం, గిరిజన, మహిళా సాహిత్యాలపై ప్రత్యేక చర్చలు ఈ సంచికలో కనిపిస్తాయి.ఇది కేవలం అంశాల విస్తరణ కాదు; సాహిత్యంలో ఎవరి జీవితం మాట్లాడాలి అనే ప్రశ్నలో వచ్చిన మార్పు. ఇంతకాలం ప్రధాన సాహిత్య చర్చలో అంచులకు నెట్టబడిన అనుభవాలు తమ స్వంత గొంతుతో ముందుకు రావడం సాహిత్య ప్రజాస్వామ్యానికి సంకేతం. అయితే అస్తిత్వ సాహిత్యాన్ని కేవలం ఆయా వర్గాల సమస్యల జాబితాగా చూడటం ప్రమాదకరం. దళిత సాహిత్యం తన ప్రత్యేక అనుభవంతో తెలుగు సాహిత్యపు సౌందర్య దృష్టినే ప్రశ్నించింది.గిరిజన సాహిత్యం ప్రకృతి, భూమి, జీవన విధానాల మధ్య సంబంధాన్ని మరోకోణంలో చూపించింది. ముస్లిం సాహిత్యం గుర్తింపు, భద్రత, సంస్కృతి వంటి ప్రశ్నలను ముందుకు తెచ్చింది. మహిళా సాహిత్యం కుటుంబం, శరీరం, స్వేచ్ఛ, పితృస్వామ్య సంబంధాలపై కొత్త దృష్టిని తీసుకొచ్చింది. అందువల్ల వీటిని కేవలం ‘వర్గ సాహిత్యం’గా కాకుండా తెలుగు సాహిత్యాన్ని విస్తరించిన సృజనాత్మక ప్రవాహాలుగా చూడాలి. సంచికలో సాహిత్య విమర్శకు సంబంధించిన వ్యాసాలు రావడం కూడా గమనించదగిన విషయం. ‘సాహిత్య విమర్శ ఎలా వుండాలి?’ అనే ప్రశ్నకు నిజానికి ఒకే సమాధానం ఉండదు.

కానీ ఒక విషయం మాత్రం స్పష్టం—విమర్శ ప్రశంసగా మారకూడదు. రచయితను గౌరవించడం వేరు; రచనను విమర్శించడం వేరు. సాహిత్య విమర్శ రచనలోని బలాన్ని చెప్పడమే కాకుండా దాని పరిమితులను కూడా చూపాలి. ముఖ్యంగా దశాబ్ద సాహిత్యాన్ని సమీక్షించే సందర్భంలో ఈ బాధ్యత మరింత పెరుగుతుంది. ఈ సంచికలోని ముఖాముఖీలు మరో విలువైన అంశం. ఎస్వీ సత్యనారాయణ, సి.మృణాళిని, నందిని సిధారెడ్డి, నలిమెల భాస్కర్, గోరేటి వెంకన్న, ముదిగంటి సుజాతారెడ్డి, సుంకిరెడ్డి నారాయణరెడ్డి, ప్రసేన్, స్కైబాబా, బి.ఎస్.రాములు, అఫ్సర్ తదితరులతో సంభాషణలు ఒక తరం సాహిత్య జ్ఞాపకాలను భద్రపరుస్తాయి. రచయితల స్వీయ అనుభవాలు భవిష్యత్ పరిశోధనకు ఉపయోగపడే మౌఖిక ఆధారాలు. అయితే వాటిని ఇతర సాహిత్య ఆధారాలతో కలిపి చదివినప్పుడే వాటి చారిత్రక విలువ మరింత పెరుగుతుంది. సినిమా, నాటకం, బాలసాహిత్యం, అనువాదానికి ఇచ్చిన స్థానం కూడా సంచిక పరిధిని విస్తరించింది. సాహిత్యం పుస్తకంలో మాత్రమే ఉండదనే విషయాన్ని ఈ అంశాలు గుర్తుచేస్తున్నాయి. ముఖ్యంగా ‘తెలంగాణ సినిమా: ఒక సాంస్కృతిక ప్రశ్న’, ‘ఒక దశాబ్ది నాటక ప్రస్థానం’, ‘దశాబ్ది తెలంగాణ బాల సాహిత్యం’, ‘అనువాదాలలో తెలంగాణ సాహిత్యం ఒక అవలోకనం’, ‘ప్రవాస తెలంగాణ సాహిత్యం’ వంటి అంశాలు భవిష్యత్ పరిశోధనకు అనేక దారులు చూపుతున్నాయి. అయితే ఇంత విస్తృతమైన సంచికకు ఒక పరిమితి సహజంగానే ఉంటుంది. ఇన్ని ప్రక్రియలు, ఇన్ని రచయితలు, ఇన్ని అంశాలు ఒకే చోట చేరినప్పుడు ప్రతి అంశంపై సమానమైన లోతైన విశ్లేషణ సాధ్యం కాదు. అందువల్ల ఈ సంచికను దశాబ్దపు సాహిత్యానికి తుది తీర్పుగా కాకుండా, భవిష్యత్ పరిశోధనకు ఉపయోగపడే విస్తృత సాహిత్య దస్తావేజుగా చూడటం సముచితం. ముఖ్యంగా 2014-2025 కాలంలో పెరిగిన డిజిటల్ సాహిత్యం, ఆన్‌లైన్ పత్రికలు, సామాజిక మాధ్యమాల సాహిత్య ప్రభావం వంటి అంశాలు మరింతగా పరిశీలించాల్సి ఉంది. మొత్తానికి, ‘తెలంగాణ సాహితి దశాబ్ది సాహిత్య ప్రత్యేక సంచిక-2026’ గత పదేళ్ల సాహిత్యాన్ని ఒకే అద్దంలో చూపించే ప్రయత్నం చేసింది. ఆ అద్దంలో ఉద్యమ జ్ఞాపకాలున్నాయి; కొత్త సామాజిక ప్రశ్నలున్నాయి; అస్తిత్వాల స్వరాలున్నాయి; కవిత్వం, కథ, నవల, పాటలున్నాయి; సినిమా, నాటకం, బాలసాహిత్యం, అనువాదం వంటి విస్తృత రంగాలున్నాయి. అంతకన్నా ముఖ్యంగా ఇంకా చర్చించాల్సిన అనేక ప్రశ్నలు కూడా ఉన్నాయి. దశాబ్దపు సాహిత్యాన్ని నమోదు చేయడం ఒక పని. దాన్ని ప్రశ్నించడం మరో పని. ఈ రెండింటి మధ్యే నిజమైన విమర్శ మొదలవుతుంది. ఆ అర్థంలో ఈ ప్రత్యేక సంచిక ఒక ముగింపు కాదు; తెలంగాణ సాహిత్యాన్ని మరోసారి చదవడానికి, దాని బలాలను - పరిమితులను పరిశీలించడానికి, వినిపించని గొంతులను వెతకడానికి, రాబోయే దశాబ్దపు సాహిత్య దిశను ఆలోచించడానికి ఉపయోగపడే ఒక ముఖ్యమైన సాహిత్య ప్రయత్నం.

ఆ భాష వెనుక ఉన్న మనిషిని, అతని జీవితాన్ని, అతని సామాజిక స్థితిని రచయిత ఎంతవరకు పట్టుకున్నాడన్నదే ముఖ్యం. భూస్వామ్య అవశేషాలు, గ్రామీణ అధికార సంబంధాలు, కుల నిర్మాణాలు, వలసలు, పట్టణీకరణ వంటి పరిణామాలు కథల్లో ఎలా ప్రతిఫలించాయో పరిశీలించినప్పుడే దశాబ్దపు కథా సాహిత్యాన్ని సరిగ్గా అంచనా వేయగలం. ‘ఒక దశాబ్ది తెలంగాణ నవల’ అనే అంశం కూడా ఇలాంటి ప్రశ్నలను ముందుకు తెస్తుంది. నవలకు విస్తృతమైన జీవన చిత్రణకు అవకాశం ఉంటుంది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణలో చోటు చేసుకున్న సామాజిక మార్పులను నవల ఎంతవరకు తనలోకి తీసుకుంది? తెలంగాణను కేవలం నేపథ్యంగా ఉపయోగించిన నవలలు ఎన్ని? తెలంగాణ సమాజపు అంతర్గత సంఘర్షణలను కథా వస్తువుగా చేసుకున్న రచనలు ఎన్ని? అనే ప్రశ్నలు పరిశోధకుల ముందున్నాయి.

జాతీయం-అంతర్జాతీయం



ర్యాలీలతో
దద్దరిల్లుతున్న దిల్లీ

- **దిల్లీలో అధికార, ప్రతిపక్షాల పోటాపోటీ ర్యాలీలు.. రాజకీయ వేడి పుట్టించిన 'ఓట్ బచావో' నినాదం**

న్యూఢిల్లీ

అధికార ప్రతిపక్షాల పోటాపోటీ ర్యాలీలతో పండుగ సీజన్‌లో ఆదివారం దిల్లీ వీధులు దద్దరిల్లుతున్నాయి. ఓ పక్క ఇండియా కూటమి పార్టీలు రాంలీలా మైదానంలో భారీ సంఖ్యలో కార్యకర్తలతో 'ఓట్ బచావో, దేశ్ బచావో' పేరిట ర్యాలీ చేపట్టాయి. మరోవైపు '1984 సిక్కుల ఊచకోత'కు కాంగ్రెస్‌అగ్రనేత రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ.. భాజపా శ్రేణులు కౌంటర్ ర్యాలీని చేపట్టాయి. ఈ ఆందోళనకు కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి నాయకత్వం వహించారు. నాడు సిక్కులపై దాడులు పూర్తిగా కుట్రపూరితంగా జరిగిన ఊచకోత అని పేర్కొన్నారు. నాటి అల్లర్ల వేళ తన తల్లిదండ్రులను హిందూ స్నేహితులు ఎలా కాపాడారో వివరించారు. ఈ దాడుల్లో 2,733 మంది సిక్కులు దిల్లీలో ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఇక హెడ్‌బ్యాండ్ ధరించి దిల్లీ సీఎం రేఖా గుప్తా, రాష్ట్ర భాజపా నాయకులు హర్ష్ మల్హోత్రా, దిల్లీ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. మరోవైపు ఇండియా కూటమి చేపట్టిన ర్యాలీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే నివాసం నుంచి రాంలీలా మైదానానికి చేరుకొంది. వీరిలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పార్టీ అధ్యక్షుడు ఖర్గే, బెంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తేజస్వీ యాదవ్ ఉన్నారు.

రాంలీలా మైదానానికి చేరుకున్న
ఇండియా కూటమి అగ్రనేతలు

న్యూఢిల్లీ :

రామ్‌లీలా మైదాన్‌లో ఇండియా బ్లాక్ చేపట్టిన 'చలో ఢిల్లీ' నిరసన ప్రదర్శన కోసం దేశవ్యాప్తంగా ఉన్న అగ్ర ప్రతిపక్ష నేతలు, వేలాది మంది మద్దతుదారులు ఢిల్లీకి చేరుకున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంక గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, పశ్చిమ బెంగాల్ మాజీ సిఎం మమతా బెనర్జీ, అభిషేక్ బెనర్జీ, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్‌జెడి) నేత తేజస్వి యాదవ్, కూటమిలోని సీనియర్ నాయకులతో సహా పలువురు ప్రముఖులు ఈ ర్యాలీలో పాల్గొనేందుకు కాన్‌స్టిట్యూషన్ క్లబ్ నుండి బయలుదేరారు. "ఓటును కాపాడండి, దేశాన్ని కాపాడండి" (వోట్ బచావో, దేశ్ బచావో) అనే నినాదంతో కూడిన బ్యానర్లను చేతబట్టుకుని, ఓటర్ల జాబితాలో అవతవకలకు వ్యతిరేకంగా భారీ ప్రదర్శనకు చేపడుతున్నారు. సిఇసి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, సర్ ప్రక్రియను నిలిపివేయాలని ఇండియా బ్లాక్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. కట్టుదిట్టమైన భద్రత నడుమ మింటో రోడ్-కన్నాట్ ప్లేస్ కూడలి నుంచి రామ్‌లీలా మైదాన్ వైపుగా ఈ యాత్ర ప్రారంభమైంది.

జ్ఞానేశ్ కుమార్‌ను కాపాడటంపైనే మోడీ ప్రభుత్వం దృష్టి : పంజాబ్ కాంగ్రెస్ ఎంపి



దేశానికి ద్రోం చేసి, ప్రజాస్వామ్యాన్ని కూల్చివేయడానికి ప్రయత్నించి, రాజ్యాంగాన్ని ధిక్కరించిన సిఇసి జ్ఞానేశ్ కుమార్‌ను కాపాడటంపైనే మోడీ ప్రభుత్వం దృష్టి సారించిందని పంజాబ్ కాంగ్రెస్ ఎంపీ అమరీందర్ సింగ్ రాజా వారింగ్ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ సిక్కులను గౌరవిస్తూ వచ్చిందని, రాహుల్ గాంధీకి సిక్కు సమాజం పట్ల ప్రగాఢమైన అభిమానం ఉందని అన్నారు. మోడీ ప్రభుత్వం సిక్కుల గురించి, 1984 నాటి సిక్కు వ్యతిరేక అల్లర్ల గురించి మాట్లాడుతున్నారని, అది నిజంగా ఒక విషాదకరమైన సంఘటన అని, ఆ ఘటనను ఖండిస్తున్నానని అన్నారు. కానీ బిజెపి ప్రభుత్వం 12 ఏళ్లుగా అధికారంలో ఉందని, మీరెందుకు న్యాయం అందించలేదని ప్రశ్నించారు. ర్యాలీ నిర్వహిస్తున్నప్పుడే, సిక్కులకు జరిగిన అవమానాన్ని ఎందుకు అకస్మాత్తుగా గుర్తుచేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ ర్యాలీ గురించి బిజెపి ఎందుకంత ఆందోళన చెందుతోందని కాంగ్రెస్ ఎంపి ఇమ్రాన్ ప్రతాప్‌గర్హి ప్రశ్నించారు. వారు కుర్చీలను లెక్కపెడుతున్నారన్న విషయం నిన్న వెలుగులోకి వచ్చిందని, ఈ ర్యాలీకి బిజెపి భయపడుతోందని అన్నారు. దేశవ్యాప్తంగా సిఇసి జ్ఞానేశ్ కుమార్‌పై ఆగ్రహం ఉందని, ఆ ఆగ్రహానికి బిజెపి భయపడుతోందని అన్నారు. వేలాది మంది కార్మికులు, విద్యార్థి సంఘాలు, పౌర సమాజ ప్రతినిధులు సభాస్థలికి తరలివస్తుండటంతో, శాంతిభద్రతలను కాపాడేందుకు సెంట్రల్ ఢిల్లీ వ్యాప్తంగా దాదాపు 10,000 మంది పోలీసులు, పారామిలిటరీ సిబ్బందిని మోహరించారు.

ఇండియా బ్లాక్ ర్యాలీ చారిత్రాత్మక నిరసన : జాన్ బ్రిట్టాస్

న్యూఢిల్లీ : డబుల్‌ఇంజిన్ ప్రభుత్వం డబుల్ జీరోగా మారిందని సమాజ్‌వాది (ఎస్‌పి) పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యానించారు. ఆదివారం రామ్‌లీలా మైదాన్‌లో ప్రతిపక్ష ఇండియా కూటమి చేపట్టిన 'చలో ఢిల్లీ' మార్చ్‌లో పాల్గొనడానికి ముందు, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ బిజెపిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాతే 1.27 కోట్ల ఓట్లు తొలగించినట్లు యుపి సిఎం యోగి అంగీకరించారని పేర్కొన్నారు. "అన్యాయానికి హద్దులు దాటాయి" అని అఖిలేష్ యాదవ్ అన్నారు. డబుల్‌ఇంజిన్ ప్రభుత్వం గురించి మాట్లాడిన వారే డబుల్ జీరోగా మారారని, ఓట్లకు సంబంధించిన డేటాను ప్రభుత్వం ఎక్కడ నుండి సేకరించిందని ఆయన ప్రశ్నించారు. ఓటర్ల జాబితాల నుండి లక్షలాది మంది లబ్ధిదారులు గల్లంతయ్యారని అన్నారు. ఇటీవల జరిగిన ఉత్తర ప్రదేశ్ ఎమ్మెల్సీ ద్వైవార్షిక ఎన్నికల ఫలితాలను ప్రస్తావిస్తూ, ఆ ఎన్నికల్లో బిజెపి ఆరు సీట్లు, ఎస్‌పి ఐదు సీట్లు గెలుచుకున్నాయని యాదవ్ అన్నారు. కీలక నియోజకవర్గాల్లో ఓట్ల లెక్కింపులో అవకతవకలు, రీకౌంట్ల కారణంగా అధికార పార్టీ యొక్క "డబుల్ ఇంజిన్" నినాదం "డబుల్ జీరో"గా, "డబుల్ డిఫీట్"గా కుప్పకూలిందని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ ఓటమి తర్వాత 1.27 కోట్ల ఓట్లు తగ్గాయని యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ అంగీకరించారని అఖిలేష్ యాదవ్ పేర్కొన్నారు. అన్యాయానికి, తప్పుడు వాగ్దానాలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమంగా ఆయన అభివర్ణించారు. వారందరూ రామ్‌లీలా మైదానానికి రావాలని ఆయన పిలుపునిచ్చారు.



ఇరాన్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక..

10 నిమిషాల్లో అణు సామర్థ్యాన్ని ధ్వంసం చేస్తాం!

వాషింగ్టన్ :

ఇజ్రాయెల్, అమెరికా దేశాలు తమపై ఏ విధంగా, ఏ స్థాయి దాడికి పాల్పడినా అందుకు దీటైన సమాధానం ఇవ్వాలని ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ తన సేనలకు పిలుపునిచ్చారు. ఆయన వ్యాఖ్యలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఇప్పటికే ఆ దేశ అణు సామర్థ్యాన్ని చాలా వరకు ధ్వంసం చేశాం. ఇంకా మరో రెండు టార్గెట్లు మాత్రమే మిగిలి ఉన్నాయి. మేం తలచుకుంటే 10 నిమిషాల్లో ఆ అణు శక్తిని పూర్తిగా అంతం చేయగలం. మా లక్ష్యాలలో పికాక్స్ పర్వతం కూడా ఉంది. అయితే టెహ్రాన్‌తో చర్చలు జరుగుతున్నాయి. కానీ, ఆ దేశ నాయకులను నేను ఎప్పటికీ నమ్మలేను. మేం ఎప్పుడు దాడులు చేయబోతున్నాం అని ప్రతిఒక్కరూ తెలివి తక్కువగా అడుగుతున్నారు. నేడు దాడులు చేయాలని అనుకుంటే.. అందరికీ చెప్పి చేస్తానా?' అని ట్రంప్ ప్రశ్నించారు. ఇరాన్ లోని కుహ్‌ఎ కోలాంగ్ గాజ్ లా పర్వతాన్ని స్థానికంగా పికాక్స్ పర్వతం అని పిలుస్తారు. ఇది జాగ్రోస్ పర్వత శ్రేణిలో.. నతాంజ్ అణు కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇరాన్ తన అణు కార్యక్రమానికి అవసర మైన సెంట్రిఫ్యూజ్‌లను ఇక్కడికి తరలించి ఉండొచ్చని ఇజ్రాయెల్ నిఘా వర్గాలు గతంలో అంచనా వేశాయి. ఈ కేంద్రంలో ఇప్పటికీ అణు కార్యకలాపాలు కొనసాగుతున్నాయని అమెరికా నమ్ముతోంది. ఈ నేపథ్యంలోనే పికాక్స్ పర్వతాన్ని లక్ష్యం చేసుకుంటామని ట్రంప్ కొంత కాలంగా బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఈ స్థావరంపై అగ్రరాజ్యం దాడులు చేస్తే.. పశ్చిమాసియాలో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతాయని ఇరాన్ హెచ్చరిస్తోంది.

ఎన్నికల అధికారులపై
ఒత్తిడి తేవద్దు

- **మీ చర్య... ఎన్నికల నిర్వహణకు ఆటంకం**
- **చట్టబద్ధ ఓటర్లు తమ హక్కును కోల్పోతారు**
- **ట్రంప్ ప్రభుత్వానికి యూఎస్ ఫెడరల్ జడ్జి అత్యవసర ఆదేశం**

వాషింగ్టన్ :

మధ్యంతర ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఎన్నికల అధికారులపై ఒత్తిడి తెచ్చేందుకు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అమలు చేస్తున్న దుందుడుకు చర్యలకు యూఎస్ జిల్లా జడ్జి ట్రినా థాంప్సన్ బ్రేక్ వేశారు. ప్రభుత్వ చర్యలను నిలిపివేస్తూ ఆమె కీలక అత్యవసర ఉత్తర్వును జారీ చేశారు. పౌరసత్వం లేని వ్యక్తులు ఓటు వేయకుండా నిరోధించేందుకే తాను కొన్ని చర్యలు చేపట్టానని ప్రభుత్వం వాదిస్తున్నప్పటికీ వాటి కారణంగా ఎన్నికల నిర్వహణకు ఆటంకం కలగడమే కాకుండా చట్టబద్ధమైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం కూడా ఉన్నదని శుక్రవారం ఇచ్చిన తీర్పులో ఆమె పేర్కొన్నారు. తన అత్యవసర ఉత్తర్వు అమలులో ఉన్నంత కాలం ఏ రాష్ట్రంలో అయినా ఓట్లను వేరు చేయాలని, ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగించాలని లేదా ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిలిపివేయాలని ఎన్నికల అధికారులను న్యాయ శాఖ, హోమ్‌లాండ్ సెక్యూరిటీ విభాగం కోరకూడదని స్పష్టం చేశారు. తమ ఆదేశాలు పాటించకపోతే ఎన్నికల అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామంటూ ఆయా ప్రభుత్వ శాఖలు చేసిన హెచ్చరికలను ఆమె రద్దు చేశారు. ఓటర్లు అనర్హులన్న కారణంతో ఎన్నికల నిర్వహణ పద్ధతులను మార్చాలంటూ అధికారులను భయపెట్టడం, బెదిరించడం, బలవంతం చేయడం వంటి చర్యలకు పాల్పడరాదని ఆదేశించారు.

అక్రమ ఓటింగును అడ్డుకోవడానికి అవసరమైన చర్యలు చేపట్టని ఎన్నికల అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామంటూ ట్రంప్ ప్రభుత్వం కొంతకాలంగా బెదిరిస్తూ వస్తోంది. న్యాయమూర్తి థారెస్సీ తన తాజా ఉత్తర్వులో ప్రభుత్వ వాదనను తప్పుపట్టారు. 'రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల ఉద్యోగులు చట్టానికి లోబడి ఓట్లను పంపిణీ చేయడం, ప్రాసెస్ చేయడం లేదా లెక్కించడం వంటి ఎన్నికల సంబంధమైన పనులు చేయడం ఫెడరల్ నేర చట్టాలను ఉల్లంఘించినట్లు కాదు. ఒకవేళ అనర్హుడు ఓటు వేశాడని అనుకున్నప్పటికీ అది ఉద్యోగి నేరం కాదు' అని తీర్పులో స్పష్టం చేశారు. తన ఉత్తర్వు నవంబర్ 16వ తేదీ వరకూ అమలులో ఉంటుందని ఆమె తెలిపారు. ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ కాలిఫోర్నియా నార్త్ జిల్లా కోర్టులో ఎన్ఏఏసీపీ, లీగ్ ఆఫ్ యునైటెడ్ లాటిన్ అమెరికన్ సిటిజన్స్ వంటి సంస్థలతో పాటు పౌర హక్కుల సంఘాల కూటమి ఈ కేసును దాఖలు చేశాయి. ట్రంప్ ప్రభుత్వ చర్యలు ఓటింగ్ హక్కుల చట్టాన్ని ఉల్లంఘిస్తున్నాయని ఆరోపించాయి. ఎన్నికల నిర్వహణ విషయంలో రాష్ట్రాల అధికారాలలోకి రాజ్యాంగ విరుద్ధంగా ప్రభుత్వం చొరబడుతోందని ఫిర్యాదు చేశాయి.



మరోసారి వాణిజ్య సిలిండర్ ధర పెంపు

న్యూఢిల్లీ :

వాణిజ్య సముదాయాల్లో వినియోగించే ఎల్‌పిజి సిలిండర్ ధరను కేంద్రం మరోసారి పెంచింది. ఆదివారం వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్ ధరను సుమారు 10రూపాయలు పెంచింది. వరుసగా మూడవ నెల సిలిండర్ ధరను పెంచడం గమనార్హం. అక్టోబర్ 1న వాణిజ్య ఎల్‌పిజి సిలిండర్ ధరను కేంద్రం రూ.65 పెంచిన సంగతి తెలిసిందే. సెప్టెంబర్ నెలలో కూడా దేశవ్యాప్తంగా సిలిండర్‌కు సుమారు రూ.10 చొప్పున ధరను పెంచారు. ప్రస్తుతం ఢిల్లీలో ఒక సిలిండర్ ధర రూ.2,820గా ఉంది.

ఎటిఎఫ్ ధర పెంపు

విమానాలకు ఇంధనంగా వినియోగించే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఎటిఎఫ్) ధరను లీటరుకు రూ.1.37 మేర పెంచింది. దీంతో ప్రస్తుతం ఎటిఎఫ్ లీటరు ధర రూ.138.5కి చేరింది. సెప్టెంబర్ 1న లీటరుకు రూ.6.28 పెంచగా, ఆ తర్వాత అక్టోబర్ 1న ఎటిఎఫ్ ధరను లీటరుకు సుమారు రూ.16 మేర పెంచింది.

జర్మనీలో జెన్ జీ నిరసనలు హింసాత్మకం..

పోలీసులపై పెట్రోల్ బాంబులు, దుకాణాల్లో దోపిడీలు

పెరుగుతున్న జీవన వ్యయాలు, విద్యాలయాల్లో సౌకర్యాల లేమి, తప్పనిసరిగా సైనిక సేవల్లో పాల్గొనాలనే నిబంధనలకు వ్యతిరేకంగా జర్మనీలో నిరసనలు కొనసాగుతున్నాయి. 'జెన్ జీ రెగెల్ట్' అనే ప్రచార బృందం ఈ నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తోంది. ప్రజలకు ఆర్థిక భద్రత, మెరుగైన ప్రజా సేవలు అందించాలని ఆందోళనకారులు డిమాండ్ చేస్తున్నారు. బెర్లిన్, ఫ్రాంక్‌ఫర్ట్, మ్యూనిచ్ సహా 34 ప్రధాన నగరాల వీధుల్లోకి దాదాపు పదివేల మంది నిరసనకారులు రావడంతో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. వారిని అడ్డుకోవడానికి యత్నించిన భద్రతా బలగాలపై అల్లరిమూకలు పెట్రోల్ బాంబులు విసరడంతో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఆందోళనలను అదునుగా చేసుకొని కొందరు ముసుగులు ధరించిన దుండగులు ఫ్రాంక్‌ఫర్ట్‌లోని పలు దుకాణాలలో చొరబడి సామాన్లు, ఇతర లగ్జరీ వస్తువులను దోచుకున్నారు.




ఆందోళనకారులు పలు దుకాణాల కిటికీలు, వాహనాల అద్దాలు పగలగొట్టి.. బారికేడ్లకు నిప్పు పెట్టడంతో హింసాత్మక వాతావరణం నెలకొందని పోలీసులు పేర్కొన్నారు. వారిని అడ్డుకున్న సిబ్బందిపై మద్యం సీసాలు, పెట్రోల్ బాంబులు విసిరారని తెలిపారు. జాతి వ్యతిరేక శక్తులు ఆందోళనకారుల్లో కలిసి విధ్వంసం సృష్టించడానికి ప్రయత్నిస్తున్నాయని జర్మనీ ఫెడరల్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ నిరసనలను అణచివేయాలని..లేదంటే పరిస్థితులు మరింత తీవ్రంగా మారే ప్రమాదం ఉందని యువతను హెచ్చరించింది. దోపిడీలు, దాడులకు పాల్పడుతున్న వారిని గుర్తించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించింది.

ముంచుకొస్తున్న 'మురసు' తుపాను

న్యూఢిల్లీ :

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం ఆదివారం తుపానుగా బలపడింది. ఈ తుపానుకు భారత్ 'మురసు' (అంటే యుద్ధ భేరీ లేదా ధంకా లేదా నగారా అని అర్థం) తుపానుగా నామకరణం చేసింది. బంగాళాఖాతంలో 'మురసు' తుపాను ఏర్పడిందని, ఇది మంగళవారం ఆంధ్ర ప్రదేశ్ తీరాన్ని తాకే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) పేర్కొంది. ప్రస్తుతం తుపాను చెన్నైకి 560కిమీ, విశాఖపట్నానికి 660 కి.మీ, మచిలీపట్నానికి 640 కిమీ, నెల్లూరుకు 630కి.మీ, ఒంగోలుకు 680 కి.మీ. దూరంలో కేంద్రీకృతమైంది. సోమవారం ఉదయానికి పశ్చిమమధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉందని ఐఎండి అంచనా వేసింది. గంటకు 100 నుండి 120 కిలో మీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. సోమవారం అర్ధరాత్రి లేదా మంగళవారం తెల్లవారుజామున నెల్లూరు నరసాపురం మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని ఐఎండి భావిస్తోంది. తుపాను ప్రభావంతో మరో మూడురోజుల పాటు దక్షిణకోస్తా, రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. మత్స్యకారులు సముద్రంలో వేటకి వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఒడిశా ప్రభుత్వం ఇప్పటికే దక్షిణ ప్రాంతంలో హై అలర్ట్ ప్రకటించిందని రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ మంత్రి తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు.



శ్రీలంక అదుపులో ఏడుగురు తమిళనాడు మత్స్యకారులు


రామేశ్వరం :

అంతర్జాతీయ జలాల్లో అక్రమంగా చేపల వేటకు పాల్పడుతున్నారనే ఆరోపణలతో ఏడుగురు తమిళ మత్స్యకారులను శ్రీలంక నౌకాదళం అదుపులోకి తీసుకుంది. వారి చేపల వేట ట్రాలర్‌ను కూడా స్వాధీనం చేసుకుంది. ఆదివారం తెల్లవారుజామున కచ్చతీవు ద్వీపం, మన్నార్ ఉత్తర ప్రాంతాల మధ్య చేపల వేట సాగిస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది.తమిళనాడు మత్స్యశాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం 398 టోకెన్లు జారీ చేయగా, వాటి ఆధారంగా మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లారు. ఆదివారం సాయంత్రం వారు తిరిగి తీరానికి చేరుకోవాల్సి ఉంది. అయితే వారిలో ఏడుగురిని శ్రీలంక నౌకాదళం అదుపులోకి తీసుకుంది. అదుపులోకి తీసుకున్న వారిని ఫ్లేసియస్ (41), అలగు పాండి (22), ఆంటోనీ పిచ్చై (33), రాబిన్ (21), నెల్సన్ (58), అరులానంద జేవియర్ (65), సహాయ ఆనంద్ (34)గా అధికారులు గుర్తించారు. వీరంతా తమిళనాడులోని రామనాథపురం జిల్లాకు చెందిన రామేశ్వరం, తంగచ్చిమడం ప్రాంతాల వాసులని తెలిపారు.ఈ ఘటనను మత్స్యకార సంఘం తీవ్రంగా ఖండించింది. అదుపులోకి తీసుకున్న మత్స్యకారులను, స్వాధీనం చేసుకున్న పడవను వీలైనంత త్వరగా విడిపించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరింది.

నేపాల్‌లో గల్లంతైనఆరుగురు భారతీయులు

దిల్లీ:

నేపాల్ పర్యటనకు వెళ్లిన ఆరుగురు భారతీయులు అదృశ్యమయ్యారు.డోల్పో బుద్ధ రూరల్ మున్సిపాలిటీలోని 4, 8 వార్డుల నుంచి నేపాల్‌లోని అత్యంత లోతైన సరస్సు షేఫోక్సుండో వైపు ట్రెక్కింగ్‌కు బయల్దేరిన ఇద్దరు మహిళలు, నలుగురు పురుషుల జాడ గల్లంతైందని అధికారులు వెల్లడించారు.తుపాను కారణంగా ఈ ప్రాంతంలో భారీ వర్షాలు, హిమపాతం కురుస్తున్నాయని స్థానిక గైడ్‌లు పేర్కొన్నారు. వారు వెళ్తున్న ప్రాంతంలో భారీగా మంచు కురుస్తుండటంతో వెళ్లొద్దని హెచ్చరించామని.. అయినా వారు వినిపించుకోలేదని తెలిపారు. పర్యాటకులు మంచులో ఎక్కడైనా చిక్కుకుపోయి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. అయితే వారు ఏ రాష్ట్రానికి చెందిన వారనే విషయం తెలియాల్సి ఉంది. 4, 8 వార్డుల మధ్య ఉన్న పర్వత కనుమల్లో మొబైల్ ఫోన్ కమ్యూనికేషన్ అందుబాటులో లేకపోవడంతో పర్యాటకుల ఆచూకీ గుర్తించడం కష్టంగా మారిందని అధికారులు పేర్కొన్నారు. వారి కోసం నేపాల్ సైన్యం గాలింపు చర్యలు చేపట్టిందని.. సహాయక చర్యల కోసం హెలికాప్టర్‌ను రంగంలోకి దించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ ఘటన నేపథ్యంలో ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని పర్యాటకులకు విజ్ఞప్తి చేశారు



వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు



సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ సత్య శారద.

వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి నవంబర్ 1.
వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వివిధ విభాగాల వారీగా కొనసాగుతున్న నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత నిర్మాణ సంస్థ ప్రతినిధులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల ప్రస్తుత స్థితిగతులు, నిర్మాణ పురోగతిపై వివరాలు సేకరించారు. ఈ పరిశీలనలో ఆర్అండ్‌బీ ఎస్ఈ సురేష్ బాబు, ఈఈ రాజేందర్‌తో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి.

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.
వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి నవంబర్ 1.



జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐఏఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా, రెవెన్యూ డివిజన్, మండల స్థాయిల్లో సంబంధిత అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తులు సమర్పించి ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

శ్రీదేవి రెడ్డి కి మల్టిపుల్ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు



తొర్రూరు సెప్టెంబర్ 1 (వుదయం ప్రతినిధి):
అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి మన్నన పొందిన లయన్స్ సేవా తరుణి ప్రెసిడెంట్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డికి మల్టిపుల్ బెస్ట్ ప్రెసిడెంట్ పురస్కారం దక్కింది.ఈ పురస్కారాన్ని తాజాగా హైదరాబాద్‌లోని ఓ వేడుకల మందిరంలో లయన్స్ క్లబ్ ప్రముఖులు డాక్టర్ బాబురావు, సునీల్ కుమార్, మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ లు రాజేంద్రప్రసాద్ లు అందజేశారు. గతి ఏడాది సేవాతరుణి అధ్యక్షురాలిగా శ్రీదేవి రెడ్డి 2115 సేవా కార్యక్రమాలు నిర్వహించి జిల్లాలోనే అత్యుత్తమ క్లబ్ గా పేరు ప్రతిష్టలు తెచ్చుకుంది. అందుకుగాను జిల్లా తరపున, రీజియన్ తరపున మొత్తం వివిధ పురస్కారాలు అనుకున్నారు.శ్రీదేవి రెడ్డి మాట్లాడుతూ ...సేవా తరుణి అధ్యక్షురాలుగా తన బాధ్యతను త్రికరణ శుద్ధితో నిర్వహించానని తెలిపారు.తన కృషికి గుర్తింపుగా డిస్టిక్ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు,బెస్ట్ క్లబ్ అవార్డు, ఇప్పుడు తీసుకున్న మల్టిపుల్ అవార్డు తనకు,క్లబ్ కి ఎంతో గుర్తింపుని ఇచ్చాయని తెలియజేశారు.సంవత్సరం మొత్తం అన్ని కార్యక్రమాలకి సహకరించిన జిల్లా గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య,తొర్రూర్ లయన్ ప్రముఖులు డాక్టర్ రాజేందర్ రెడ్డి,తమ్మెర లక్ష్మీ నరసింహారావు,డాక్టర్ వేలూరి శారద,దామెర సరేష్ , వజినపల్లి దీప,డాక్టర్ ఎస్ నాగవాణి,కూన పద్మావతి, వేముల మంజుల,లయన్ ఉమా రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఓటు చోరీ ర్యాలీ బహిరంగ సభలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే



ఖానాపురం, నవంబర్ 1 (వుదయం ప్రతినిధి):
ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహిస్తున్న ఓటు చోరీ, ర్యాలీ, బహిరంగ సభలో మహబూబాబాద్ పార్లమెంటు సభ్యుడు పోరిక బలరాంనాయక్ నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రాంలీలా మైదానంలో నిర్వహిస్తున్న ర్యాలీ బహిరంగ సభలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓట్లు చోరీ లేకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్ పర్సన్ వల్లే శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగిలాల్, సర్పంచ్ వినోద్ కుమార్, సొసైటీ పర్సన్స్ శివరాత్రి వెంకన్న, దేవినేని వేణు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎస్.కె కమాలుద్దీన్, నునావతు మోహన్ నాయక్, సోషల్ మీడియా కన్వీనర్ నాంచారి కుమారస్వామి, నాయకులు పిండి కుమార్, మూడు పూల్ సింగ్, సురేష్, జలంధ్రచారి, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి మార్గంలో నడిస్తే ధర్మమే మనల్ని రక్షిస్తుంది

- **ధన్వాడ, మంథనిలో గణపతి సచ్చిదానంద స్వామిజీ దివ్య ప్రవచనం**
- **స్వామి వారి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉంటాయి**
- **మంథని ప్రాంతంలో స్వామివారు అడుగుపెట్టడం గొప్ప అదృష్టం**
- **రెండుమూడేళ్ల నిరీక్షణ ఫలించింది**

రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

జయశంకర్ భూపాలపల్లి :నవంబర్ 01(వుదయం జిల్లా ప్రతినిధి)
భగవంతుడు సర్వాంతర్యామి. అనేక రూపాలు కోటానుకోట్ల పేర్లు. ఏ విధంగా స్మరించినా భక్తులకు కనిపించి,వారి కోరికలు తీరుస్తారని అవధూత దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. అయితే ఆ కోరికలు నిస్వార్థమైనవిగా,సహేతుకమైనవిగా ఉండాలని ప్రవచించారు.ఆదివారం ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆహ్వానం మేరకు ధన్వాడ, మంథనిలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తులను ఉద్దేశించి స్వామీజీ ప్రసంగించారు.భగవంతుడిని నిస్వార్థంగా స్మరిస్తూ,ధర్మాన్ని ఆచరిస్తే జీవితంలో విజయం సాధించవచ్చని, మానవసేవే మాధవసేవగా భావించి అహింసా మార్గంలో పయనించాలని పిలుపునిచ్చారు.ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆహ్వానం మేరకు ఆదివారం భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామానికి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ విచ్చేశారు.హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో చేరుకున్న స్వామీజీకి మంత్రి శ్రీధర్‌బాబు హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికి, తోడ్కొని వచ్చారు. అనంతరం మంత్రి నివాసానికి చేరుకున్న స్వామీజీ, ధన్వాడలోని దత్తాత్రేయ స్వామి ఆలయంలో లోకకల్యాణార్థం నిర్వహించిన మహాపూర్ణాహుతి యజ్ఞంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులను ఉద్దేశించి దివ్య ప్రవచనం చేశారు.
భగవంతుడికి జయం అక్కర్లేదు.. భక్తులకు విజయాన్ని ప్రసాదిస్తారు భగవంతుడు ఎక్కడో లేడని, మన హృదయాల్లోనే కొలువై ఉంటాడని స్వామీజీ పేర్కొన్నారు. మనం భగవంతుడిని పూలతో పూజించి, నైవేద్యం సమర్పిస్తామని, భక్తితో సమర్పించిన నైవేద్యాన్ని భగవంతుడు సూక్ష్మరూపంలో ఆరగిస్తారని వివరించారు. భగవంతుడికి జయం అవసరం లేదని, ఆయనను విశ్వసించే భక్తులకు విజయాన్ని అందిస్తారని అన్నారు. భగవంతుడిని కుటుంబ సభ్యుడిగా భావించి, మనస్ఫూర్తిగా ఆరాధించాలని సూచించారు. కోరికలు కోరడంలోనూ నిస్వార్థం, సహేతుకత ఉండాలని హితవు పలికారు. మనిషి ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా భగవంతునిపై విశ్వాసాన్ని కోల్పోకూడదని, ధర్మాన్ని పాటిస్తూ ముందుకు సాగాలని చెప్పారు.భగవంతుడి మహిమను వివరిస్తూ బ్రిటిష్ పాలన కాలంలో తిరుపతిలో జరిగిన ఒక కథను స్వామీజీ భక్తులకు వివరించారు.అప్పట్లో తిరుమల శ్రీవారికి నైవేద్యం సమర్పించే అర్చకులు, దేవుడికి సమర్పించిన నైవేద్యాన్ని వారే తింటున్నారని ఒక కలెక్టర్ అనుమానించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని నిరూపించాలనే సంకల్పంతో ప్రధాన అర్చకుడు, ఇతర అర్చకులతో కలిసి కలెక్టర్ సమక్షంలోనే నైవేద్యాన్ని సమర్పించారని చెప్పారు.తెర లేకుండా పూజలు నిర్వహించిన అనంతరం నైవేద్యాన్ని కలెక్టర్ ముందు ఉంచగా, ముందుగా సమర్పించిన ఆహారానికి, తర్వాత తీసుకొచ్చిన నైవేద్యానికి తేడా కనిపించిందని వివరించారు.ఈ ఘటనతో భగవంతుడి మహిమను గుర్తించిన కలెక్టర్ అర్చకులను అభినందించారని స్వామీజీ పేర్కొన్నారు. ధన్వాడలో కార్యక్రమం అనంతరం స్వామీజీ రోడ్డు మార్గంలో మంథనికి చేరుకున్నారు. అక్కడి శివకిరణ్ గార్డెన్స్‌లో వివిధ ప్రాంతాల నుంచి





తరలివచ్చిన భక్తులకు దర్శనమిచ్చి, వారిని ఉద్దేశించి ప్రసంగించారు. స్వామివారి రాకతో మంథని ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందారు.స్వామి వారు మంథని, ధన్వాడ ప్రాంతంలో అడుగుపెట్టడంపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు భావోద్వేగంగా మాట్లాడారు స్వామివారి దర్శన భాగ్యం లభించాలంటే ఎన్నో ఏళ్లు నిరీక్షించాల్సి వస్తుంది. ఒక్క క్షణం, రెండు క్షణాలు స్వామివారి దివ్య ఆశీస్సులు పొందే అవకాశం లభించడం కూడా గొప్ప అదృష్టం.గత రెండుమూడేళ్లుగా మా అమ్మ గారు జయశ్రీ, నా సతీమణి, కుటుంబ సభ్యులు స్వామివారు ఈ ప్రాంతానికి వచ్చి ప్రజలకు ఆశీర్వచనాలు అందించాలని కోరుకుంటున్నాం. ఇన్ని రోజుల నిరీక్షణకు నేడు ఫలితం దక్కింది అని పేర్కొన్నారు. ధన్వాడలో దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని స్థాపించుకున్న తర్వాత స్వామివారు అక్కడికి విచ్చేసి పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొనడం గొప్ప విశేషమని మంత్రి అన్నారు.ఈ ప్రాంత ప్రజలకు శుభాశీస్సులు ఆశీర్వచనాలు అందించడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ప్రముఖులు జిల్లా ఎస్పీ కలెక్టర్ ప్రజలు భక్తులు వేలాదిగా తరలివచ్చి పాల్గొనడం అభినందనీయమన్నారు. స్వామివారి పాదాలకు నమస్కరించి, మంథని ప్రజల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల ప్రజలు, ముఖ్యంగా మంథని, ధన్వాడ ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రజల కష్టాలు తొలగిపోయి, అందరూ బాగుండాలని, ప్రశాంతంగా జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.స్వామివారి దివ్య ఆశీస్సులతో ఈ ప్రాంత ప్రజలకు మంచి జరుగుతుందని, ఎన్ని కష్టాలు ఎదురైనా దత్తాత్రేయ స్వామివారి ఆశీస్సులతో వాటిని అధిగమించగలమనే విశ్వాసం ఉందని పేర్కొన్నారు. ఎల్లప్పుడు మంథని ప్రాంతం పై స్వామివారి ఆశీస్సులు ఆశీర్వాదం ఉంటాయని మంత్రి తెలిపారు. స్వామి వారికి అధికార లాంఛనాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, రామగుండం ఎమ్మెల్యే ఠాకూర్ మక్కాన్‌సింగ్ దంపతులు, మంత్రి లక్ష్మణ్‌కుమార్ సతీమణి, జిల్లా కలెక్టర్ రామగుండం పోలీస్ కమిషనర్, స్థానిక ఆధ్యాత్మికవేత్తలు, రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు,

వార్డు సభ్యుల ఫోరం మండల నూతన కార్యవర్గం ఎన్నిక

- **అధ్యక్షుడిగా భీమనపల్లి నాగేష్, మహిళా అధ్యక్షురాలిగా తండు శ్రీలత ఏకగ్రీవం**

నల్గొండ జిల్లా నవంబర్ 1 వుదయం ప్రతినిధి
నల్లగొండ జిల్లా కేంద్రంలోని పీఆర్‌టీయూ భవనంలో తెలంగాణ వార్డు సభ్యుల ఫోరం రాష్ట్ర కోఆర్డినేటర్ పోగుల నాగార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ మండల వార్డు సభ్యుల ఫోరం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నూతన కార్యవర్గ వివరాలు: మండల అధ్యక్షుడిగా భీమనపల్లి నాగేష్,



మహిళా అధ్యక్షురాలిగా తండు శ్రీలత, యూత్ అధ్యక్షుడిగా సుంకరబోయిన గణేష్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పాలడుగు నాగయ్య, రుక్మగౌడ్, కట్ట వినయ్, పనస సురేష్, సలహాదారుగా బాకి నర్సింహా, ప్రధాన కార్యదర్శులుగా బొమ్మిడి శ్రీకాంత్, పాలెం నాగేష్, సహాయ కార్యదర్శులుగా మేడబోయిన శంకర్, జిల్లపల్లి సుకుమార్ ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు భీమనపల్లి నాగేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి, రాష్ట్ర కోఆర్డినేటర్ పోగుల నాగార్జున్ రెడ్డి, తోటి వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారంలో వార్డు సభ్యులు కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. వార్డు సభ్యుల హక్కుల సాధనకు, వారి గౌరవాన్ని కాపాడేందుకు మండల కమిటీ కృషి చేస్తుందని చెప్పారు. ప్రతి గ్రామంలోని స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని, వార్డు సభ్యులందరినీ కలుపుకొని సమష్టిగా పనిచేస్తానని తెలిపారు.

కార్యక్రమంలో మండల వార్డు సభ్యులు ఉప్పల మురళి, పెరిక భూలక్ష్మి, బాకి నర్సింహా, నూకల దేవాయని, సింగపంగ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనులు వేగవంతం కావాలి

- **జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**
- **మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వెలుపల జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

హనుమకొండ, నవంబర్ 01 (వుదయం జిల్లా ప్రతినిధి) :
నూతనంగా నిర్మిస్తున్న వరంగల్ ఎంజీఎం మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సంబంధిత అధికారులను, నిర్మాణ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు.
ఆదివారం వరంగల్ ఎంజీఎం మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనులలో భాగంగా వెలుపల జరుగుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
ఈ సందర్భంగా అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులను పనుల ప్రస్తుత స్థితిగతులు, ఇప్పటివరకు పూర్తయిన పనులు, వివిధ విభాగాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి గురించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... హాస్పిటల్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.
ఈ సందర్భంగా ఆర్ అండ్ బీ ఎస్ఈ సురేష్ బాబు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ రాజ్‌కుమార్, ఆర్ అండ్ బీ ఈఈ దేవిక చౌహాన్, ఇతర అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే లక్ష్యం.. భద్రాచలం బాట పట్టిన సైకిల్ వీరులు!

- **ఫిట్‌నెస్‌పై అవగాహన కల్పిస్తూ భద్రాచలం వరకు సైకిల్ ప్రయాణం..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబరు 01 (వుదయం ప్రతినిధి)
ఆరోగ్యమే మహాభాగ్యం అనే సందేశాన్ని ఆచరణలో చూపిస్తూ పలువురు వ్యక్తులు ఆదివారం చేపట్టిన సైకిల్ యాత్ర విజయవంతంగా ముగిసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లిలోని బావర్చి హోటల్ వద్ద నుంచి భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం వరకు సుమారు 40 కిలోమీటర్ల మేర సైకిల్ యాత్ర నిర్వహించారు.
ఈ యాత్రలో ఓఎస్డీ కార్యాలయ ఎస్ఐ నాయుడు, రామచందర్, శివ, బాలరాజు, చంటి, రాము, ప్రశాంత్ ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రమశిక్షణతో, పట్టుదలతో సైకిల్ ప్రయాణాన్ని కొనసాగించి నిర్దేశిత గమ్యస్థానమైన భద్రాచలానికి విజయవంతంగా చేరుకున్నారు.ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ఆరోగ్యంపై శ్రద్ధ చూపడం ఎంతో అవసరమని, నిత్యం శారీరక వ్యాయామం, సైక్లింగ్ చేయడం ద్వారా శరీరాన్ని దృఢంగా ఉంచుకోవచ్చని ఈ యాత్ర ద్వారా చాటిచెప్పారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతిరోజూ కొంత సమయం వ్యాయామానికి కేటాయించాలని సందేశాన్నిచ్చారు.



సైక్లింగ్ వల్ల శారీరక దృఢత్వం పెరగడమే కాకుండా మానసిక ఉల్లాసం కలుగుతుందని, వాహనాల వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని తెలిపారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఖరీదైన మార్గాల కంటే క్రమం తప్పకుండా చేసే వ్యాయామమే ఎంతో మేలైన మార్గమని తమ ప్రయాణం ద్వారా నిరూపించారు.
సుమారు 40 కిలోమీటర్ల సుదీర్ఘ సైకిల్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసిన వారిని పలువురు అభినందించారు. ఆరోగ్యమే నిజమైన సంపద అనే సందేశాన్ని సమాజానికి అందిస్తూ ఆదర్శంగా నిలిచారు.



క్యాన్సర్ బాధిత చిన్నారుల సేవలో డాక్టర్ చందనా కృషి అభినందనీయం


- **గ్లోబల్ ఎక్సలెన్స్ అండ్ లీడర్‌షిప్ అవార్డు అందుకోవడం గర్వకారణం: ప్రముఖులు**

కోదాడ నవంబర్ 1 (వుదయం)
వైద్య సేవలను సామాజిక బాధ్యతగా భావిస్తూ క్యాన్సర్ బాధిత చిన్నారులకు సేవలందించడం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు అన్నారు.
అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన 'గ్లోబల్ ఎక్సలెన్స్ అండ్ లీడర్‌షిప్ అవార్డు 2026' అందుకున్న ప్రముఖ పీడియాట్రిక్ ఆంకాలజీ వైద్యురాలు డాక్టర్ చందనా మారెడ్డిని ఆదివారం కోదాడలో వారు ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

రాష్ట్ర రేషన్ డీలర్స్ సంఘంలో కోదాడకు కీలక స్థానం

- **రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా షేక్ ఫయాజ్ ఏకగ్రీవ ఎన్నిక**

కోదాడ నవంబర్ 1 (వుదయం)
తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా కోదాడకు చెందిన షేక్ ఫయాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్రస్థాయి సంఘంలో కీలక బాధ్యత దక్కించుకోవడంతో కోదాడకు ప్రత్యేక గుర్తింపు లభించిందని స్థానిక రేషన్ డీలర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
గతంలో సంఘంలో వివిధ హోదాల్లో



పనిచేసిన ఫయాజ్ రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన, సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతూ గుర్తింపు పొందారు. డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడంలో చురుకైన పాత్ర పోషించారు.

జర్నలిస్టుల సంక్షేమం.. హక్కుల సాధనే టీజేఎఫ్ లక్ష్యం....

- **సమిష్టి కృషితోనే సమస్యలకు పరిష్కారం....**
- **జర్నలిస్టుల ఉద్యమ స్ఫూర్తి అల్లం నారాయణ...**
- **జిల్లాలో 1,200 అక్రిడిటేషన్ కార్డుల మంజూరు –**
- **టీజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి**

ఖమ్మం వుదయం బ్యూరో నవంబర్ 1
జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధనే లక్ష్యంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టీజేఎఫ్) నిరంతరం పనిచేస్తోందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పేర్కొన్నారు. సమిష్టి కృషి, ఐక్యతతోనే జర్నలిస్టుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఆదివారం సంస్థ కార్యాలయంలో నినాదం పత్రిక ఆక్రిడేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నూతనంగా అక్రిడిటేషన్ కార్డులు పొందిన జర్నలిస్టులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నాయకత్వం ఎల్లప్పుడూ ముందుండి పోరాడాలని సూచించారు. జిల్లాలో అక్రిడిటేషన్ కార్డుల మంజూరు విషయంలో అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా అనేక కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో టీజేఎఫ్ కీలక పాత్ర పోషించిందని, అల్లం నారాయణ నాయకత్వంలో కొద్దిమందితో ప్రారంభమైన సంఘం నేడు రాష్ట్రవ్యాప్తంగా బలమైన జర్నలిస్టు సంఘంగా ఎదిగిందని గుర్తుచేశారు. ఖమ్మం జిల్లా అక్రిడిటేషన్ కమిటీలో టీజేఎఫ్‌కు ఒక్కరి ప్రాతినిధ్యం మాత్రమే ఉన్నప్పటికీ, చిన్నా పెద్దా పత్రికలనే తారతమ్యం లేకుండా అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ కార్డు మంజూరు చేయాలనే లక్ష్యంతో పోరాడామని తెలిపారు. అధికారులతో దశలవారీగా చర్చలు జరుపుతూ సమన్వయంతో వ్యవహరించడం ద్వారా జిల్లాలో 1,200 అక్రిడిటేషన్ కార్డుల మంజూరుకు కృషి చేశామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు నాలుగో స్తంభమైన జర్నలిస్టులు ప్రజల పక్షాన నిలిచినప్పుడే పాత్రికేయ వృత్తికి నిజమైన గౌరవం లభిస్తుందని అన్నారు. పరిశోధనాత్మక వార్తలతో ప్రజా సమస్యలను, అవినీతి అక్రమాలను వెలుగులోకి తీసుకురావడంలో ఆదినారాయణ చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. ఆయన నాయకత్వంలో టీజేఎఫ్‌ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నినాదం పత్రిక జిల్లా, మండల స్థాయి రిపోర్టర్లకు అక్రిడిటేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీజేఎఫ్ టౌన్ ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు,నినాదం బ్యూరో ఇన్‌చార్జి బిక్కి గోపి, స్టాఫర్ నరసింహారావు, సంగమేశ్వర ప్రసాద్, సత్తుపల్లి ఆర్ సి ఇంచార్జ్ ధూపాటి నరేష్ రాజు, మాదవి వెంకయ్య, పాషా, కూరపాటి నరేష్ మహేష్,శ్రీనివాస్,శంకర్, పవన్, తదితరులు పాల్గొన్నారు.



రిటైర్డ్ పోలీసుల సంక్షేమానికి ప్రత్యేక కార్యాలయం

వెల్ఫేర్ అసోసియేషన్ భవనానికి శంకుస్థాపన చేసిన ఎస్పీ నరసింహ

సూర్యాపేట, నవంబర్ 01: వుదయం ప్రతినిధి
పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లపాటు సేవలందించి పదవీ విరమణ పొందిన అధికారులు, సిబ్బంది సమాజంలో గౌరవప్రదమైన స్థానంలో ఉండాలని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు.
ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడకుడ కోమటికుంటకు వెళ్లే మార్గంలో రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయ భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పదవీ విరమణ పొందినప్పటికీ పోలీసుల మధ్య ఉన్న అనుబంధం ఎప్పటికీ కొనసాగాలని, ఒకరికొకరు అండగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆకాంక్షించారు. అసోసియేషన్ సభ్యుల సంక్షేమ కార్యక్రమాలకు తనవంతు సహకారం ఉంటుందని తెలిపారు. విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ప్రజలకు సేవలందించిన రిటైర్డ్ పోలీసుల సంక్షేమానికి వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.
ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు కృష్ణారెడ్డి, అధ్యక్షులు దామోదర్ రెడ్డి, కార్యదర్శి పి. పుల్లయ్య, వైస్ ప్రెసిడెంట్ శంకర్ గౌడ్, జిల్లా పోలీస్ వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, జనరల్ సెక్రటరీ వై. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు



ఓటు హక్కుల పరిరక్షణకు ఢిల్లీ గడ్డపై పోరు

- **నరేష్ జాదవ్ నేతృత్వంలో భారీ పాదయాత్ర**

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, నవంబర్ 1 :
ఓటు హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ఢిల్లీ గడ్డపై ఆదిలాబాద్ కాంగ్రెస్ శ్రేణులు కదం తొక్కాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన 'ఓట్ బచావో-దేశ్ బచావో' పిలుపు మేరకు న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ నుంచి రామ్‌లీలా మైదానం వరకు భారీ పాదయాత్ర నిర్వహించాయి. డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ నేతృత్వంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాలు చేతబూని ర్యాలీగా ముందుకు సాగారు.
ఈ సందర్భంగా నరేష్ జాదవ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడటం కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు సంపూర్ణ మద్దతుగా నిలుస్తాయని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చే ప్రతి పిలుపునకు కార్యకర్తలు ఐక్యంగా స్పందిస్తారని స్పష్టం చేశారు. ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలని, అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా తొలగించకూడదని డిమాండ్ చేశారు.ఓటు హక్కు కేవలం గుర్తింపు కాదని, దేశ భవిష్యత్తును నిర్ణయించే ప్రజాస్వామ్య ఆయుధమని పేర్కొన్నారు. ఓటరు జాబితాల్లో అక్రమాలకు తావు లేకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉందన్నారు. ఈ పోరాటం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే పరిమితమైనది కాదని, ప్రతి పౌరుడి హక్కులను కాపాడే ఉద్యమమని తెలిపారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం పార్టీ అధిష్ఠానం ఇచ్చే ప్రతి పిలుపునకు ఆదిలాబాద్ జిల్లా శ్రేణులు అండగా ఉంటాయని చెప్పారు.
ఈ పాదయాత్రలో మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గోదావరి పుష్కరాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేపడతాం

- **పనులను నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నాం: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి)
రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు, భద్రతాపరమైన ఏర్పాట్లు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

ఆదివారం సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు పలు జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు.





ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను ముందస్తు ప్రణాళికతో చేపట్టాలని సూచించారు. నూతన పుష్కర ఘాట్ల నిర్మాణం, పాత ఘాట్ల మరమ్మతులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన పనులను నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. భక్తులకు సురక్షిత తాగునీరు అందించేందుకు పక్కా ప్రణాళిక రూపొందించాలని, పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. నిర్మాణ పనులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు పుష్కర ప్రాంతాల్లో ఆకర్షణీయమైన లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలకు సంబంధించి జిల్లాలో చేపడుతున్న పనులను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనుల పురోగతిపై నిరంతరం సమీక్షిస్తున్నామని చెప్పారు. అన్ని పనులను నిర్ణీత గడువులోగా నాణ్యతతో పూర్తి చేసేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు. భక్తులకు సురక్షితమైన తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ దీపాలంకరణతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఇన్‌చార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాథోడ్ రమేష్, నీటిపారుదల, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖల ఈఈలు అనిల్, సందీప్, తుకారాం, సీపీఓ గంగారెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి రమణ, డీవైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



'ఓట్ బచావో – దేశ్ బచావో' కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ హాజరు

కామారెడ్డి, నవంబర్ 1 (వుదయం ప్రతినిధి):-
ఏఐసీసీ ప్రధాన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపు మేరకు, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "ఓట్ బచావో - దేశ్ బచావో" కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరిగిన ప్రజాస్వామ్య పరిరక్షణ కార్యక్రమానికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ తరలివెళ్లారు.
ఈ సందర్భంగా ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కామారెడ్డి జిల్లా నుంచి విచ్చేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి టిపిసిసి ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి రామ్‌లీలా మైదానానికి బయలుదేరారు. ఓటు హక్కుల పరిరక్షణ, ఎన్నికల ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత, రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ ఉద్యమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా భాగస్వాములవుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు తమ సంఘీభావాన్ని చాటుతున్నాయి. వారు మాట్లాడుతూ
ఓటు మన హక్కు - ప్రజాస్వామ్యం మన బాధ్యత అని తెలియజేశారు.



ప్రజాసేవలో ఆకుల ప్రభాకర్ సేవలు మరువలేనివి

- **ఎమ్మెల్యే గంగుల కమలాకర్**

కరీంనగర్ అక్టోబర్ 01 (వుదయం ప్రతినిధి):
వైద్య విధాన పరిషత్ విభాగంలో చీఫ్ ఫార్మసీ ఆఫీసర్‌గా సేవలందించి పదవీ విరమణ పొందిన ఆకుల ప్రభాకర్ సేవలు అభినందనీయమని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పదవీ విరమణ అనేది ఉద్యోగ బాధ్యతల నుంచి విశ్రాంతి పొందే సందర్భమేమని ఉద్యోగ జీవితం అనంతరం కుటుంబంతో ఆనందంగా గడుపుతూ, సమాజసేవకు శేష జీవితాన్ని వినియోగించాలని సూచించారు. ఆకుల ప్రభాకర్ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.కరోనా విపత్కర సమయంలో ఆకుల ప్రభాకర్ అందించిన సేవలు మరువలేనివని ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం ఆకుల ప్రభాకర్ దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

తల్లి దండ్రులను విస్మరిస్తే జైలు కే



జగిత్యాల నవంబర్ 01 (వుదయం ప్రతినిధి)
జిల్లా లోని జగిత్యాల మెట్ పల్లి కోరుట్ల డివిజన్ల మండలాలకు చెందిన వృద్ధ తల్లి దండ్రులను నిరాధరణకు గురి చెస్తున్నారనే ఫిర్యాదులపై ఆదివారం వారి కొడుకులకు సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ కౌన్సిలింగ్ లో వృద్ధుల చట్టం శిక్షలను వివరించి ఆ చట్టం రూల్స్ ను అతిక్రమిస్తే 3 నెలల పాటు జైలు శిక్ష విధించే వీలుందని తల్లి దండ్రుల నుంచి పొందిన ఆస్తులను తిరిగి వారి పేరిట కలెక్టర్ మార్చే వీలుందని హెచ్చరిస్తూ కౌన్సిలింగ్ చేయడంతో వారు స్పందించి తమ తల్లి దండ్రుల పోషణ సంరక్షణ భాధ్యత మాదేనని మాపై అధికారులకు ఫిర్యాదు చేయవద్దని కోరుతూ అఫిడవిట్లు సమర్పించి వారి తల్లి దండ్రులను వెంట తీసుకెళ్లారు తమకు భోజన సౌకర్యం కల్పించి సమస్యలు పరిష్కరించిన హరి అశోక్ కుమార్ కు ఆ వృద్ధ తల్లి దండ్రులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కౌన్సిలింగ్ లో సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం కాన్సిలియేషన్ అధికారులు పి హన్మంత్ రెడ్డి వి ప్రకాష్ రావు ప్రతినిధులు ఎండి యాకూబ్ పబ్బా శివానందం వొజ్జల బుచ్చి రెడ్డి కండ్ల గంగాదర్
కరుణ తదితరులు పాల్గొన్నారు

కుంరం భీం విగ్రహాన్ని విగ్రహావిష్కరించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

దండేపల్లి నవంబర్ 01 (వుదయం విలేఖరి)
దండేపల్లి మండల కేంద్రంలో కుంరం భీం విగ్రహాన్ని ఆదివారం మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,కలెక్టర్ కుమార్ దీపక్,ఉట్నూర్ ఐటిడిఎ పిఒ మంద మకరందు,డిసిపి ఎగ్గడి భాస్కర్ తో కలిసి ఆవిష్కరించారు.వారికి ముందుగా ఆదివాసులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి డప్పు వాయిద్యాల చప్పుళ్ళతో నృత్యాలు చేస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ
"జల్, జంగల్, జమీన్" (నీరు, అడవి, భూమి) కోసం నినదించి, నిజాం నవాబుల అరాచక పాలనకు వ్యతిరేకంగా పోరాడిన అమరవీరుడు, ఆదివాసి పోరాట యోధుడు మహనీయుడు కుంరం భీం గారి విగ్రహాన్ని మన దండేపల్లిలో ఆవిష్కరించుకోవడం మనందరికీ ఎంతో గర్వకారణం అని అన్నారు
ముందుగా ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఇంత వైభవంగా నిర్వహించిన నిర్వాహకులకు,ఆదివాసి సోదర సోదరీమణులకు, ప్రజా సంఘాల నాయకులకు మరియు ఈ సభకు విచ్చేసిన ప్రజలందరికీ హృదయ పూర్వక నమస్కారాలు తెలిపారు.కుంరం భీం కేవలం ఒక ప్రాంతానికో లేదా ఒక విభాగానికో పరిమితమైన నాయకుడు కాదు.ఆయన స్వేచ్ఛకు, ఆత్మగౌరవానికి



మరియు హక్కుల పోరాటానికి ప్రతీక. దశాబ్దాల క్రితమే గిరిజనుల భూములు,అటవీ హక్కుల కోసం 'జోడేఘాట్' కొండల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి అమరుడయ్యాడని ఆ రోజుల్లో సరైన ఆయుధాలు లేకపోయినా,కేవలం గుండె ధైర్యంతో ఆనాటి నిజాం సేనలను గడగడలాడించిన ధీరుడు అని అన్నారు
ఆదివాసీల సంక్షేమం, కుంరం భీం ఆశయ సాధనలో భాగంగా మన ప్రాంతంలోని ఆదివాసీల, పోడు భూముల సమస్యల పరిష్కారానికి మరియు వారి సంక్షేమానికి నా వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. గిరిజన గూడాలు,తండాలలో మౌలిక వసతులు రోడ్లు, తాగునీరు,విద్యుత్ మరియు విద్యా,వైద్య సౌకర్యాలను మరింత మెరుగుపరుస్తామన్నారు ఈ విగ్రహం ఇక్కడ కొలువుదీరడం ద్వారా భావి తరాలు కుంరం భీం త్యా



గాన్ని,ధైర్యాన్ని గుర్తుంచుకోవాలని ఆశిస్తున్నానన్నారు ఈ విగ్రహ ఆవిష్కరణలో భాగస్వామినైనందుకు నేను ఎంతో ధన్యుడిని.కుంరం భీం చూపిన పోరాట బాటలో నడుస్తూ,మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా మాజీ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ,లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు, సహకార సంఘం అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్,ఆర్జి పిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి,స్థానిక సర్పంచ్ అజ్మీరా రాజేశ్వర్ నాయక్, ఉప సర్పంచ్ సిరికొండ నవీన్,మాజీ ఎంపిపి అక్కల శకుంతల,ఆదివాసి నాయకులు కుడిమేత సోము,పెంద్రం శ్రీనివాస్,కుర్సెంగ రాజు పటేల్,మర్సకోల సంతోష్, ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆదివాసిలు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానం రద్దు చేయాలి కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలి

నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై ఢిల్లీ తరహా ఉద్యమాలు నిర్మించాలి
కే సూర్యం
రాష్ట్రTUCI అధ్యక్షులు
ఎస్ ఎల్ పద్మ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

పెద్దపల్లి, (గోదావరిఖని) నవంబర్ 01 (వుదయం ప్రతినిధి)
గోదావరిఖని ప్రెస్ క్లబ్లో నవంబర్ 1న, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ పెద్దపల్లి జిల్లా సదస్సు జిల్లా నాయకులు ఆడెపు శంకర్ అధ్యక్షతన జరిగింది. సభ ప్రారంభ ఉపన్యాసం సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు నంది రామయ్య
ఈ జిల్లా సదస్సులో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టియుసిఐ) రాష్ట్ర అధ్యక్షులు కె సూర్యం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎల్ పద్మ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రూల్స్ ను రద్దు కోసం కార్మిక వర్గం పోరాడాలని పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్రంలో
కాంట్రాక్టు కార్మికుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉన్నదని దీనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని వారు ఈ సందర్భంగా మాట్లాడారు.
ప్రజా పాలన పేరుతో కాంట్రాక్టు కార్మికుల శ్రమను కేంద్రానికి దోచిపెడుతుందని వారన్నారు 5 సంవత్సరాలకు ఒకసారి వేతన జీవోలు సవరణ చేయాల్సినటువంటి కేంద్ర ప్రభుత్వం



చేయకుండా* కార్మికులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో
కార్మికులకు ఇచ్చే జీతం 14,000 వేల రూపాయలు దాటడం లేదని దీనితో కార్మికుల కుటుంబాలు ఎట్లా పోషించుకుంటారని ప్రశ్నించారు ఒక్కసారి ఎమ్మెల్యే ఎంపీ అయితే ఈ దేశం రాష్ట్రంలో కనీస పెన్షన్ 70 వేల రూపాయలు ప్రభుత్వాలు చెల్లిస్తున్నాయని అన్నారు ఈ దేశానికి సంపద సృష్టిస్తున్న కార్మికులకు మాత్రం పిరికేడు మెతుకులు దొరకడం లేదని దీనికి పాలకవర్గాలు సిగ్గుపడాలని గుర్తు చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా కాంట్రాక్టు కార్మిక సంఘాలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు
సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నందిరామయ్య మాట్లాడుతూ దేశంలో దొంగ చాటుగా 13 కోట్ల ఓట్లను తొలగించి శాశ్వతంగా అధికారంలో ఉండేందుకు మోడీ ప్రభుత్వం ఎలక్షన్ కమిషన్ను అడ్డుపెట్టుకొని కుట్రలు చేస్తున్నది ఈ కుట్రలో భారత దేశ ప్రజలంతా ముక్తకంఠంతో త్రిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు
సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లా ఉద్యమాలకు కేంద్రం అనేక పరిశ్రమలు ఈ జిల్లాలో ఉన్నప్పటికీ ఈ పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులకు మాత్రం శ్రమకు తగ్గ వేతనాలు అందకపోవడం దుర్మార్గం సింగరేణి, ఎన్ టి పి సి, ఆర్ ఎఫ్ సి ఎల్ లాంటి ప్రభుత్వ రంగ సంస్థల్లో కూడా కార్మికుల వెట్టి చాకిరీ కొనసాగుతోంది వెంటనే ఈ ప్రాంతాన్ని బి గ్రేడ్ లోకి తీసుకువచ్చి బి గ్రేడ్ వేతనాలు కార్మికులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు
ఇంకా ఈ సదస్సులో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర నాయకులు జిందం రాంప్రసాద్ జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న, ఈసంపల్లి రాజేందర్, గొల్లపల్లి చంద్రయ్య, మార్త రాములు, కలువల రాయమల్లు, తుల్ల శంకర్, మాటేటి పోషం, ఇనుగాల రాజేశ్వర్, తీగుట్ల రాములు, కోడిపుంజుల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

గిరిజనుల ఆరాధ్య దైవం కుమ్రంభీమ్ పోరాటం స్ఫూర్తిదాయకం

*** గిరిజనుల హక్కుల పరిరక్షణ,జిల్లా అభివృద్ధికి అందరి సమన్వయంతో కృషి**
*** జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

దండేపల్లి నవంబర్ 01 (వుదయం విలేఖరి)
గిరిజనుల హక్కుల పరిరక్షణతో పాటు విద్య, వైద్యం,వ్యవసాయం, సాగునీరు తదితర రంగాల అభివృద్ధికి ప్రభుత్వం,జిల్లా యంత్రాంగం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.ఆదివారం జిల్లాలోని దండేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కుమ్రంభీమ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు, డిసిపి ఎ.భాస్కర్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, ఇన్చార్జి జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సురేష్, అధికారులు,ప్రజా ప్రతినిధులతో కలిసి హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. అటవీ ప్రాంతాలలో రహదారుల నిర్మాణానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, కొన్ని రహదారులకు సంబంధించి సమస్యలు పరిష్కారమయ్యాయని, మిగిలిన ప్రాంతాలలోను నిబంధనల మేరకు పరిష్కారం చూపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అటవీ హక్కులు, రహదారులు, ఇతర సమస్యలపై గ్రామస్తులు సంబంధిత అధికారులకు నేరుగా ప్రతిపాదనలు అందించాలని సూచించారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆదివాసీ కుటుంబాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.



జల్, జంగల్, జమీన్ అనే నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన కుమ్రంభీమ్ త్యాగాలు, పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడి అడవి బిడ్డల హక్కులను కాపాడిన మహనీయుడు అని తెలిపారు. కుమ్రంభీమ్ ఆశయాలను భావితరాలకు తెలియజేస్తూ ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని తెలిపారు. ఆదివాసీ కుటుంబాలకు శాశ్వత ఆదాయ మార్గాలు కల్పించేందుకు అటవీ శాఖ అధికారులతో చర్చించి సుమారు 200 కుటుంబాలకు ఒక్కొక్కరికి రెండు ఎకరాల చొప్పున ఆయిల్‌పామ్ సాగు చేసే అవకాశాలను పరిశీలిస్తున్నామని, సోలార్ పంపు సెట్లు, డ్రిప్ ఇరిగేషన్, మైక్రో ఇరిగేషన్ సౌకర్యాలను కల్పించి పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో మంచిర్యాల వైద్యరంగంలో ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించేందుకు సుమారు 85 కోట్ల రూపాయలతో 4 లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు అనుమతులు మంజూరై, టెండర్లు పూర్తయి, పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని రైతులు 2వ పంట సాగు విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సంవత్సరం 2వ పంటకు సాగునీరు అందించే పరిస్థితి లేదని, పంట వేసి నష్టపోయే బదులు ముందుగానే జాగ్రత్త పడాలని, రైతులు ప్రభుత్వ సూచనలను పాటించాలని తెలిపారు. రైతు భరోసా కింద ఎకరాకు 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, పద్మల్పురి తదితర దేవాలయాలు,జాతర ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అటవీ ప్రాంతాలలోని దేవాలయాల అభివృద్ధి విషయంలో అటవీశాఖ నిబంధనలను గౌరవిస్తూ, భక్తులకు ఇబ్బందులు కలగకుండా, అటవీ సంపదకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.
అనంతరం మండలంలోని గుడిరేవు గ్రామంలో గల పద్మల్ పూరి కాకోబాయి (ఏత్మసార్) దేవస్థానాన్ని సందర్శించి దేవతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.
కుమ్రంభీమ్ విగ్రహ ఆవిష్కరణకు ముందు మండలంలోని గూడెం సమీపంలోని గోదావరి తీర ప్రాంతంలో చేపట్టిన పుష్కర ఘాట్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు,ఆదివాసీ సంఘాల ప్రతినిధులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణంలో


జగిత్యాల వాసులు



జగిత్యాల నవంబర్ 01 (వుదయం ప్రతినిధి)
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణంలో సహ నిర్మాతలుగా జగిత్యాల నివాసులు వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రముఖులు ఉన్నారు తెలంగాణ ఈ చిత్ర దర్శకుడు ఎం సేనాపతి మాట్లాడుతూ తెలంగాణ వీరుల చరిత్రను దొడ్డి కొమరయ్య సినిమా ద్వారా ప్రపంచానికి పరిచయం చేయబోతున్నామన్నారు జగిత్యాల జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ చైర్మన్ చిత్ర సహనిర్మాతలు మానాల కిషన్ సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ లు మాట్లాడుతూ తెలంగాణ వాళ్లు కూడా తెలుగు చిత్ర పరిశ్రమను ఏలే రోజులు రావాలన్నారు తెలంగాణ అమరవీరుల ఆశయాలను సాధించడం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు జగిత్యాల జిల్లాలో దొడ్డి కొమరయ్య సినిమా సహనిర్మాతలు వీరే అడువాల జ్యోతి హరి అశోక్ కుమార్ పుప్పాల హనుమంత్ రెడ్డి పిట్ట ధర్మరాజు వొల్లెం మల్లేశం బల్కం మల్లేష్‌యాదవ్ మరిపెల్లి నారాయణ సింగం భాస్కర్ సింగం పద్మ ఆడేపు జానయ్య పుల్ల మల్లయ్య దయ్యాల మల్లారెడ్డి ఎండి యాకూబ్ భారతపు లింగారెడ్డి జవ్వాజీ శంకర్ బొమ్మెర రాజశేఖర్ జిల్లా గంగాధర్ లు పాల్గొన్నారు

రైతు గర్జనకు తరలివెళ్లిన బిఆర్ఎస్ సర్పంచులు

కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై ఆగ్రహం
నాగిరెడ్డిపేట,వుదయం
ఆదిలాబాద్‌లో ఆదివారం నిర్వహించిన రైతు గర్జన సభకు నాగిరెడ్డిపేట మండలానికి చెందిన బిఆర్ఎస్ సర్పంచులు తరలివెళ్లారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు రైతులకు అండగా నిలిచేందుకు రైతు గర్జన కార్యక్రమంలో పాల్గొన్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. రైతులకు అందాల్సిన రైతుబంధు, రైతుబీమా పథకాల



అమలులో జాప్యం జరుగుతోందని, వ్యవసాయానికి అవసరమైన సమయంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని అన్నారు.రైతుల కష్టాలను పట్టించుకోకుండా ప్రభుత్వం వ్యవహరిస్తోందని, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితి కాలం తెచ్చిన కరువు కాదని, కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువని వారు విమర్శించారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట మండల సర్పంచులు వంశీకృష్ణ గౌడ్, మహేందర్, బాల్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రవాణా సౌకర్యం కోసం బస్సు సర్వీసు పునఃప్రారంభానికి కృషి: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

రామడుగు,నవంబర్01(వుదయంప్రతినిధి)
రామడుగు,మండలంలోనిగోలిరామయ్యపల్లి గ్రామ ప్రజలు, విద్యార్థుల చిరకాల కోరిక ఎట్టకేలకు నెరవేరింది. చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆర్టీసీ అధికారులతో మాట్లాడి గ్రామ ప్రజల రవాణా సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని బస్సు సర్వీసు పునఃప్రారంభానికి కృషి చేశారు.ఆదివారం రోజున గోలిరామయ్యపల్లి గ్రామానికి చేరుకున్న నూతన బస్సు సర్వీసును గ్రామ సర్పంచ్ నునుగొండ అంజలి జెండా ఊపిలాంఛనంగాప్రారంభించారు.బస్సు కరీంనగర్ జిల్లా కేంద్రం నుంచి బయలుదేరి కొక్కెరకుంట, మోతె, గోలిరామయ్యపల్లి, కొరటపల్లి, షానగర్ గ్రామాల మీదుగా రామడుగు మండల కేంద్రానికి చేరుకొని, అక్కడి నుంచి గోపాల్‌రావుపేట గ్రామం వరకు కొనసాగనుంది. గతంలో సరైన బస్సు సౌకర్యం లేక గ్రామ ప్రజలు,ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. బస్సు సర్వీసు పునఃప్రారంభంతో విద్యార్థులు, ఉద్యోగులు, కూలీలు, కరీంనగర్‌కు వివిధ పనుల నిమిత్తం వెళ్లే ప్రజలకు ఎంతోప్రయోజనంచేకూరనుంది సర్పంచ్ నునుగొండఅంజలిమాట్లాడుతూ.. గ్రామ ప్రజల చిరకాల కోరికనుగుర్తించిఆర్టీసీఅధికారులతోమాట్లాడిబస్సు సౌకర్యం పునరుద్ధరణకు కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యంకు గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం గ్రామీణ అభివృద్ధిలో కీలకమని పేర్కొన్నారు.బస్సు సర్వీసు పునఃప్రారంభం కావడంతో గ్రామ ప్రజలు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యంకు, సహకరించిన ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దావా అనంతరెడ్డి, గుమ్మడి మల్లేశం, మొయిజ్ గ్రామ ప్రజలు, యువకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు



33 ఏళ్ల పాటు మచ్చలేని సేవలు..
రెవెన్యూ శాఖ అధికారి అబ్రహం లింకన్‌కు ఘన వీడ్కోలు

వనపర్తి నవంబర్ 1 (వుదయం ప్రతినిధి)

రెవెన్యూ శాఖలో 33 స్వత్సరాల సర్వీసులో ఎలాంటి మచ్చలేకుండా పదవి వీరమణ చేయడం హర్షణీయం అని అదనపు కలెక్టర్ రెవెన్యూ టి. వినోద్ కుమార్ అన్నారు.

ఆర్డీఓ కార్యాలయంలో పరిపాలన అధికారిగా విధులు నిర్వహిస్తూ శనివారం పదవి విరమణ చేసిన కె. అబ్రహం లింకన్ పదవి విరమణ కార్యక్రమం ఆర్డీఓ కార్యాలయ సనావేశ మందిరంలో నిర్వహించగా అదనపు కలెక్టర్, డి ఆర్వో రామ్ రెడ్డి, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అబ్రహం లింకన్ తన బాధ్యతలను చాలా చక్కగా నిర్వర్తించి ప్రజల సమస్యలు పరిష్కరించారని తెలిపారు. అబ్రహం చాలా మృధుస్వభావి, దురుసుగా ప్రవర్తించే స్వభావం కాదని తన వద్దకు వచ్చిన ప్రజలకు ప్రేమ అభిమానంతో పలుకరించి సమస్యలు తీర్చేవారని కొనియాడారు.

రెవెన్యూ అధికారులుh సిబ్బంది, తమ వద్దకు వచ్చే ప్రజల సమస్యలు నిదానంగా విని పరిష్కరించే అలవాటు పెట్టుకోవాలని సూచించారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించాలి : అదనపు కలెక్టర్ చేన్నయ్య

నాగర్ కర్నూల్, నవంబర్ 1 (వుదయం బ్యూరో) :



రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి. చేన్నయ్య వ్యాపారులను ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించి అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ..బియ్యం కొనుగోలు చేసే వినియోగదారులపై అదనపు భారం పడకుండా ప్రభుత్వం గరిష్ఠ ధరలను ఖరారు చేసిందన్నారు. తెలంగాణ పౌర సరఫరాల శాఖ కమిషనర్, రాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘాల ప్రతినిధుల సమావేశంలో ధరలు నిర్ణయించారన్నారు.

ప్రభుత్వ నిర్ణయం ప్రకారం తెలంగాణ బీపిటీ బియ్యం కిలో రూ.66, సోనా బియ్యం కిలో రూ.74, శ్రీరామ్ గోల్డ్ బియ్యం కిలో రూ.79కు మించి విక్రయించరాదని స్పష్టం చేశారు.రైస్ మిల్లర్లు, బ్రేడర్లు, హోల్ సేల్ డిపో నిర్వాహకులు, చిల్లర వ్యాపారులు తప్పనిసరిగా ప్రభుత్వ ధరలు పాటించాలన్నారు. తనిఖీల్లో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాణ్యమైన బియ్యం న్యాయమైన ధరలకు ప్రజలకు అందేలా వ్యాపారులు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

మంత్రి వాకిటి శ్రీహరికి ఘన సత్కారం.
జన్మదిన వేడుకల్లో ఆత్మీయత!



శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వాకిటి నర్సిములు

గద్వాల నవంబర్ 01 (వుదయం బ్యూరో)

రాష్ట్ర మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ జన్మదినం సందర్భంగా రాలంపాడు గ్రామానికి చెందిన వాకిటి నర్సిములు ఆయనను స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. మంత్రి శ్రీహరికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మంత్రి శ్రీహరిని స్వయంగా కలిసి అభినందనలు తెలిపిన ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది.

ఎంబీబీఎస్ లో సీటు సాధించిన వ్యక్తికి ఘన సన్మానం



నారాయణపేట టౌన్ నవంబర్ 1(వుదయం ప్రతినిధి)

నారాయణపేటకు చెందిన సీనియర్ పాత్రికేయులు హుస్సేన్ పాషా కుమారుడు మహమ్మద్ నగారిష్ ఈ ఏడాది నీట్ పరీక్షలో విశేష ప్రతిభ కనబరిచి ఎంబీబీఎస్‌లో ఉచిత సీటు సాధించిన సందర్భంగా నారాయణపేటకు చెందిన ఉర్దూ, తెలుగు పాత్రికేయులు ఆయనను ఆదివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మహమ్మద్ నగారిష్‌తో పాటు ఆయన తండ్రి హుస్సేన్ పాషాను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యారంగంలో ఇదే విధంగా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ, వైద్య రంగంలో మరింత ఉన్నతమైన స్పెషలైజేషన్ సాధించి, తోటి ప్రజలకు వైద్య సేవలందించాలని పాత్రికేయులు ఆకాంక్షించారు.

ఎన్ హెచ్ ఎం లపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై
ఎంపీ అరుణ మండిపాటు

నారాయణపేట నవంబర్ 1(వుదయం ప్రతినిధి)

నారాయణపేట జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ ఉద్యోగుల నిరవధిక సమ్మె లో ఆదివారం పాల్గొని పాలమూరు ఎంపీ డీకే అరుణ మద్దతు ప్రకటించా రు.ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా 20 రోజులుగా కాంట్రాక్ట్ ఉద్యోగులు నిరవ ధిక సమ్మె కొనసాగిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల మండిపడ్డారు. కాంగ్రెస్ మేనిఫెస్టో లో ఎన్ ఎచ్ ఎం కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇప్పటికీ నిలబెట్టుకోలేదనీ విమర్శించారు. ఇప్పటికైన సీఎం సానుకూలంగా స్పందించి, ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలనీ డిమాండ్ చేశారు.7 రాష్ట్రాల్లో కాంట్రాక్ట్ ఉద్యోగులను, రెగ్యులరైజ్ చేశారనీ తెలిపారు.కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన అన్ని డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలన్నారు.ఉద్యోగులు ప్రజారోగ్యం కాపాడేందుకు అనేక సేవలు అందిస్తున్నా రనీ అన్నారు. ప్రసూతి మరణాల రేటు 25 శాతం నుంచి 19శాతానికి తగ్గించారనీ,నవజాత శిశువుల మరణాల రేటు 15 శాతం నుంచి 5 శాతానికి గణనీయంగా తగ్గించారనీ కొనియాడారు. ఉద్యోగులు కృషితో 70 శాతం కాన్పులు హాస్పిటల్ లోజరుగుతున్నాయన్నారు. టీబీ ముక్త్ భారత్ లో ప్రజలకు అవగాహన కల్పిం చి, టీబీ నివారణ కోసం పని చేస్తున్నారనీ,అయినా ఉద్యోగులకు ప్రసూతి సెలవుల ఇవ్వడం లేదన్నా రు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు జీతాలు సమయానికి ఇవ్వ డం లేదనీ విమర్శించారు. వారికి బిజెపి అండగా ఉంటుందని స్పష్టం చేశారు.



ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్ పాండు రెడ్డి, పగడాకుల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

సాగులో సవాళ్లను జయించి..
ఆయిల్ పామ్‌తో లాభాల బాటలో దేవరకద్ర రైతు

మహబూబ్‌నగర్

తీవ్రమైన ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు ఒక్కోసారి రైతన్నలకు తీవ్ర నిరాశను మిగులుస్తుంటాయి. అయితే ప్రకృతిని నమ్ముకుని నిరుత్సాహపడకుండా, సరైన శాస్త్రీయ పద్ధతులు, అధునాతన నీటి యాజమాన్య ప్రణాళికలు అవలంబిస్తే ఏ కష్టకాలంలోనైనా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చవచ్చని మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం జీనుగురాల గ్రామానికి చెందిన ఆదర్శ రైతు గొల్ల శ్రీనివాసులు చేతల్లో నిరూపించారు.

సెప్టెంబర్ 2022లో 4 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టిన శ్రీనివాసులు, తొలి నుంచీ తోటను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నారు. అయితే 2026 జూన్ నుండి జిల్లాలో వర్షాలు లేక తీవ్రమైన ఎల్‌నినో పరిస్థితులు, వడగాల్పులు ఏర్పడడంతో తోటల సాగు పెద్ద సవాలుగా మారింది. ఈ క్లిష్ట సమయంలో ఆయన ఆందోళన చెందకుండా తక్షణ నీటి యాజమాన్య ప్రణాళికను అమలులోకి తెచ్చారు. తన పొలంలో ప్రత్యేకంగా ఒక ఫారంపాండ్ (వ్యవసాయ గుంట) తవ్వించి, దానికి రెండు బోర్వెల్స్‌ను అనుసంధానించారు. భూగర్భ జలాలను ఆ ఫారంపాండ్‌లో నిల్వ చేసుకుని, డ్రిప్ ఇరిగేషన్ (బిందు సేద్యం) ద్వారా క్రమం తప్పకుండా ప్రతి మొక్కకూ నీటిని అందించారు. అంతేకాకుండా, బిందు సేద్యం ద్వారానూ ఫర్టిగేషన్ (ఎరువుల యాజమాన్యం) పద్ధతిని పాటించడం వల్ల ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పటికీ మొక్కలకు ఎలాంటి తేమ లోపం రాలేదని, తోట పచ్చదనంతో కళకళలాడిందని ఆయన తెలిపారు.



ఈ పట్టుదల, సమర్థవంతమైన నిర్వహణ ఫలితంగా గత ఏడాది కాలం (జులై 2025) నుండి ఈ తోట ద్వారా క్రమంగా ఆయిల్ పామ్ గెలల దిగుబడి రావడం ప్రారంభమైంది. ఈ నాలుగు ఎకరాల సాగు కోసం మొత్తం రూ. 2.5 లక్షల పెట్టుబడి పెట్టగా, ఏకంగా 24 మెట్రిక్ టన్నుల తాజా ఆయిల్ పామ్ గెలల (FFB) దిగుబడి సాధించారు. టన్నుకు సగటున రూ. 18,000 మార్కెట్ ధర లభించడంతో రూ. 5.25 లక్షల స్థూల రాబడి వచ్చిందని, అన్ని ఖర్చులు పోను నికరంగా రూ. 2.75 లక్షల లాభం ఆర్జించినట్లు శ్రీనివాసులు ఆనందం వ్యక్తం చేశారు. కష్టకాలంలోనూ లభించిన వనరులను సద్వినియోగం చేసుకుని, ఆధునిక పద్ధతులతో ఆయిల్ పామ్ సాగులో మంచి లాభాలు గడిస్తున్న గొల్ల శ్రీనివాసులు నేడు తోటి రైతులందరికీ నిజమైన ఆదర్శప్రాయంగా నిలిచారు.

చిన్నంబావి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలి



బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేతపాగ సుధాకర్

చిన్నంబావి మండలం 01 వుదయం రిపోర్టర్

చిన్నంబావి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి, పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్ట పోయిన రైతులను గుర్తించి ఎకరాకు రూ.20 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని చిన్నంబావి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేతపాగ సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిన్నంబావి మండలాన్ని సైతం కరువు మండలాల జాబితాలో చేర్చకపోవడం రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. పంటలు చేతికందక రైతులు తీవ్ర ఆవేదనలో ఉంటే, ప్రభుత్వం కరువు పరిస్థితులను గుర్తించి సహాయక చర్యలు చేపట్టకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. మండలంలోని రైతులు పంటలు ఎండిపోయి తీవ్ర నష్టాల్లో కూరుకుపోతుంటే, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవాలని, చిన్నంబావి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి ప్రతి రైతుకు ప్రతి ఎకరాకు పరిహారం అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి రైతుల కన్నీళ్లు కనిపించడం లేదా వారి కష్టాలు పట్టించుకునే బాధ్యత లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే చిన్నంబావి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చి సాగునీరు కూడా తక్షణమే పంట పొలాలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముందస్తు చర్యగా ప్రభుత్వం రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా 24 గంటల కరెంటు ఇస్తూ సాగునీరు అందుబాటులోకి తెచ్చి ఉంటే నేడు రైతులు ఇంత పెద్ద మొత్తం నష్టపోయి ఉండేది కాదు అని సందర్భంగా అన్నారు.ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక లేకుండా సాగునీరుకు కరెంటు కు సక్రమంగా అందుబాటులోకి తీసుకురాలేక రైతులను నానా ఇబ్బందులు గురి చేస్తున్నారని రైతులకు ఈ కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చింది అని చిన్నంబావి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేతపాగ సుధాకర్ ఈ ప్రభుత్వాన్ని తీవ్రస్థాయిలో విమర్శించారు.

ప్రాణాలు కాపాడిన చేతులకు..
భద్రత కరువు కార్లు శుభ్రం చేస్తూ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల వినూత్న నిరసన

నాగర్ కర్నూల్, నవంబర్ 1 (వుదయం బ్యూరో) :

కరోనా మహమ్మారి విజృంభించిన వేళ ప్రాణాలను లెక్కచేయకుండా వైద్య సేవలందించిన ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు నేడు ఉద్యోగ భద్రత కరువైంది. నాడు ప్రజల ప్రాణాలు కాపాడిన వారే నేడు తమ కుటుంబాల భవిష్యత్తు కోసం రోడ్డెక్కారు.ఎన్‌హెచ్‌ఎం జేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 20వ రోజుకు చేరుకుంది. తమ నిరసనను వినూత్న రీతిలో వ్యక్తం చేస్తూ జిల్లా కేంద్రంలో కార్లు శుభ్రం చేస్తూ నిరసన తెలిపారు.

కోవిడ్ సేవలకు గుర్తింపు ఏదీ?

కరోనా సమయంలో కుటుంబాలకు దూరంగా ఉంటూ



ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించామని జేఏసీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి దామగట్ల కుమార్ తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలులో కీలకంగా పనిచేసిన తమకు నేటికీ ఉద్యోగ భద్రత లేకపోవడం విచారకరమన్నారు.

78 కేడర్ల క్రమబద్ధీకరణే లక్ష్యం

ఎన్‌హెచ్‌ఎం పరిధిలోని 78 కేడర్ల ఉద్యోగులను క్రమబద్ధీకరించడమే తమ ప్రధాన డిమాండ్ అని స్పష్టం చేశారు. ఏళ్లుగా ప్రజారోగ్య వ్యవస్థకు సేవలందిస్తున్న వారికి శాశ్వత ఉద్యోగ భద్రత, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు.

ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తక్షణమే స్పందించి చర్చలకు ఆహ్వానించాలని విజ్ఞప్తి చేశారు. అదనపు ప్రయోజనాలు కోరడం లేదని, సేవలకు గుర్తింపు, ఉద్యోగ భద్రత, కుటుంబాల భవిష్యత్తుకు భరోసా మాత్రమే కోరుతున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గౌస్ పాషా, హైమవతి, శ్రీనివాసులు, డాక్టర్ సంధ్య, డాక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మెదక్ జిల్లాలో నెల రోజుల పాటు పోలీస్ యాక్ట్ అమలు

ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలకు ముందస్తు పోలీస్ అనుమతి తప్పనిసరి

మెదక్,నవంబర్ 02 (చిలిపిచెడ్ వుదయం ప్రతినిధి):

జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా నవంబర్ 1 నుంచి 30వ తేదీ వరకు నెల రోజుల పాటు పోలీస్ యాక్ట్-1861లోని సెక్షన్ 30, 30(ఎ) అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు.ఈ నేపథ్యంలో పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చర్యలకు పాల్పడినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

వుదయం ప్రతినిధి నిజాంపేట

మండల కేంద్రంలోని స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అదివారం మెదక్ డైనమిక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు 29వ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి నేనున్నానంటూ భరోసానిచ్చే యంగ్ అండ్ డైనమిక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అష్ట ఆయురారోగ్యాలతో ఉంటూ మెదక్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడపాలని రేణుక ఎల్లమ్మ అమ్మవారిని కోరుతూ రానున్న రోజుల్లో మంత్రి పదవిని అపరోదించాలన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, పట్టణ అధ్యక్షులు కొమ్మట బాబు, మాజీ మండల అధ్యక్షుడు లింగం గౌడ్,పంజా మహేందర్,ముత్యాల మధుసూదన్ రెడ్డి,ఉప సర్పంచ్ మహేందర్, చింతల స్వామి,గరుగుల శ్రీనివాస్, రాజి రెడ్డి,మహేష్,నాగరాజు,మధు, నర్సింలు, మద్దికుంట శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





ఆటో డ్రైవర్ ఆత్మహత్య

వుదయం ప్రతినిధి నిజాంపేట

పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన శ్రీ షాదుల్ S/o నసర్, వయస్సు 50 సంవత్సరాలు, ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గత కొన్ని రోజులుగా మద్యానికి అలవాటు పడటంతో కుటుంబ సభ్యులతో తరచుగా చిన్నపాటి గొడవలు జరుగుతున్నాయి. తేదీ 31.10.2026 రాత్రి సుమారు 22:30 గంటలకు షాదుల్ మద్యం సేవించి ఇంటికి వచ్చి కుటుంబ విషయమై తన భార్యతో చిన్నపాటి గొడవ పడ్డాడు. అనంతరం తేదీ 01.11.2026 ఉదయం సుమారు 06:30 గంటలకు కుటుంబ సభ్యులు పరిశీలించగా, ఇంటి పైభాగంలోని పిల్లర్‌కు అమర్చిన ఇనుప రాడ్‌కు చున్నీతో ఉరి వేసుకుని మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు. మద్యపాన వ్యసనం మరియు కుటుంబ సంబంధిత మనస్తాపం కారణంగానే షాదుల్ ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుని చిన్న కుమారుడు శ్రీ ఎం.డి. సమీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నిజాంపేట ఎస్.ఐ. రాజేష్ తెలిపారు.



నెల రోజుల్లో 20,451 మంది విద్యార్థులకు అల్పాహారం

- **త్వరలో 29,183మందికి విస్తరించనున్న.మెదక్. కిచెన్ సేవలు**
- **విద్యార్థుల హాజరు పెరిగింది.. డ్రాపౌట్ రేటు తగ్గింది**
- **నాణ్యమైన అల్పాహారంపై తల్లిదండ్రుల ప్రశంసలు**

మెదక్, నవంబర్ 02: (వుదయం చిలిపిచెడ్ ప్రతినిధి):

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకంలో భాగంగా మెదక్ జిల్లాలోని ఐదు మండలాల్లో 238 ప్రభుత్వ పాఠశాలలు, ఐదు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 20,451 మంది విద్యార్థులకు నెల రోజులుగా అల్పాహారం అందిస్తున్నారు. హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా ఆధ్వర్యంలోని సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ఈ సేవలను నిర్వహిస్తోంది. త్వరలో ఈ సేవలను జిల్లాలోని మొత్తం 11 మండలాలకు విస్తరించి, 395 ప్రభుత్వ పాఠశాలలు, 10 జూనియర్ కళాశాలల్లోని 29,183 మంది విద్యార్థులకు అందించనున్నారు. అల్పాహారం వల్ల విద్యార్థుల హాజరు పెరిగి, గైర్హాజరు, డ్రాపౌట్ రేటు తగ్గుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నాణ్యమైన ఆహారం అందించడంపై తల్లిదండ్రులు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు.నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ సహకారంతో రూపొందించిన మెనూలో ఇడ్లీ-సాంబార్, పూరి-ఆలూ కుర్మా, దోశ-చట్నీ, ఉప్మా, మిల్లెట్ ఇడ్లీ వంటి వంటకాలు ఉన్నాయి. రోజు విడిచి రోజు వేడి పాలు కూడా అందిస్తున్నారు.మెదక్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కిచెన్‌ను సెప్టెంబర్ 26న మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం విద్యార్థుల ఆరోగ్యం, ఏకాగ్రత, హాజరును మెరుగుపరుస్తోందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు.

కానుకుంటలో బీజేపీలోకి యువత చేరికలు



గుమ్మడిదల, నవంబర్ 1 (వుదయం):

కానుకుంట గ్రామంలో బీజేపీ బలోపేతం దిశగా పలువురు యువకులు పార్టీలో చేరారు. జిల్లా కౌన్సిల్ సభ్యుడు పలుగు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సమీక్షలో ఈ చేరికలు జరిగాయి.జంగిటిరత్నం, పెద్దోళ్ల నాగరాజు, బోయిని నరేందర్, జుర్రు లక్ష్మణ్, జుర్రు మణికంఠ, సయ్యద్ జావీద్, బోయిని సురేందర్, దాచారం రాజు, రావుల రాము, నల్తూరు కుమార్ తదితరులు బీజేపీ కండువాలు కప్పుకుని పార్టీలో చేరారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు యువకులు తెలిపారు. గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండల ప్రధాన కార్యదర్శి సోమ్మోళ్ల యాదగిరి, బూత్ అధ్యక్షుడు తోటపల్లి సాయిరాం రెడ్డి, సలహాదారు జుర్రు కుమార్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్నివంగ రాజేశ్వర్ రెడ్డి పరామర్శ



- **రూ.5 ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేత**

వుదయం, సిద్దిపేట ప్రతినిధి

సిద్దిపేట పట్టణంలోని 10వ వార్డు (సుభాష్‌నగర్)కు చెందిన తుమ్మ దిలీప్ ఇటీవల మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న పంగ రాజేశ్వర్ రెడ్డి ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా రూ.5,000 అందజేశారు. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ, వారికి మనోధైర్యం కల్పించారు.

ఢిల్లీలో రాహుల్ సభ..
సంగారెడ్డిలో లైవ్ ప్రసారం



- **అంబేద్కర్ చౌక్‌లో ఎల్ఈడీ స్క్రీన్ల ఏర్పాటు**

సంగారెడ్డి వుదయం :

ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్న సభను సంగారెడ్డిలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఎమ్మెల్యే జగ్గారెడ్డి ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి ప్రత్యేకంగా ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా సభను ప్రత్యక్ష ప్రసారం చూసేందుకు ఏర్పాట్లు చేయించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఢిల్లీలో జరుగుతున్న సభను వీక్షించారు. మరోవైపు సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ శ్రేణులతో పాటు నిర్మలా జగ్గారెడ్డి ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరిగిన సభకు నేరుగా హాజరయ్యారు.

బీఆర్ఏఓయూతో ఉన్నత విద్యకు విస్తృత అవకాశాలు

- ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అనుగుణంగా నూతన కోర్సులు
- ఆదివారం తరగతులకు విద్యార్థులు తప్పనిసరిగా హాజరుకావాలి
- డాక్టర్ బి. ధర్మ నాయక్
- కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ బొజ్జ అనిల్‌కుమార్

నల్గొండ జిల్లా నవంబర్ 1 వుదయం ప్రతినిధి



నల్లగొండ పట్టణ కేంద్రంలో దూరవిద్య ద్వారా ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వారికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విస్తృత అవకాశాలను కల్పిస్తోందని యూనివర్సిటీ ఎడ్యుకేషన్ ఎక్స్‌టెన్షన్ సెంటర్ నోడల్ అధికారి డాక్టర్ బి. ధర్మ నాయక్ తెలిపారు. ప్రస్తుత ఉద్యోగ, ఉపాధి రంగాల అవసరాలకు అనుగుణంగా నూతన కోర్సులను ప్రవేశపెడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం నల్లగొండ ప్రాంతీయ సమన్వయ కేంద్రంలో నూతనంగా ప్రవేశాలు పొందిన విద్యార్థులకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రాంతీయ సమన్వయ కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ బొజ్జ అనిల్‌కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. వర్సిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి బాధ్యతలు స్వీకరించిన అనంతరం దూరవిద్యా విధానంలో అనేక మార్పులు, సంస్కరణలు తీసుకొచ్చారని ధర్మ నాయక్ వివరించారు. బోధనా విధానాన్ని మెరుగుపరచడంతోపాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో యూనివర్సిటీ ప్రవేశాలకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. దూరవిద్యలో చేరిన విద్యార్థులు ప్రతి ఆదివారం నిర్వహించే బోధనా తరగతులకు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. అధ్యాపకుల సలహాలు, సూచనలు పాటిస్తూ పాఠ్యాంశాలను క్రమం తప్పకుండా అభ్యసించాలని కోరారు. తరగతులకు హాజరై సందేహాలను నివృత్తి చేసుకుంటే పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందన్నారు. దూరవిద్యను కేవలం పట్టాలు పొందే మార్గంగా కాకుండా వ్యక్తిగత నైపుణ్యాలను పెంపొందించుకుని ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకునే వేదికగా మలచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ భూక్యా వీరన్న, కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, మహేశ్వరి, పద్మ, హరిత, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

- పట్టభద్రుల ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వండి
- ఆకునూరు లక్ష్మయ్య పదవీ విరమణ సభలో దేవీప్రసాద్, కంచర్ల పిలుపు

నల్గొండ జిల్లా నవంబర్ 1 వుదయం ప్రతినిధి

నల్లగొండ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఉద్యోగుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వానికి పట్టభద్రుల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, టీఎన్జీవో మాజీ అధ్యక్షుడు గుండవరపు దేవీప్రసాద్, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. భూగర్భ జల వనరుల శాఖలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఆకునూరు లక్ష్మయ్యకు నిర్వహించిన సన్మాన సభలో వారు మాట్లాడారు.

కేసీఆర్ హయాంలోనే ఉద్యోగులకు మేలు

దేవీప్రసాద్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో టీఎన్జీవోలు కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు 43 శాతం ఫిట్‌మెంట్ కల్పించడంతోపాటు ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేశారని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యోగులపై కక్షసాధింపు చర్యలు కొనసాగుతున్నాయని, ఇప్పటివరకు 180 మంది ఉద్యోగులను సస్పెండ్ చేశారని ఆరోపించారు. ఉద్యోగులకు రావాల్సిన ప్రయోజనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టభద్రుల ఎన్నికల్లో ఉద్యోగులు, పట్టభద్రులు బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. లక్ష్మయ్య శాఖాపరంగా విశేష సేవలందించారని, పదవీ విరమణ అనంతరం కూడా ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.

బీఆర్ఎస్‌లోకి ఆహ్వానం

కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఆకునూరు లక్ష్మయ్య భూగర్భ జల వనరుల శాఖలో వివిధ బాధ్యతలను సమర్థంగా నిర్వహించి మంచి గుర్తింపు పొందారని కొనియాడారు. వాస్తవానికి పదవీ విరమణ సభ టీఎన్జీవో భవనంలో నిర్వహించాల్సి ఉండగా, రాజకీయ కారణాలతో కొంతమంది సంఘ నాయకులు అడ్డుకోవడం బాధాకరమన్నారు. లక్ష్మయ్యను బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని, పార్టీలో సముచిత స్థానం కల్పించి గౌరవిస్తామని తెలిపారు. ఆయన పానగల్లుకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు రాజకీయంగా కూడా ముందుకు రావాలని కోరారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు సంతోషంగా ఉన్నారని, ప్రస్తుత ప్రభుత్వంలో ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావడం లేదని విమర్శించారు. ఉద్యోగులు వాస్తవ పరిస్థితులను గమనించి బీఆర్ఎస్‌కు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, కంచనపల్లి రవీందర్‌రావు, కొండూరు సత్యనారాయణ, కార్పొరేటర్లు కొండూరు దీపిక, ప్రవీణ్‌రెడ్డి, బాణావత్ దీప్లా, రావుల శ్రీనివాస్‌రెడ్డి, జమాల్ ఖాద్రి, పెరిక కరణ్, జయరాజ్, యాట జయప్రదరెడ్డి, జిల్లా టీఎన్జీవో మాజీ అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, పలువురు టీఎన్జీవో నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



మునుగోడులో 18వ ఉచిత కంటి వైద్య శిబిరం జయప్రదం



ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సుశీలమ్మ ఫౌండేషన్ చైర్‌పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి

మునుగోడు, నవంబర్ 1 (వుదయం):

చూపు అనేది ప్రతి ఒక్కరికీ చాలా ముఖ్యమని, నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరూ కంటి సమస్యలతో బాధపడకుండా వారికి మెరుగైన ఉచిత కంటి వైద్యం అందించడమే తమ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్‌పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి స్పష్టం చేశారు. మునుగోడు నియోజకవర్గంలో 18వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మునుగోడు కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఫీనిక్స్ ఫౌండేషన్, శంకరా కంటి ఆసుపత్రి (హైదరాబాద్) సహకారంతో నిర్వహించిన ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆయన సతీమణి లక్ష్మితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం తన మాతృమూర్తి దివంగత కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. "మీ బాధ్యత నాదే, ధైర్యంగా వెళ్లి కళ్లు చూపించుకుని రండి" అంటూ శిబిరానికి వచ్చిన వృద్ధులకు కొండంత భరోసానిచ్చారు. మొత్తం 4 ప్రత్యేక కౌంటర్లలో కళ్లను పరీక్షించుకుంటున్న వృద్ధులను, మహిళలను దంపతులిద్దరూ ఆత్మీయంగా పలకరిస్తూ శిబిరం జరుగుతున్న తీరును దగ్గరుండి పరిశీలించారు. ఆపరేషన్లకు ఎంపికైన అవ్వాతాతలకు "నేనున్నానని" ధైర్యాన్ని అందించారు. వైద్య శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ భోజన సదుపాయం కల్పించి, అందరూ భోజనం చేశారా లేదా అని స్వయంగా ఆరా తీశారు. ఈ 18వ విడత కంటి వైద్య శిబిరంలో మొత్తం 623 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 228 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. ఎంపికైన వారిలో 109 మందిని తక్షణమే మెరుగైన ఆపరేషన్ల కోసం హైదరాబాద్‌లోని శంకరా కంటి ఆసుపత్రికి ప్రత్యేక వాహనాల్లో పంపించారు. నియోజకవర్గంలో చూపు మందగించిన ముసలమ్మలకు, వృద్ధులకు నిర్విరామంగా సేవలు అందిస్తున్న కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఇప్పటి వరకు 18 విడతల్లో 14,053 మందికి కంటి పరీక్షలు పూర్తి చేసి, 3,087 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు విజయవంతంగా చేయించడమే కాకుండా 6,075 మందికి ఉచితంగా కళ్లజోళ్లను పంపిణీ చేసింది. ఫౌండేషన్ సాగిస్తున్న ఈ నిర్విరామ ఉచిత వైద్య సేవ పట్ల నియోజకవర్గ ప్రజలు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ,సర్పంచులు ,అభిమానులు పాల్గొన్నారు.



అనారోగ్య బాధితుడికి అండగా 'అంబేద్కర్ యువజన సంఘం'

రూ.20,500 ఆర్థిక సాయం అందజేత

మునుగోడు,నవంబర్ 1 (వుదయం):

తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రిపాలై తీవ్ర ఇబ్బందులు పడుతున్న నడిపెల్లి శ్రీనివాస్ కుటుంబానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం, జాతీయ మాల మహానాడు నాయకులు ఆపన్న హస్తం అందించారు. బాధితుడి వైద్య ఖర్చుల నిమిత్తం సేకరించిన రూ.20,500 ఆర్థిక సాయాన్ని మంగళవారం ఆయన తల్లి ముత్తమ్మకు నేరుగా అందజేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతుండటంతో మానవతా దృక్పథంతో స్పందించి ఈ సాయం అందించినట్లు తెలిపారు. బాధితుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, నిరుపేదల కష్టాల్లో పాలుపంచుకోవడమే తమ సంఘం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. యువజన సంఘాలు, నాయకులు చూపిన ఈ ఉదారతపై గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోలి చెన్నకేశవులు, బొల్లు సైదులు, పెరుమాండ్ల ప్రణయ్ కుమార్, చలిచీమల యాదగిరి, ముచ్చపోతుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చర్ల మండల ఏటీఏ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



చర్ల, నవంబర్ 1: (వుదయం ప్రతినిధి)

ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ (ఏటీఏ) చర్ల మండల నూతన కమిటీని ఆదివారం ఉంజుపల్లి ఏహెచ్ఎస్ పాఠశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏటీఏ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి నానమాద్రి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నానమాద్రి సత్యనారాయణ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జీవో నంబర్ 3 స్థానంలో ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.

ఈ సమావేశంలో పలు ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని తక్షణమే అమలు చేయాలని, మిగిలిన నాలుగు డీఏలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న భాషా పండితులు గ్రేడ్-2, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను అప్‌గ్రేడ్ చేసి పదోన్నతులు కల్పించాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని కోరారు. కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలల్లో రెగ్యులర్ పోస్టులను మంజూరు చేయడంతో పాటు, ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న పీజీహెచ్ పదోన్నతుల షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉపాధ్యాయులందరూ ఐక్యంగా పనిచేస్తూ సంఘ బలోపేతానికి కృషి చేయాలని, నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని నానమాద్రి సత్యనారాయణ పిలుపునిచ్చారు.

నూతన కమిటీ వివరాలు:

మండల అధ్యక్షులుగా శ్యామల రామారావు, ప్రధాన కార్యదర్శిగా సోయం శేషు, ఉపాధ్యక్షులుగా దేశ ధనలక్ష్మి, కోర్స హైమావతి, గౌరవ సలహాదారుగా తుర్రం సావిత్రి, సలహాదారుగా పోడియం రామకృష్ణ, కోశాధికారిగా మెండి రాజకుమార్ ఎన్నికయ్యారు.

ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కే. రాజబాబు, కారం సురేష్, సంయుక్త కార్యదర్శులుగా ఎస్. శ్యాంకుమార్, తునికి పాండురాజు, మహిళా కార్యదర్శులుగా ఎం. సుజాత, ఎం. వరలక్ష్మి, పి. సుగుణ, టి. లక్ష్మి, ఎం. జయమ్మ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కనితి మురళీ మోహన్, కాక సత్యనారాయణ, వల్లే వెంకట్రావు, తాటి శ్రీనివాసరావు, టి. శ్రీనివాసరావు, పి. రాజు శంకర్, ఎం. రాజుగ, ఎం. అశోక్, కె. నవీన్, ఎస్. దుర్గాభవాని, జి. బాలసత్య తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఏటీఏ రాష్ట్ర కార్యదర్శి బెండబోయిన సత్యనారాయణ, జిల్లా సంయుక్త కార్యదర్శి కోర్స చిట్టిబాబు, జిల్లా కార్యదర్శి తోకల లక్ష్మీపతి, భద్రాచలం మండల బాధ్యులు పూనెం వెంకటరమణ పాల్గొన్నారు.

ఎంపీ వద్దిరాజు నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల ధర్నా శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతు

ఖమ్మం ఉదయం బ్యూరో నవంబర్ 1



తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌ఎచ్ఎం) ఉద్యోగులకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ప్రజల ఆరోగ్యాల పరిరక్షణకు క్షేత్రస్థాయిలో పని చేస్తున్న డాక్టర్లు, ఎఎన్ఎంలు, నర్సులు 20 రోజులుగా సమ్మె చేస్తుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కనీసం స్పందించకుండా మొద్దు నిద్ర పోతున్నారన్నారు. కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ పద్ధతుల్లో చాలా ఏండ్లుగా పని చేస్తున్న తమ సర్వీసును క్రమబద్ధీకరించాలని,సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్న తదితర డిమాండ్లతో జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు ఈనెల 13వతేదీ నుంచి ఆందోళన బాటపట్టారు.ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ వద్ద వారి ఆందోళన శిబిరాన్ని ఎంపీ రవిచంద్ర ఆదివారం సందర్శించి సంఘీభావం తెలిపారు,సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మంగళవారం ఖమ్మంలో ఎంపీ రవిచంద్రను కలిసి వినతిపత్రం అందజేశారు.ఉద్యోగులు మంగళవారం ఖమ్మంలో తనను కలిసినప్పుడు వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు ఫోన్ చేసి న్యాయమైన వీరి డిమాండ్లను పరిష్కరించాల్సిందిగా కోరడం జరిగిందన్నారు.

ఈ మిషన్ లోని ఉద్యోగులలో ఎక్కువ మంది మహిళలే పని చేస్తున్నారని, రెగ్యులర్ వారి మాదిరిగానే తమకు కూడా జీతంతో కూడిన 8నెలల ప్రసూతి సెలవులు కోరడం న్యాయబద్ధమైనదేనన్నారు.ఈ జాతీయ మిషన్ లో 60 శాతం వాటా కేంద్ర ప్రభుత్వానిది కాగా,40% రాష్ట్రానిదని, వీరికి ఆరోగ్య బీమా కల్పించకపోవడం,ఇఎచ్ఎస్ కార్డులు మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఇంక్రిమెంట్లను,8 శాతం లాయాలిటీ బోనస్ తదితర ప్రయోజనాలను కూడా కాంగ్రెస్ సర్కార్ చెల్లించకపోవడం విచారకరమన్నారు.కాంగ్రెస్,బీజేపీలు రెండు కూడా ఢిల్లీ పార్టీలేనని,ఆ నాయకుల తెలంగాణ ప్రయోజనాల గురించి పట్టించుకోరని,మట్టి పనికి కూడా ఇంటి మనుషులే ఉండాలని కేసీఆర్ అంటుంటారని,అది అక్షరాల నిజమన్నారు.కరోనా మహమ్మారి ప్రబలిన సమయంలో ఈ మిషన్ ఉద్యోగులు విశేష సేవలందించి ఎంతోమంది ప్రాణాలు కాపాడారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్పగా ప్రకటించడమే తప్ప ఏ మాత్రం కూడా ఆచరణలో చూపడం లేదనడానికి,వీరు ఎదుర్కొంటున్న సమస్యలే నిదర్శనమన్నారు.మహిళల ఓట్లు అడిగే కనీస హక్కు రేవంత్ రెడ్డికి లేదన్నారు.హెల్త్ మిషన్ లో పని చేస్తున్న ఈ ఉద్యోగులకు హెల్త్ ఇన్సూరెన్స్,కార్డులు, ఆరోగ్య భద్రత లేకపోవడం విచారకరమన్నారు.పంతాలు,పట్టింపులకు పోకుండా మానవీయ కోణంలో సానుకూలంగా స్పందించి ఈ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిందిగా రేవంత్ రెడ్డి, రాజనర్సింహలను ఎంపీ రవిచంద్ర కోరారు.లేనిపక్షంలో కేటీఆర్,హరీష్ రావుల తో సంప్రదించి వారి సలహా సూచనల మేరకు తాను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జే.పీ.నడ్డాను కలిసి ఎన్‌ఎచ్ఎం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల గురించి వివరించి పరిష్కరిస్తానని ఎంపీ వద్దిరాజు భరోసానిచ్చారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కోహెన్స్ (సువెన్) ఫార్మా ఫ్యాక్టరీని మూసివేయాలి

- మృతుడి కుటుంబానికి రూ. 5 కోట్ల నష్టపరిహారం ఇవ్వాలి
- సిపిఐ, సిపిఐ(ఎం ఎల్) మాస్ లైన్ డిమాండ్

సూర్యాపేట, నవంబర్ 01: వుదయం ప్రతినిధి



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జనావాసాల మధ్య ఎలాంటి రక్షణ చర్యలు లేకుండా నడుస్తున్న కోహెన్స్ (సువెన్) ఫార్మా ఫ్యాక్టరీని శాశ్వతంగా మూసివేయాలని లేదా జనావాసాలకు దూరంగా తరలించాలని సిపిఐ, సిపిఐ(ఎం ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శులు కామ్రేడ్ బెజవాడ వెంకటేశ్వర్లు, కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీలో రియాక్టర్ పేలి ఒక కార్మికుడు మృతి చెందిన నేపథ్యంలో శుక్రవారం ఫ్యాక్టరీ గేటు ముందు రెండు పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కోహెన్స్ ఫ్యాక్టరీ నాసిరకం మెటీరియల్ తో ఉత్పత్తి కొనసాగిస్తోందని, దీని వల్ల రియాక్టర్లు, బాయిలర్లు పేలి కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస రక్షణ చర్యలు లేకుండా యాజమాన్యం లాభార్జనే ధ్యేయంగా పనిచేస్తోందని విమర్శించారు. ఫ్యాక్టరీ వెదజల్లుతున్న కాలుష్యం వల్ల చుట్టుపక్కల పేద ప్రజలు ఊపిరితిత్తులు, శ్వాసకోశ, కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారని, భూమి, నీరు, గాలి కాలుష్యం వల్ల జీవనం ప్రశ్నార్థకంగా మారిందని తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యాజమాన్యాన్ని అరెస్టు చేయాలని, మృతి చెందిన కార్మికుని కుటుంబానికి రూ. 5 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర అఖిల్ కుమార్, తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు మారసాని చంద్రకళ, 6వ వార్డు కౌన్సిలర్ సునీల్ రెడ్డి, సక్రూ నాయక్, శివరామ్, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండలో న్యూ మణికంఠ పెయింట్స్ ప్రారంభం

- ఒకే చోట అన్ని రకాల పెయింట్స్ అందుబాటులో
- ఇళ్లు, అపార్ట్‌మెంట్లకు నాణ్యమైన పెయింటింగ్ సేవలు
- ప్రొఫెటర్ నర్ర నాగరాజు, లక్ష్మి

నల్గొండ జిల్లా నవంబర్ 1 వుదయం ప్రతినిధి

నల్లగొండ పట్టణంలోని పానగల్ ఫ్లైఓవర్ సమీపంలో రైల్వేస్టేషన్ రోడ్డువైపు నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ మణికంఠ పెయింట్స్ దుకాణాన్ని ఘనంగా ప్రారంభించారు. ప్రొఫెటర్ నర్ర నాగరాజు, లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ దుకాణం ప్రారంభోత్సవం సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన పెయింట్స్‌ను అందుబాటులో ఉంచడమే తమ లక్ష్యమని తెలిపారు.ఇంటి నిర్మాణం, అపార్ట్‌మెంట్లు, వాణిజ్య భవనాలకు అవసరమైన వివిధ రకాల పెయింట్స్, రంగులు, పెయింటింగ్‌కు సంబంధించిన సామగ్రి ఒకే చోట లభించేలా దుకాణాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

వినియోగదారుల అభిరుచులకు, అవసరాలకు అనుగుణంగా వివిధ రకాల రంగులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అంతేకాకుండా ఇళ్లు, అపార్ట్‌మెంట్లు, ఇతర భవనాలకు నాణ్యమైన పెయింటింగ్ పనులను కూడా చేపడుతున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. నాణ్యమైన సేవలు, అందుబాటు ధరలతో వినియోగదారుల ఆదరణ పొందడమే తమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు, భవన నిర్మాణదారులు, కాంట్రాక్టర్లు న్యూ మణికంఠ పెయింట్స్ సేవలను వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కుమారుడు చరణ్ తేజ కుమార్తె వర్షిని కుటుంబ సభ్యులు బంధుమిత్రులు స్నేహితులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఓటు హక్కు పరిరక్షణకు ఢిల్లీలో మహార్యాలీ

'ఓటు బచావో – దేశ్ బచావో' కార్యక్రమంలో పాల్గొన్న నల్లగొండ కాంగ్రెస్ నేతలు

నల్గొండ జిల్లా నవంబర్ 1 వుదయం ప్రతినిధి,



ఓటు హక్కును పరిరక్షించడం, ప్రజాస్వామ్య విలువలను కాపాడటం, రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టడమే లక్ష్యంగా న్యూఢిల్లీలోని చారిత్రాత్మక రామ్‌లీలా మైదానంలో ఆదివారం నిర్వహించిన 'ఓటు బచావో – దేశ్ బచావో' మహార్యాలీలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. నల్లగొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, డెయిరీ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డిలు ఈ ర్యాలీలో పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణకు తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి పౌరుడి ఓటు విలువను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఓటు హక్కుకు భంగం కలిగించే చర్యలను ప్రజాస్వామ్యవాదులు సహించబోరని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించేందుకు ప్రజలంతా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు జిల్లపల్లి పరమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోడ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శులు మేకల రాజేందర్ రెడ్డి, పోసిరెడ్డి సంతోష్ రెడ్డి, కుకుడాల బాలకృష్ణ, గోపిశెట్టి రాంబాబు, జిల్లా కార్యదర్శి పగిళ్ల రాజు, పళ్ల రవితేజ, సూర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నేర నిరూపణకు సమన్వయం కీలకం

- కోర్టు డ్యూటీ అధికారులు సమర్థంగా పనిచేయాలి
- ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచన
- టూ టౌన్ కానిస్టేబుల్ బొప్పాని సుమన్ సేవలకు గుర్తింపు

నల్గొండ జిల్లా నవంబర్ 1 వుదయం ప్రతినిధి



నల్లగొండ పట్టణ కేంద్రంలో కేసుల విచారణలో నిందితులకు చట్టప్రకారం శిక్షలు పడేలా నేర నిరూపణ శాతాన్ని పెంచేందుకు కోర్టు డ్యూటీ అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. దర్యాప్తు అధికారులు, కోర్టు డ్యూటీ సిబ్బంది, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయంతో పనిచేసినప్పుడే కేసుల్లో మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం కోర్టు డ్యూటీ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసుల విచారణకు సంబంధించిన సాక్ష్యాధారాల సమర్పణ, సాక్షుల హాజరు, సమన్లు, వారెంట్ల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతి కేసు పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ విచారణలో జాప్యం లేకుండా చూడాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం అందేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. సాక్షుల హాజరు, కీలక ఆధారాల సమర్పణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నల్లగొండ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన కోర్టు కానిస్టేబుల్ బొప్పాని సుమన్ కోర్టు విధుల్లో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ కేసుల విచారణలో సమన్వయానికి కృషి చేయడాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. నేర నిరూపణ శాతం పెంపునకు కృషిచేసి ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులను ఎస్పీ అభినందించారు. ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహించి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీ రమేష్, సీఐలు శ్రీనునాయక్, బీషన్న, సంబంధిత పోలీసు అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

44వ వార్డులో గడపగడపకు పట్టభద్రుల ఓటు నమోదు

కౌన్సిలర్ హేమా సతీష్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం

సూర్యాపేట నవంబర్ 01, వుదయం ప్రతినిధి



నల్లగొండ–ఖమ్మం–వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 44వ వార్డులో పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమం జోరుగా సాగుతోంది. వార్డు కౌన్సిలర్ గునగంటి హేమా సతీష్ ఆధ్వర్యంలో గడపగడపకు తిరిగి పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టారు. ఈ సందర్భంగా గునగంటి హేమ సతీష్ ప్రతి ఇంటికి వెళ్లి పట్టభద్రులను కలిసి ఓటు నమోదు ఆవశ్యకతను వివరించారు. నల్లగొండ–ఖమ్మం–వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్న రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు కోసం ప్రతి పట్టభద్రుడు తమ ఓటును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు సర్వోత్తమ్ రెడ్డి గెలుపు అవసరమని తెలిపారు. పట్టభద్రుల ఓటు నమోదుకు చివరి తేదీ దగ్గర పడుతున్నందున అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డిగ్రీ పూర్తి చేసిన సర్టిఫికెట్, ఆధార్, ఓటర్ కార్డు జిరాక్స్ లతో తమ ఓటును నమోదు చేసుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్, పగిళ్ల మల్లారెడ్డి, కాసర్ల వీరారెడ్డి, బండారు శీను, శ్రీనివాస్, ఇస్తార్ అహ్మద్, మన్సూర్, బద్దం రాజారెడ్డి, బద్దం మధుకర్ రెడ్డి, షేక్ మీరా, రమేష్, పిన్నెల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీ వెంటనే ప్రకటించాలి

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు

మధిర, నవంబర్ 1, వుదయం, ప్రతినిధి:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో వేతన సవరణ సంఘం (పీఆర్సీ) అమలుపై తీవ్ర జాప్యం చేస్తోందని, తక్షణమే పీఆర్సీని ప్రకటించి అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మధిరలోని టీవీఎం పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ మధిర మండల అధ్యక్షుడు బండారు నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన సంఘం 13వ మండల మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 40 నెలలుగా పీఆర్సీ అమలులో జాప్యం జరగడం గతంలో ఎన్నడూ లేని పరిస్థితి అని విమర్శించారు.ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, వారి అసంతృప్తిని తొలగించాలంటే వెంటనే పీఆర్సీ ప్రకటించడం తప్ప ప్రభుత్వానికి మరో మార్గం లేదన్నారు. పీఆర్సీతో పాటు సీపీఎస్‌ను రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి నిర్దిష్ట కాలపట్టిక ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటు పేరుతో ఇప్పటికే ఉన్న ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం సరికాదని, ప్రభుత్వ విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. మహాసభ ప్రారంభానికి ముందు సంఘ ఉద్యమ పతాకాలు ఎస్టీఎఫ్ఐ, టీఎస్ యూటీఎఫ్ జెండాలను సీనియర్ నాయకులు ఊట్ల కొండలరావు, షేక్ ఇబ్రహీం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మధిర మండల ఇన్‌ఛార్జి జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, కార్యదర్శులు అనుమోలు కోటేశ్వరరావు, జి. రామకృష్ణ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జేఏసీకి ఇచ్చిన హామీ మేరకు పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి అమలు చేయాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని, సీపీఎస్‌ను రద్దు చేసి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలని, సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి డైట్ లెక్చరర్లు, ఎంఈఓలు, డిప్యూటీ ఈఓలకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశ్రమ పాఠశాలల్లో పండిట్, పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేసి పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని, పెండింగ్ బిల్లుల చెల్లింపునకు నెలకు రూ.2 వేల కోట్ల చొప్పున నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. మహాసభలో కార్యాలయ కన్వీనర్ ఏ. వినోదరావు, ప్రధాన కార్యదర్శి ఈ. వీరయ్య, ప్రాంతీయ కార్యాలయ కోశాధికారి మహ్మద్ రఫీ, ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం, కాజా సునీత, కోశాధికారులు బైర్ల చెన్నయ్య, పఠాన్ బాజీఖాన్, జీబీఎంఎస్ రాణి, డి. కవిత, సీహెచ్. రాణి, బి. రమేష్‌బాబు, డి. మహేంద్ర కుమార్, షేక్ లాల్ అహ్మద్, జి. విజయలక్ష్మి, యం. రాజు, నిమ్మగడ్డ గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

అజాతశత్రువు మన్నేపల్లి వెంకటేశ్వరరావుకు నామ, పువ్వాడ ఘన నివాళి

ఖమ్మం వుదయం బ్యూరో నవంబర్ 1



వీడియోస్ కాలనీకి చెందిన విశ్రాంత ఉద్యోగి, కామ్రేడ్ మన్నేపల్లి వెంకటేశ్వరరావు మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం వెంకటేశ్వరరావు స్వగృహానికి వెళ్లిన వారు ఆయన పార్థివదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. కామ్రేడ్ మన్నేపల్లి వెంకటేశ్వరరావు అజాతశత్రువని, అందరితో కలుపుగోలుగా ఉంటూ ఆప్యాయంగా పలకరించే వ్యక్తిగా ప్రజల మనసుల్లో నిలిచిపోయారని కొనియాడారు. . అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆయన మృతి కుటుంబానికే కాకుండా పార్టీకి కూడా తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు, బంధువులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, మాజీ కార్పొరేటర్ బుడిగం శ్రీనివాసరావు, కనకమేడల సత్యనారాయణ, యలమద్ది వెంకటేశ్వర్లు, రమేష్, మధుసూదన్, గొడ్డేటి మాధవరావు, వాకదాని కోటేశ్వరరావు, కృష్ణ ప్రసాద్ రేగళ్ల తదితరులు పాల్గొన్నారు.

చక్కని ఆరోగ్యం

జిమ్‌కు వెళ్తే ప్రయోజనాలెన్నో..

ఈరోజుల్లో జిమ్‌కు వెళ్లే మహిళల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. బరువులెత్తడం వల్ల ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవడమే కాదు.. మానసికంగా చురుగ్గానూ మారిపోవచ్చంటున్నారు నిపుణులు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల మహిళలకు పలు ప్రయోజనాలు చేకూరుతున్నట్లు మెనోపాజ్ సమయంలో వేడి ఆవిర్లు, నిద్రలేమి, మానసిక వ్యాయామం చేయని వారితో పోలిస్తే.. చేసిన వారిలో గుండె సమస్యలతో మరణించిన వారి సంఖ్య కూడా తగ్గిందట. అలాగే ఒకే తరహా వ్యాయామాలు చేసినప్పటికీ పురుషుల కంటే మహిళలకు వయసు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనంగా మారతాయంటున్నారు నిపుణులు. ముఖ్యంగా పురుషులతో పోలిస్తే ఈ



ఒత్తిడి,
బరువు పెరగడం.. వంటి సమస్యలతో పాటు ఎముకలు బలహీనపడడం కూడా చాలామందిలో కనిపిస్తుంటుంది. అయితే వ్యాయామం చేయడం వల్ల ఈ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందా? అనే ప్రశ్న 'యూనివర్సిటీ ఆఫ్ ఎక్సెటర్' పరిశోధకులకు వచ్చిందట. అసలు విషయం తెలుసుకునేందుకు 'హార్మోన్ రీప్లేస్‌మెంట్ థెరపీ' తీసుకోని 72 మంది మహిళలను ఎంచుకున్నారట. వీరిలో కొందరు సాధారణ వ్యాయామం చేయగా.. మరికొంతమందితో మాత్రం జిమ్‌లో కసరత్తులు చేయించారట. సాధారణ వ్యాయామం చేసిన వారితో పోల్చితే... బరువులెత్తిన వారిలో ఎముకల సాంద్రత పెరిగి.. తుంటి, దిగువ శరీర భాగాలు దృఢంగా మారినట్లు, ఫ్లెక్సిబిలిటీ కూడా పెరిగినట్లు పరిశోధకులు వెల్లడించారు. అంతేకాదు.. వ్యాయామంతో మెనోపాజ్ దుష్ప్రభావాల్ని సైతం చాలా వరకు దూరం చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. జిమ్‌లో బరువులెత్తడం వల్ల ఆయుర్దాయం పెరుగుతుందని ఓ అధ్యయనంలో వెల్లడైంది. ఇందులో భాగంగా అమెరికాలో నాలుగు లక్షల మందికి సంబంధించిన 20 ఏళ్ల ఆరోగ్య సమాచారాన్ని సేకరించి పరిశీలించారట! ఇందుకు సంబంధించిన వివరాల్ని 2024లో వెల్లడించారు పరిశోధకులు. వీరిలో వారానికి రెండు నుంచి మూడు రోజుల పాటు స్ట్రెంథ్ ట్రైనింగ్ చేసిన వారి ఆయుష్షు గణనీయంగా పెరిగినట్లు తెలిపారు. అంతేకాదు..

వర్షాకాలంలో పాదాలకు ఫంగల్ ఇన్ఫెక్షన్ వస్తోందా?



వర్షాకాలంలో మురికి నీటిలో నడవడం వల్ల పాదాల్లో దురద, ఎర్రబడటం, ఫంగల్ ఇన్ఫెక్షన్లు వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి. పాదాలు ఎక్కువసేపు తడిగా ఉండటం, చెమట పట్టడం వల్ల ఫంగస్, బ్యాక్టీరియా త్వరగా పెరుగుతాయి. ఈ సమస్య నుంచి ఉపశమనం పొందేందుకు మందులతో పాటు కొన్ని ఇంటి చిట్కాలు కూడా ఉపయోగపడతాయని నిపుణులు సూచిస్తున్నారు. వర్షంలో బయటకు వెళ్లి ఇంటికి వచ్చిన వెంటనే పాదాలను శుభ్రమైన నీటితో బాగా కడుక్కోవాలి. తర్వాత గోరువెచ్చని నీటిలో కొద్దిగా రాతి ఉప్పు వేసి 10 నుంచి 15 నిమిషాలు పాదాలను అందులో నానబెట్టాలి. ఇది దురద, ఇన్ఫెక్షన్ తగ్గేందుకు సహాయపడుతుంది. వేపలో సహజసిద్ధమైన యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. వేప ఆకులను మరిగించిన నీటితో పాదాలను కడుక్కోవచ్చు. లేదా వేప నూనెను కొబ్బరి నూనెలో కలిపి ఇన్ఫెక్షన్ ఉన్న చోట రాయవచ్చు. టీ ట్రీ ఆయిల్ కూడా ఫంగల్ ఇన్ఫెక్షన్ తగ్గించడంలో ఉపయోగపడుతుంది. 2–3 చుక్కల టీ ట్రీ ఆయిల్‌ను కొబ్బరి నూనె లేదా బాదం నూనెలో కలిపి ప్రభావిత ప్రాంతంలో రాయాలి. సమాన మోతాదులో నీరు, ఆపిల్ సైడర్ వెనిగర్ కలిపి అందులో పాదాలను 15 నిమిషాలు నానబెట్టాలి. ఇది ఫంగస్ పెరగకుండా సహాయపడుతుంది.

రోజూ ఇంట్లో వాడే ప్లాస్టిక్ వస్తువులతో ఊబకాయం..

ఊబకాయం అంటే ఎక్కువగా తినడం, తక్కువగా కదలడం వల్లే వస్తుందని చాలా కాలంగా భావిస్తున్నారు. అయితే తాజాగా వెలువడుతున్న పరిశోధనలు మరో కీలక విషయాన్ని వెలుగులోకి తెస్తున్నాయి. మనం రోజూ ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువులు, ఆహార ప్యాకేజింగ్, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తుల్లో ఉండే కొన్ని రసాయనాలు శరీరంలోని హార్మోన్ల పనితీరును దెబ్బతీసి ఇన్సులిన్ నిరోధకత (ఇన్సులిన్ రెసిస్టెన్స్)ను పెంచడంతోపాటు కొవ్వు నిల్వలను అధికం చేస్తున్నాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఈ రసాయనాలను ఒబిసోజెన్స్ అని పిలుస్తారు. ఒబి



సోజెన్స్ అంటే శరీరంలో కొవ్వు జీవక్రియను ప్రభావితం చేసే రసాయనాలు. సాధారణంగా ఆహారం ద్వారా లభించే శక్తిని శరీరం వినియోగించాల్సి ఉండగా, ఈ రసాయనాల ప్రభావంతో అదే శక్తి కొవ్వుగా నిల్వ అయ్యే అవకాశాలు పెరుగుతాయి. ఇవి ఈస్ట్రోజెన్, థైరాయిడ్, గ్లూకోకార్టికాయిడ్ వంటి హార్మోన్ల పనితీరును అనుకరించడం లేదా వాటి పనిని అడ్డుకోవడం ద్వారా జీవక్రియలలో మార్పులు తీసుకొస్తాయి. ఈ రసాయనాలకు ప్రధాన వనరు ప్లాస్టిక్ ఉత్పత్తులే. పాలీకార్బొనేట్ ప్లాస్టిక్‌లు, ఆహార డబ్బాల లోపలి పూతల్లో ఉపయోగించే బిస్‌ఫెనాల్-ఎ (BPA), ప్లాస్టిక్‌ను మృదువుగా ఉంచేందుకు ఉపయోగించే థాలేట్స్ (Phthalates) ను అత్యంత ఎక్కువగా అధ్యయనం చేసిన ఒబిసోజెన్స్‌గా గుర్తించారు. ప్లాస్టిక్ డబ్బాలను వేడి చేసినప్పుడు, ఎక్కువకాలం ఉపయోగించినప్పుడు లేదా ఆమ్లత్వం ఎక్కువగా ఉన్న ఆహారాన్ని నిల్వ చేసినప్పుడు ఈ రసాయనాలు ఆహారంలోకి కలిసిపోయి శరీరంలోకి ప్రవేశించే అవకాశం ఉంటుంది.

ఇక వైరస్‌లు అన్నింటికీ ఒకే టీకా..

ప్రపంచాన్ని వణికించిన కోవిడ్-19, సార్స్, ఎబోలా వంటి వైరస్‌లకు ఒక్కో వైరస్‌కు ఒక్కో టీకా అభివృద్ధి చేయాల్సిన పరిస్థితి ఉంది. అయితే భవిష్యత్తులో ఒకే టీకాతో ఒకే వైరస్ కుటుంబానికి చెందిన అనేక వైరస్‌ల నుంచి రక్షణ కల్పించే సాంకేతికత అందుబాటులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవేత్తలు కృత్రిమ మేధస్సు (AI) సాయంతో రూపొందించిన కొత్త తరహా వ్యాక్సిన్ సాంకేతికత వైరస్‌ల మొత్తం కుటుంబంపైనే రోగనిరోధక శక్తిని పెంపొందించే సామర్థ్యం కలిగి ఉండే అవకాశాలు ఉన్నాయని తాజా పరిశోధనలు సూచిస్తున్నాయి. భవిష్యత్తులో మరో మహమ్మారిని అడ్డుకునే దిశగా ఇది కీలక ముందడుగు అవుతుందని పరిశోధకులు భావిస్తున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న చాలా టీకాలు ఇప్పటికే వ్యాపించిన వైరస్ రకాలను లక్ష్యంగా చేసుకుని తయారవుతాయి. కానీ వైరస్‌లు వేగంగా రూపాంతరం చెందుతుండటంతో, కొన్ని నెలల తర్వాత వ్యాప్తి చెందే కొత్త వేరియంట్‌పై అవి తక్కువ ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. అందువల్ల వైరస్‌ను వెంబడిస్తూ కొత్త టీకాలు తయారు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ సమస్యకు పరిష్కారంగా శాస్త్రవేత్తలు AI సాయంతో ఒకే వైరస్ కుటుంబంలోని అన్ని రకాల వైరస్‌లలో సాధారణంగా ఉండే కీలక భాగాలను గుర్తించారు. రోగనిరోధక వ్యవస్థ గుర్తించే ఆ సాధారణ లక్షణాలనే లక్ష్యంగా చేసుకుని కొత్త టీకాను రూపొందించారు. దీంతో ఒక్క వేరియంట్‌కే కాకుండా అదే కుటుంబానికి చెందిన అనేక వైరస్‌లపై రోగనిరోధక శక్తిని పెంచే అవకాశం ఉందని వారు చెబుతున్నారు. ఈ పరిశోధనకు ప్రేరణ 2013 నుంచి 2016 వరకు పశ్చిమ ఆఫ్రికాలో సంభవించిన ఎబోలా వ్యాప్తి సమయంలో వచ్చింది. ప్రారంభంలో ఆ వ్యాధిని లాసా జ్వరం, కలరా లేదా గ్యాస్ట్రోఎంటరైటిస్‌గా తప్పుగా గుర్తించడంతో అసలు వైరస్‌ను నిర్ధారించడానికి మూడు నుంచి నాలుగు నెలలు పట్టింది. అప్పటికే వైరస్ గినియా నుంచి సియెర్రా లియోన్, లైబీరియా వంటి దేశాలకు వేగంగా వ్యాపించి వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) అంచనాల ప్రకారం ఆ వ్యాప్తిలో సుమారు 11,300 మంది మృతి చెందారు. ఈ అనుభవం తర్వాత వైరస్‌లను గుర్తించడం, వాటికి టీకాలు అభివృద్ధి చేసే విధానాన్ని పూర్తిగా మార్చాల్సిన అవసరం ఉందని పరిశోధకులు నిర్ణయించారు. అందుకోసం వివిధ వైరస్‌లకు సంబంధించిన అందుబాటులో ఉన్న సమాచారాన్ని AIతో విశ్లేషించి, వాటిలోని పోలికలు, తేడాలను గుర్తించారు.



హార్ట్ బర్న్ లేదా యాసిడ్ రిఫ్లక్స్ అంటే ఏమిటి..



లేదా యాసిడ్ రిఫ్లక్స్ అంటారు. రోజువారీ ఆహారపు అలవాట్లే ఈ సమస్యను తగ్గించడంలోనూ, పెంచడంలోనూ కీలక పాత్ర పోషిస్తాయి. కొన్ని ఆహారాలు కడుపులోని ఆమ్ల ప్రభావాన్ని తగ్గించి ఉపశమనం కలిగిస్తే, మరికొన్ని ఆహారాలు లక్షణాలను మరింత తీవ్రతరం చేస్తా యి. అల్లం టీలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు జీర్ణాశయానికి ఉపశమనం కలిగించడంలో సహాయపడతాయి. ఇది జీర్ణ వ్యవస్థలోని వాపులను తగ్గించి యాసిడ్ రిఫ్లక్స్ వచ్చే అవకాశాన్ని తగ్గిస్తుంది. అరటి పండు తక్కువ ఆమ్ల త్వం కలిగిన పండు. ఇది అన్నవాహిక లోపలి పొరను రక్షిస్తూ మంటను తగ్గించడం లో సహాయపడుతుంది. ఇందులోని పెక్టిన్ అనే పీచు పదార్థం ఆహారం సులభంగా జీర్ణమయ్యేలా చేస్తుంది. ఓట్‌మీల్ సంపూర్ణ ధాన్యాహారం. ఇది కడుపులోని అదనపు ఆమ్లాన్ని శోషించడంలో సహాయపడి హార్ట్‌బర్న్ లక్షణాలను తగ్గిస్తుంది. సోంపును తక్కువ ఆమ్లత్వం కలిగిన పదార్థంగా పరిగణిస్తారు. ఇది కడుపులోని అధిక ఆమ్ల ప్రభావాన్ని సమతుల్యం చేయడంలో ఉపయోగపడుతుంది. పుచ్చకాయ, తర్బూజా, హనీడ్యూ వంటి మెలన్ పండ్లలో క్షార స్వభావం ఎక్కువగా ఉంటుంది. ఇవి కడుపులోని పీహెచ్ స్థాయిలని సమతుల్యం చేయడంలో సహాయపడతాయి.

మనం ఇష్టమైన ఆహారం తిన్న తర్వాత ఛాతీలో మంట, గొంతు వరకు మంటగా అనిపించడం వంటి సమస్యలను చాలామంది తరచూ ఎదుర్కొంటుంటారు. దీనినే సాధారణంగా హార్ట్‌బర్న్

హోమియోపతి మందులు తీసుకుంటున్నారా?



చాలా మంది నెలల తరబడి హోమియోపతి మందులు వాడినా ఫలితం లేదని భావిస్తుంటారు. అయితే, హోమియోపతి నిపుణుల ప్రకారం.. ఇందుకు కారణం చాలా సందర్భాల్లో మందులు కాదు.. వాటిని సరిగ్గా వాడకపోవడం, వైద్యుల సూచనలు పాటించకపోవడం, ఆహారపు అలవాట్లు, జీవనశైలిలోని పొరపాట్లే. సరైన నియమాలు పాటిస్తేనే హోమియోపతి చికిత్స మెరుగైన ఫలితాలను ఇస్తుందని నిపుణులు చెబుతున్నారు. హోమియోపతి నిపుణుల ప్రకారం.. ప్రతి మందును ఒకే విధంగా తీసుకోరు. కొన్ని మందులను ఖాళీ కడుపుతో, మరికొన్నింటిని భోజనానికి 20 నిమిషాల ముందు లేదా తర్వాత తీసుకోవాలి. అలాగే మందు వేసుకున్న వెంటనే టీ, కాఫీ లేదా నీళ్లు తాగడం వల్ల మందు ప్రభావం తగ్గే అవకాశం ఉందని వారు సూచిస్తున్నారు. హోమియోపతి మందులను ఎండ, వేడి, ఘాటైన వాసనలు ఉన్న ప్రదేశాలకు దూరంగా భద్రపరచాలి. మందు సీసా మూతను ఎప్పుడూ మంచిగా మూసి ఉంచాలి. అలాగే మాత్రలను చేతితో కాకుండా సీసా మూత లేదా శుభ్రమైన చెంచాతో తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని హోమియోపతి మందులు తీసుకునే సమయంలో ఉల్లిపాయ, వెల్లుల్లి, యాలకులు, ఇంగువ, అల్లం వంటి ఘాటైన వాసన ఉన్న పదార్థాలను తగ్గించాలని వైద్యులు సూచిస్తారు. అలాగే వేయించిన పదార్థాలు, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం కూడా చికిత్సపై ప్రభావం చూపవచ్చు. పిల్లలు, పెద్దలు రాత్రిళ్లు ఎక్కువసేపు మొబైల్ వాడటం, సరైన నిద్ర లేకపోవడం, వ్యాయామం చేయకపోవడం వంటి అలవాట్లు కూడా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని నిపుణులు అంటున్నారు. రోజూ ఉదయం యోగా లేదా తేలికపాటి వ్యాయామం చేయడం శరీరానికి మేలు చేస్తుందని సూచిస్తున్నారు. ఇటీవల చాలా మంది ఇంటర్నెట్‌లో చూసి స్వయంగా హోమియోపతి మందులు వాడుతున్నారు. కానీ నిపుణుల సలహా లేకుండా మందులు తీసుకోవడం వల్ల సమస్యలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. హోమియోపతి అనేది వెంటనే ఫలితం ఇచ్చే చికిత్స కాదు.

డయాబెటిస్, గుండె జబ్బులు రాకుండా ఉండాలంటే మెటబాలిక్ ఆరోగ్యం ముఖ్యం..

ఊబకాయం, టైప్-2 డయాబెటిస్, గుండె సంబంధిత వ్యాధులు వంటి మెటబాలిక్ సమస్యలు ప్రపంచవ్యాప్తంగా వేగంగా పెరుగుతున్నాయి. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, ఒత్తిడి వంటి జీవనశైలి కారణాలే దీనికి ప్రధాన కారణాలుగా వైద్యులు చెబుతున్నారు. అందుకే మెటబాలిక్ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం నేటి కాలంలో అత్యంత ముఖ్యమైన అంశంగా మారింది. మెటబాలిక్ ఆరోగ్యం బాగోలేకపోతే గుండెజబ్బులు, పక్షవాతం, కొన్ని రకాల క్యాన్సర్లు వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. అందువల్ల రక్తంలో చక్కెర స్థాయిలు, ట్రైగ్లిజరైడ్లు, హెచ్‌డీఎల్ (మంచి) కొలెస్ట్రాల్, రక్తపోటు, నడుము చుట్టుకొలత వంటి సూచికలు సాధారణ స్థాయిలో ఉండేలా చూసుకోవడం అవసరం. మెటబాలిక్ ఆరోగ్యం మెరుగ్గా ఉంటే వ్యాధుల ప్రమాదం తగ్గడమే కాకుండా శరీరానికి తగిన శక్తి లభిస్తుంది. అలాగే మానసిక ఆరోగ్యం మెరుగుపడి రోజువారీ పనులు ఉత్సాహంగా చేయగలుగుతారు. మొత్తం జీవన నాణ్యత కూడా మెరుగుపడుతుంది. వయసు పెరిగే కొద్దీ కండరాల బలం, మెదడు పనితీరు, శారీరక సామర్థ్యాన్ని కాపాడుకోవడంలో కూడా మెటబాలిక్ ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తుంది. ఆరోగ్యకరమైన వృద్ధాప్యానికి ఇది బలమైన పునాది అని నిపుణులు చెబుతున్నారు. మెటబాలిక్ ఆరోగ్యాన్ని అంచనా వేయడానికి ఐదు ప్రధాన జీవసూచిక స్థాయిలు, రక్తపోటు, ట్రైగ్లిజరైడ్లు, హెచ్‌డీఎల్ కొలెస్ట్రాల్, నడుము చుట్టుకొలత. ఇవి సాధారణ పరిధిలో ఉంటే మెటబాలిక్ ఆరోగ్యం మెరుగ్గా ఉన్నట్లు భావిస్తారు. మెటబాలిక్ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడం పూర్తిగా జీవనశైలిపై ఆధారపడి ఉంటుంది. పండ్లు, కూరగాయలు, సంపూర్ణ ధాన్యాలు, తక్కువ కొవ్వు ఉన్న ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే సమతుల ఆహారం తీసుకోవాలి. అలాగే ప్రాసెస్డ్ ఫుడ్స్, అధిక చక్కెర, ట్రాన్స్ ఫ్యాట్స్ ఉన్న ఆహారాన్ని తగ్గించడం మంచిది. వారానికి కనీసం 150 నిమిషాల మోస్తరు స్థాయి వ్యాయామం చేయడం ప్రయోజనకరం. నడక, పరుగెత్తడం, సైక్లింగ్ వంటి ఏరోబిక్ వ్యాయామాలతో పాటు కండరాల బలాన్ని పెంచే వ్యాయామాలు కూడా చేయడం వల్ల ఇన్సులిన్ స్పందన మెరుగుపడి మెటబాలిక్ పనితీరు బాగుంటుంది. ఆరోగ్యకరమైన బరువును కొనసాగించడం కూడా చాలా ముఖ్యం. అధిక బరువు ఉన్నవారు కొద్దిపాటి బరువు తగ్గినా మెటబాలిక్ ఆరోగ్యంలో గణనీయమైన మెరుగుదల కనిపిస్తుంది. రోజుకు 7 నుంచి 9 గంటల నాణ్యమైన నిద్ర శరీరంలోని హార్మోన్ల సమతుల్యతను కాపాడుతుంది. నిద్రలేమి వల్ల ఆకలి పెరగడం, జీవక్రియలో మార్పులు రావడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. దీర్ఘకాలిక ఒత్తిడి కూడా మెటబాలిక్ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ధ్యానం, యోగా, లోతైన శ్వాసాభ్యాసాలు వంటి రిలాక్సేషన్ పద్ధతులు ఒత్తిడిని తగ్గించడంలో ఉపయోగపడతాయి. అలాగే క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్, రక్తపోటు వంటి సూచికలను పర్యవేక్షించవచ్చు. ఏవైనా మార్పులు ఉంటే ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలను నివారించే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.



రోజంతా కూర్చుని పనిచేసేవారు గంటకోసారి 5 నిమిషాల పాటు వాకింగ్ చేయాలి..

రోజంతా ఎక్కువసేపు ఒకేచోట కూర్చుని పనిచేయడం ఆధునిక జీవన శైలిలో సాధారణమైపోయింది. అయితే ఈ అలవాటు ఊబకాయం, మధుమేహం, గుండెజబ్బులు వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందని ఇప్పటికే అనేక అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. తాజాగా నిర్వహించిన పరిశోధన ప్రకారం, ప్రతి గంటకు ఐదు నిమిషాల పాటు నడవడం ద్వారా ఈ ప్రమాదాలను కొంతవరకు తగ్గించడంతోపాటు అలసటను తగ్గించి మానసిక ఉల్లాసాన్ని పెంచుకోవచ్చని తేలింది. ఈ అధ్యయన ఫలితాలను బ్రిటిష్ జర్నల్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్లో ప్రచురించారు. ఇందులో గంటకోసారి ఐదు నిమిషాల నడక విరామం తీసుకోవడం ఆచరణలో సాధ్యమే కాకుండా, ఆరోగ్యపరంగా కూడా అత్యంత ప్రయోజనకరమైన పద్ధతిగా గుర్తించారు. అంతేకాకుండా, ఈ చిన్న విరామాలు ఉద్యోగుల పనితీరును ఏమాత్రం దెబ్బతీయలేదని పరిశోధకులు వెల్లడించారు. ఎక్కువసేపు కదలకుండా కూర్చోవడం ప్రజారోగ్యానికి పెద్ద సవాలుగా మారిందని పరిశోధకులు పేర్కొన్నారు. దీనివల్ల ఊబకాయం, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు మాత్రమే కాకుండా అకాల మరణ ప్రమాదం కూడా పెరిగే అవకాశం ఉందని వివరించారు. ఈ నేపథ్యంలో తరచూ లేచి కదలడం వల్ల కలిగే ప్రయోజనాలను వాస్తవ పరిస్థితుల్లో అంచనా వేయడానికి ఈ అధ్యయనం నిర్వహించారు. ఈ పరిశోధనలో భాగంగా 19,300 మందికి పైగా ఉద్యోగుల వివరాలను విశ్లేషించారు. వారిలో సుమారు 11,484 మంది పరుగుగా 14 రోజుల పాటు ప్రతి 30 నిమిషాలకు, 60 నిమిషాలకు లేదా 120 నిమిషాలకు ఒకసారి ఐదు నిమిషాల నడక విరామాన్ని స్వచ్ఛందంగా ఎంచుకుని పాటించారు. దీనికి ముందు ఏడు రోజుల పాటు వారు తమ సాధారణ దినచర్యనే కొనసాగించారు. 21 రోజుల పరిశోధన కాలంలో ప్రతిరోజూ నిర్వహించిన సర్వే ద్వారా పాల్గొనేవారిలో అలసట, మానసిక స్థితి, పనితీరులో వచ్చిన మార్పులను పరిశీలించారు. మూడు రకాల విరామాలూ ఆచరణలో సాధ్యమేనని, ప్రజలు సులభంగా అంగీకరించగలరని ఫలితాలు వెల్లడించాయి. అయితే ప్రతి రెండు గంటలకు ఒకసారి విరామం తీసుకోవడం అమలు పరంగా సులభమైనప్పటికీ, ఆరోగ్య ప్రయోజనాల పరంగా తక్కువ ప్రభావాన్ని చూపింది. ప్రతి 30 నిమిషాలకు ఒకసారి విరామం తీసుకున్నవారిలో అలసట తగ్గడం, మానసిక ఉల్లాసం పెరగడం అత్యధికంగా కనిపించినప్పటికీ, దానిని క్రమం తప్పకుండా పాటించడం చాలామందికి కష్టంగా అనిపించింది. ఈ నేపథ్యంలో ప్రతి గంటకు ఒకసారి ఐదు నిమిషాల నడక విరామం తీసుకోవడం ఉత్తమ ఎంపికగా పరిశోధకులు పేర్కొన్నారు. ఇది అమలు చేయడానికి సులభంగా ఉండటంతో పాటు అలసటను తగ్గించడం, మంచి మానసిక స్థితిని పెంపొందించడం వంటి ప్రయోజనాలను సమతుల్యంగా అందించిందని వెల్లడించారు. అంతేకాకుండా, ఈ చిన్న నడక విరామాలు ఉద్యోగుల పనితీరుపై ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపలేదని అధ్యయనం స్పష్టం చేసింది.



ఈ సీజన్‌లో చర్మానికి అంటుకుని ఉండే ఈ పరాన్నజీవులతో జాగ్రత్త..



వసంతకాలంలో వాతావరణం వెచ్చగా మారడంతో చాలా మంది బయట ఎక్కువ సమయం గడుపుతుంటారు. అయితే ఇదే సమయంలో లైమ్ వ్యాధిని వ్యాప్తి చేసే టిక్స్ (Ticks) అనే చిన్న పరాన్నజీవుల సంఖ్య కూడా పెరుగుతుంది. ఇవి కుట్టిన విషయం చాలామందికి తెలియకపోవచ్చు. కానీ సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే ఈ ఇన్‌ఫెక్షన్ కీళ్లు, గుండె, నాడీ వ్యవస్థపై దీర్ఘకాలిక ప్రభావం చూపే ప్రమాదం ఉంటుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. లైమ్ వ్యాధికి బొరేలియా (Borrelia) నే కారణం. ముఖ్యంగా బొరేలియా బర్గ్‌డార్ఫెరి అనే జాతి ఈ వ్యాధిని కలిగిస్తుంది. ఈ బ్యాక్టీరియా జింకలు, ఎలుకలు, పక్షులు వంటి జంతువులపై జీవించే బ్లాక్-లెగ్డ్ టిక్స్ లేదా డీర్ టిక్స్ ద్వారా మనుషులకు వ్యాపిస్తుంది. బ్యాక్టీరియా సోకిన జంతువును కుట్టిన టిక్, తర్వాత మనిషిని కుట్టినప్పుడు ఈ బ్యాక్టీరియా రక్తంలోకి ప్రవేశిస్తుంది. సాధారణంగా టిక్ కనీసం 24 నుంచి 48 గంటల పాటు చర్మానికి అంటుకుని ఉంటేనే వ్యాధి సోకే అవకాశం ఎక్కువగా ఉంటుంది. టిక్స్ ఎక్కువగా వసంతకాలం చివరి నుంచి వేసవి, శరదృతువుల వరకు చురుకుగా ఉంటాయి. సాధారణంగా ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు వీటి చురుకుదనం ఎక్కువగా కనిపిస్తుంది. చలికాలం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో లేదా ఉష్ణోగ్రతలు గడ్డకట్టే స్థాయికి దిగని ప్రాంతాల్లో ఇవి దాదాపు ఏడాది పొడవునా కనిపించే అవకాశం ఉంటుంది. వాతావరణ మార్పులు, వర్షపాతం తీరులో మార్పులు, అడవుల్లో మానవ జోక్యం పెరగడం వల్ల టిక్స్ కొత్త ప్రాంతాలకు కూడా విస్తరిస్తున్నాయని పరిశోధకులు చెబుతున్నారు. లైమ్ వ్యాధి ప్రారంభ లక్షణాలు సాధారణంగా టిక్ కుట్టిన మూడు నుంచి 30 రోజులలోపు కనిపిస్తాయి. జ్వరం, కండరాల నొప్పులు, తీవ్ర అలసట మొదటి లక్షణాలుగా ఉంటాయి. అలాగే టిక్ కుట్టిన చోట లక్ష్యాన్ని పోలి ఉండే గుండ్రని ఎర్రని దద్దుర్లు (బుల్స్-ఐ రాష్) కనిపించడం ఈ వ్యాధికి ప్రధాన లక్షణంగా పరిగణిస్తారు. అయితే ప్రతి ఒక్కరిలో ఈ దద్దుర్లు కనిపించవు. కొన్నిసార్లు టిక్ కాటు వల్ల సాధారణ చర్మ చికాకు కూడా వస్తుంది. టిక్ కుట్టినట్లు తెలిసి ఫ్లూ లాంటి లక్షణాలు కనిపించినా, లేదా బుల్స్-ఐ దద్దుర్లు వచ్చినా వెంటనే వైద్యులను సంప్రదించాలి.

జన హృదయ విజేత.. సేవకే సరికొత్త నిర్వచనం!

దవులు జన్మదిన వేడుకల్లో వెల్లువెత్తిన అభిమానం
దద్దరిల్లిన గద్వాల.. ఘనంగా విష్ణుప్రియ హోటల్ అధినేత బర్త్‌డే వేడుకలు



గద్వాల నవంబర్ 01 (వుదయం బ్యూరో) వ్యాపార రంగంలో తిరుగులేని ముద్ర వేస్తూనే, ప్రజా సేవే ఊపిరిగా జీవిస్తున్న సినలైన నాయకత్వ పటిమకు నిలువెత్తు రూపం 'విష్ణుప్రియ హోటల్' అధినేత దవులు. ఆయన జన్మదిన వేడుకలు గద్వాల పట్టణంలో అత్యంత వైభవంగా, పండుగ వాతావరణాన్ని తలపిస్తూ జరిగాయి. జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యాపార ప్రముఖులు వేలాదిమంది అభిమానుల కోలాహలంతో వేడుక ప్రాంగణం దద్దరిల్లింది. ?అన్యాయంపై సమరభేరి.. ఆపదలో అభయహస్తం!
ఈ సందర్భంగా నాయకులు ఉద్వేగభ రితంగా మాట్లాడుతూ--- దవులు కేవలం ఒక వ్యాపారవేత్త మాత్రమే కాదని, ప్రజల కష్టాల్లో కొండంత అండగా నిలిచే ధైర్యమని కొనియాడారు. గద్వాల గడ్డపై ఎక్కడ సమస్య తలెత్తినా, ఎవరికి ఆపద ఎదురైనా సింహంలా ముందుకొచ్చి నిలబడే ధీరత్వం ఆయన సొంతమని స్పష్టం చేశారు. బాధితుల తరఫున గళమెత్తడంలోనూ, ప్రజా సమస్యలపై పాలకులను ప్రశ్నించడంలోనూ ఎన్నడూ వెనకడుగు వేయని నిజాయితీ పరుడని కొనియాడారు.?అధికార గర్వం లేని ఆత్మీయత.. తెగని అనుబంధం! హోదాలు, స్థాయిలతో నిమిత్తం లేకుండా సామాన్యుడిని సైతం గుండెలకు హత్తుకునే నిష్కల్మషమైన మనస్తత్వమే ఆయనను 'జన నాయకుడి'గా నిలిపిందని పేర్కొన్నారు. కల్లాకపటం తెలియని చిరునవ్వు, అడిగిన వెంటనే ఆదుకునే ఉదారతతో ఆయన సంపాదించుకున్న ప్రజాభిమానం అసాధారణమైనదని స్పష్టం చేశారు.?సేవే ఆయుధంగా, ప్రజాభిమానమే బలంతో ముందుకు సాగుతున్న దవులు రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి, ప్రజా సేవలో కొత్త చరిత్ర సృష్టించాలని నాయకులు, అభిమానులు ఆకాంక్షించారు. ఆయన నిండు నూరేళ్ల పాటు ఆయురారోగ్యాలతో, విజయపథంలో దూసుకుపోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.



తుడుకూర్తి లో ఉచిత దంత వైద్య శిబిరం

నాగర్ కర్నూల్ రూరల్, నవంబర్ 1 (వుదయం ప్రతినిధి) : గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కూచుకుళ్ళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తుడుకూర్తి గ్రామంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు.గ్రామంలోని కూచుకుళ్ళ కొండమ్మ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో డాక్టర్. కూచుకుళ్ళ సరితా రెడ్డి ఆధ్వర్యంలోని వైద్య బృందం గ్రామస్థులకు దంత పరీక్షలు నిర్వహించింది.దంత సమస్యలతో బాధపడుతున్న వారికి అవసరమైన వైద్య సేవలు అందించడంతో పాటు దంతాల సంరక్షణ, నోటి పరిశు భ్రతపై వైద్యులు అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను ప్రజలకు చేరువ చేస్తున్న కూచుకుళ్ళ ఫౌండేషన్ కృషిని గ్రామస్థులు అభినందించారు.

బోరంచలో నూతన వస్త్రాధారణ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు పట్లోల సుధాకర్ రెడ్డి



వుదయం మనూరు నవంబర్: 1నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండలం బోరంచ గ్రామం ఆవ్తుడు మల్ప నర్సింహా రెడ్డి గారి సోదరుడి కుమారుడు కుమార్తె గార్ల నూతన వస్త్రాధారణ వేడుక వారి స్వగృహం బోరశీచ లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోల సుధాకర్ రెడ్డి. బోజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వారితో బీరప్ప సర్పంచ్,మల్లన్న పోచమ్మ మందిరం చేర్మెన్. బాణపురం రాజు ముదిరాజ్ కౌన్సిలర్. తదితరులు పాల్గొన్నారు

హకీం విశ్వప్రసాద్‌కు ప్రతిష్ఠాత్మక మల్టిపుల్ అవార్డు



నాగర్ కర్నూల్ రూరల్, నవంబర్ 01, (వుదయం ప్రతినిధి):
నాగర్‌కర్నూల్ లయన్స్ క్లబ్ సభ్యుడు హకీం విశ్వప్రసాద్‌కు ప్రతిష్ఠాత్మక మల్టిపుల్ అవార్డు లభించింది. శనివారం రాత్రి హైదరాబాద్‌లోని శామీర్‌పేటలో నిర్వహించిన మల్టిపుల్ అవార్డ్స్ నైట్ కార్యక్రమంలో ఆయన ఈ అవార్డును అందుకున్నారు. గత మల్టిపుల్ చైర్మన్ రాజేంద్రప్రసాద్, మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ మహేంద్రకుమార్ రెడ్డి, ప్రస్తుత మల్టిపుల్ చైర్మన్ అమర్‌నాథ్ రావు, ప్రస్తుత గవర్నర్ సురేష్ జగ్నాని చేతుల మీదుగా విశ్వప్రసాద్ అవార్డును స్వీకరించారు. గత ఏడాది డిస్ట్రిక్ట్ మెంబర్‌షిప్ కోఆర్డినేటర్‌గా పనిచేసిన సమయంలో కొత్త లయన్స్ క్లబ్‌ల స్థాపనకు, పాత క్లబ్‌లలో నూతన సభ్యుల చేరికకు విశ్వప్రసాద్ చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డు దక్కింది.
ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్లు రాధాకృష్ణ, చెన్నకిషన్ రెడ్డి, హరినారాయణ్ బట్టడ్ తదితరులు పాల్గొని విశ్వప్రసాద్‌ను అభినందించారు. నాగర్‌కర్నూల్ లయన్స్ క్లబ్ సభ్యులు కూడా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా విశ్వప్రసాద్ మాట్లాడుతూ.. 20 ఏళ్ల క్రితం నాగర్‌కర్నూల్ లయన్స్ క్లబ్‌లో సభ్యత్వం తీసుకున్నానని, అప్పటి నుంచి ప్రతి ఏడాది క్లబ్ అధ్యక్షులకు సహకరిస్తూ పలు సేవా కార్యక్రమాలకు తోడ్పడుతున్నానని తెలిపారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించే కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్నానని పేర్కొన్నారు. అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని, క్లబ్ అభివృద్ధికి భవిష్యత్తులోనూ కృషి చేస్తానని చెప్పారు. ఈ అవార్డు రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

అంబేడ్కర్ చౌక్‌లో కారు విధ్వంసం.. నిండు ప్రాణం బలి!

మృత్యువులా దూసుకొచ్చిన కారు.. కొబ్బరి బొండాల వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టి బీభత్సం
మరొకరి పరిస్థితి విషమం.. ప్రమాదంతో గద్వాలలో కలకలంగద్వాల టౌన్ నవంబర్ 01 (వుదయం బ్యూరో)



గద్వాల పట్టణంలోని అంబేడ్కర్ చౌక్ వద్ద శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగానికి కళ్లెం లేకుండా దూసుకొచ్చిన కారు కొబ్బరి బొండాల లోడుతో వెళ్తున్న వాహనాన్ని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న మల్దకల్ మండలం పాల్వాయి గ్రామానికి చెందిన ఎల్లారెడ్డి మృతిచెందినట్లు సమాచారం. కారులో ఉన్న మరో వ్యక్తి తీవ్రంగా గాయపడగా, ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఒక్కసారిగా జరిగిన ఈ ప్రమాదంతో అంబేడ్కర్ చౌక్ పరిసరాల్లో కలకలం రేగింది. ప్రమాద సమయంలో కారులో ఇద్దరు మాత్రమే ఉన్నట్లు సమాచారం. ఢీకొన్న తీవ్రత, ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. రహదారులపై అతివేగం మరో ప్రాణాన్ని బలిగొందా? అనే ప్రశ్న ఈ ఘటనతో మరోసారి తెరపైకి వచ్చింది. ప్రమాదానికి అసలు కారణాలపై పోలీసుల విచారణలో స్పష్టత రావాల్సి ఉంది.

రామ్‌లీలా మైదానంలో 'ఓటు బచావో.. దేశ్ బచావో' నినాదం

ఢిల్లీ నిరసనలో పాల్గొన్న కోహీర్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముజఫర్ హుస్సేన్



కోహీర్, నవంబర్ 1 (వుదయం ప్రతినిధి):
దేశంలో ఓటర్ల హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల సంరక్షణే లక్ష్యంగా ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఆదివారం దేశ రాజధాని ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. 'ఓటు బచావో.. దేశ్ బచావో' నినాదంతో చేపట్టిన ఈ ఆందోళనలో ఓటర్ల జాబితాల్లో అక్రమాలు జరుగుతున్నాయంటూ ప్రతిపక్ష నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు కోహీర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ముజఫర్ హుస్సేన్ ఢిల్లీకి వెళ్లారు.

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీలు ఆరోపించాయి. ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఇండియా కూటమి నేతలు డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.

ఇండియా కూటమి నిరసన కార్యక్రమంలో పాల్గొన్న కోహీర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ముజఫర్ హుస్సేన్ ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో పాటు ఏఐసీసీకి చెందిన పలువురు జాతీయ నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, ప్రస్తుత రాజకీయ పరిణామాలు, ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న కార్యక్రమాలపై చర్చించినట్లు సమాచారం.
జాతీయ స్థాయి నిరసనలో కోహీర్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్గొనడం స్థానిక కాంగ్రెస్ శ్రేణుల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.

బుర్గుమడ్లలో మామిడి రైతులకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు:

మామిడి తోటల పెంపకంలో రైతులు జాగ్రత్తలను పాటించండి
ఉద్యాన శాస్త్రవేత్త డా. రాజ్ కుమార్.



పర్వతగిరి , నవంబర్ 1 (వుదయం ప్రతినిధి): పర్వతగిరి మండలం బుర్గుమడ్ల గ్రామంలో వర్ధన్నపేట డివిజన్ ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో శనివారం మల్లారెడ్డి మామిడి క్షేత్రంలో రైతులకు ప్రత్యేక అవగాహన, శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యాన శాస్త్రవేత్త డా. రాజ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రస్తుతం మామిడి తోటల పెంపకంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ముఖ్యంగా 'ఎల్-నినో' (జుశ్రీ-చీఱఅశీ) వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో మామిడి రైతులు ఎదుర్కొనే సవాళ్లు, వాటిని అధిగమించేందుకు చేపట్టవలసిన సాంకేతిక చర్యల గురించి దిశానిర్దేశం చేశారు. సకాలంలో ఎరువుల యాజమాన్యం, సరైన నీటి పారుదల పద్ధతులు మరియు కొమ్మల కత్తిరింపుల గ్రాతీబఅ-అఅస్త్ర) ప్రాముఖ్యతను రైతులకు సవివరంగా తెలియజేశారు.వర్ధన్నపేట ఉద్యానవన శాఖ అధికారి వేణు మాధవ్ మాట్లాడుతూ.. ఉద్యానవన శాఖ ద్వారా రైతులకు అందుబాటులో ఉన్న వివిధ ప్రభుత్వ పథకాలు, సబ్సిడీల గురించి వివరించారు. నాణ్యమైన దిగుబడి సాధించడానికి మరియు చీడపీడల నుండి పండ్లను రక్షించుకోవడానికి మామిడిలో తప్పనిసరిగా 'ఫ్రూట్ కవర్స్' వాడాలని రైతులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో ఉద్యానవన విస్తరణ అధికారి రాజర్షి, ఫినోలెక్స్ డ్రిప్ ఫీల్డ్ కో-ఆర్డినేటర్ చిరంజీవి తో పాటు చుట్టుపక్కల వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చర్చిలో ఘనంగా వరల్డ్ సండే స్కూల్ డే వేడుకలు

వివిధ వేషధారణలతో ఆకట్టుకున్న చిన్నారులు





అచ్చంపేట,నవంబర్ 01 (వుదయం ప్రతినిధి)వరల్డ్ సండే స్కూల్ డే సందర్భంగా అచ్చంపేట పట్టణంలోని చర్చిలో ప్రత్యేక వేడుకలు ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా సండే స్కూల్ కు చెందిన చిన్నారులు వివిధ బైబిల్ పాత్రలను ప్రతిబింబించేలా ప్రత్యేక వేషధారణలు ధరించి అందరినీ ఆకట్టుకున్నారు. యేసుక్రీస్తు బోధనలు, ప్రేమ, కరుణ, సేవాభావం, మానవత్వం వంటి విలువలను చిన్నారులకు తెలియజేసే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.
చిన్నారులు ప్రదర్శించిన వివిధ వేషధారణలు, కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.
ఈ వేడుకల్లో చర్చి పాస్టర్ జయన్న, సండే స్కూల్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సంఘ పెద్దలు పాల్గొని చిన్నారులను అభినందించారు. చిన్నతనం నుంచే ఆధ్యాత్మిక విలువలు, నైతిక బోధనలు అలవర్చుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. చిన్నారుల ఉత్సాహం, పాల్గొన్న వారి ఆనందోత్సాహాల మధ్య వరల్డ్ సండే స్కూల్ డే వేడుకలు ఘనంగా ముగిశాయి.

ఈ కార్యక్రమంలో పాస్టర్ జయన్న, సంఘ పెద్దలు జేమ్స్, కరుణాకర్, భాస్కర్, ప్రభాకర్, అబ్షాలోము, చంద్రకాంత్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.
ళ16:30, 1/11/2026ది ఇఎవంష్ఠ చీస్త్రనిశ్రీ: జుఅఎ

చిన్నంబావి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడం బాధాకరం

పీయూ విద్యార్థి నాయకుడు చక్కెర పవన్ కుమార్



చిన్నంబావి మండలం 01 వుదయం రిపోర్టర్చిన్నంబావి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి, పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులను గుర్తించి ఎకరాకు రూ. 20 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని పాలమూరు యూనివర్సిటీ భారత రాష్ట్ర సమితి సీనియర్ విద్యార్థి నాయకులు చక్కెర పవన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంత్రి సొంత మండలమైన చిన్నంబావిని సైతం కరువు మండలాల జాబితాలో చేర్చకపోవడం రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. పంటలు చేతికందక రైతులు తీవ్ర ఆవేదనలో ఉంటే, ప్రభుత్వం కరువు పరిస్థితులను గుర్తించి సహాయక చర్యలు చేపట్టకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. మండలంలోని రైతులు పంటలు ఎండిపోయి తీవ్ర నష్టాల్లో కూరుకుపోతుంటే, మంత్రి తన నియోజకవర్గ రైతుల సమస్యలను పట్టించుకోవాలని, చిన్నంబావి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి ప్రతి రైతుకు ప్రతి ఎకరాకు పరిహారం అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి రైతుల కన్నీళ్లు కనిపించడం లేదా వారి కష్టాలు పట్టించుకునే బాధ్యత లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే చిన్నంబావి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చి సాగునీరు కూడా తక్షణమే పంట పొలాలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముందస్తు చర్యగా ప్రభుత్వం రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా 24 గంటల కరెంటు ఇవ్వాలి సాగునీరు అందుబాటులోకి తెచ్చి ఉంటే ఈరోజు రైతులు ఇంత పెద్ద మొత్తం నష్టపోయి ఉండేది కాదు అని సందర్భంగా అన్నారు. ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక లేకుండా సాగునీరుకు కరెంటు కు సక్రమంగా అందుబాటులోకి తీసుకురాలేక రైతులను నానా ఇబ్బందులు గురి చేస్తున్నారని రైతులకు ఈ కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చింది అని పియు చక్కెర పవన్ కుమార్ తీవ్రస్థాయిలో విమర్శించారు.

శ్రీ గురు పీఠంలో ప్రత్యేక పూజలు....

శివ్వంపేట వుదయం నవంబర్ 01....
మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ ప్రియ శిష్యులు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఫౌండర్ వ్యవస్థాపకులు పెద్దగౌని జిన్నారం రమాదేవి శివకుమార్ గౌడ్ దంపతులు. దివ్య స్వరూపులు విశ్వంజీ మహారాజ్ ఆశీస్సులతో శ్రీ గురు పీఠం లో శ్రీ దత్తాత్రేయ మహాస్వామి శిరిడి సాయిబాబా దేవతామూర్తుల యొక్క మందిరాలు నిర్మించడం ఆ దేవాలయాల్లో త్రిమూర్తుల అవతారుడైన దత్తాత్రేయ మహాస్వామి. సాక్షాత్తు శిరిడి శ్రీ సాయి బాబా ఈ దేవాలయాల్లో కొలువుదీరడం మహా అద్భుతం అని రెండు గుడుల మధ్య పంచవటి ఏర్పాటు చేయడం మరియు ప్రాముఖ్యత సంతరించుకుందని .ఈ దేవతామూర్తులకు ఆశ్వయుజ మాసం బహుళ సప్తమి తిథినాడు శ్రీ దత్తాత్రేయ స్వామిని ఆరాధించడం ఎంతో విశిష్టమైనది కావడంతో ఆదివారం పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేసి శ్రీ గురు పీఠం ప్రధాన అర్చకులు శాస్త్రుల నటరాజ్ శర్మ ఆధ్వర్యంలో దత్తాత్రేయ మహాస్వామికి షిరిడి సాయిబాబా దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ భారత దేశంలోనే ఎక్కడా లేని విధంగా శ్రీ గురు పీఠంలో త్రిమూర్తుల అవతార్హైన దత్తాత్రేయ మహాస్వామి భక్తులకు దర్శనమియడం. ఇక్కడే శిరిడి సాయిబాబా దేవాలయంలో శిరిడి లో సాయిబాబా ఎలా అయితే దర్శనమిస్తున్నారో అదే రూపంలో శ్రీ గురు పీఠంలో కొలువుదీరి భక్తులకు దర్శన భాగ్యం కల్పించడం మహాద్భుతం అని వారు వర్ణించారు. ఇంతటి గొప్ప మందిరం గూడూరు లోని గురు పీఠంలో నిర్మితమవడం ఈ దేవత మూర్తులు ఒకే చోట పంచవటి దత్తాత్రేయ మహాస్వామి శిరిడి సాయిబాబా దేవతామూర్తులను భక్తులు దర్శనం చేసుకోవడం మహాభాగ్యమని వారు తెలిపారు. సాయిబాబా భక్తుడు మాట్లాడుతూ ఇక్కడికి రాకముందు నాకు ఎన్నో కష్టాలు ఉండేవని ఒకరోజు గూడూరులో శ్రీ గురు పీఠంలో శ్రీ దత్తాత్రేయ మహాస్వామి మరియు షిరిడి సాయిబాబా వీధితోపాటు పంచవటి నిర్మితమై ఉన్నది అని తెలిసిన మరుసటి రోజు ఇక్కడికి వచ్చి భగవంతుని దర్శనం చేసుకొని కొద్దిసేపు కూర్చొని ధ్యానం





చేసుకోవడం జరిగింది. ఆ వారం రోజుల్లోనే నా కష్టాలు తొలగిపోయి నాకు ప్రశాంతత లభించింది నాటి నుండి నేను ఇక్కడికి వస్తున్నానని ఆయన తెలిపారు. భగవంతుని మనస్ఫూర్తిగా ధ్యానించినచో మన మొర ఆలకించి మన కోరుకున్న పలం లభిస్తుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పట్టబద్రులందరూ నవంబర్ 6 లోపు ఓటు నమోదు చేసుకోవాలి.

మీసేవ కేంద్రాల్లో గాని, పార్టీ ఏర్పాటు చేసిన ఆన్లైన్ కేంద్రం వద్ద ఓటును నమోదు చేసుకోవాలి.



పర్వతగిరి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు
పర్వతగిరి , నవంబర్ 1 (వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా వర్వతగిరి మండలం లోని పట్టభద్రులందరూ నవంబర్ 6 లోపు ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు చేసుకోవాలని లేదంటే నవంబర్ 6 దాటితే ఓటు నమోదు చేసుకుని అవకాశం కోల్పోయి ఓటు వేసే అవకాశం పట్టభద్రులకు ఉండాలని పర్వతగిరి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు పట్టభద్రులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టభద్రులందరూ త్వరగా ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదును మీ సేవ కేంద్రం వద్ద గాని పార్టీ ఏర్పాటు చేసిన ఆన్లైన్ కేంద్రం వద్ద గాని ఆయా గ్రామాల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జిలకు ఆయా గ్రామాల పట్టభద్రులు ఓటుకు సంబంధించిన ధ్రువపత్రాలను అందజేస్తే వెంటనే పార్టీ ఏర్పాటు చేసిన ఆన్లైన్ కేంద్రం వద్ద ఉచితంగా ఓటు నమోదు చేస్తున్నట్లుబిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు తెలుపుతూ, నవంబర్ 6 లోపు మాత్రమే ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని తెలుపుతూ, పట్టభద్రులు త్వరగా ఓటు నమోదు చేసుకునే కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్సీ ఎన్నికల గ్రామ ఇంచార్జ్ లకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు పట్టభద్రులకు పిలుపునిచ్చారు.

ఓట్ బచావో.. దేశ్ బచావో నినాదంతో కాంగ్రెస్ ర్యాలీ...



రాయపర్తి నవంబర్ 1 (వుదయం ప్రతినిధి): రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'ఓట్ బచావో.. దేశ్ బచావో' కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి. అయూబ్, స్టేట్ కాంగ్రెస్ లీగల్ సెల్ వైస్ ప్రెసిడెంట్ నిమ్మని శేఖర్ రావు, మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, సామాజిక కార్యకర్త తక్కలపల్లి రవీందర్ రావు తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఓట్ బచావో.. దేశ్ బచావో కార్యక్రమానికి సంఘీభావం ప్రకటిస్తూ ర్యాలీలో భాగస్వాములయ్యారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాధాన్యత, దాని పరిరక్షణ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని పార్టీ నాయకులు పేర్కొన్నారు.కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు.

చిరంజీవి క్లాప్‌తో రామ్ చరణ్–సుకుమార్ చిత్రం ప్రారంభం



వుదయం సినిమా : మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, మాస్టర్ స్టోరీటెల్లర్ సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ ఘనంగా ప్రారంభమైంది. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, టీసిరీస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక పాన్ ఇండియా సినిమా హైదరాబాద్‌లో నేడు సంప్రదాయబద్ధంగా జరిగిన పూజా ముహూర్తంతో ప్రారంభమైంది. ఈ వేడుకకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరై ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టారు.దిల్ రాజుతో కలిసి స్క్రిప్ట్‌ను చిత్ర బృందానికి అందజేశారు. టీసిరీస్ భూషణ్ కుమార్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. వేడుకకు హాజరైన దర్శకులు తొలి షాట్‌కు దర్శకత్వం వహించారు. రామ్ చరణ్, సుకుమార్ విజయవంతమైన కలయికలో మరో కొత్త అధ్యాయానికి ఈ ప్రారంభోత్సవం నాంది పలికింది. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'రంగస్థలం' తెలుగు సినిమాలో ఓ మైలురాయిగా నిలిచింది. కథనం, నటీనటుల పెర్ఫార్మెన్స్‌లు, సాంకేతిక నైపుణ్యంతో ఆ సినిమా ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇప్పుడు మరో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ కోసం ఈ ఇద్దరూ చేతులు కలపడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ఈ సినిమాలో తన పాత్ర కోసం రామ్ చరణ్ పూర్తిగా కొత్తగా మారబోతున్నారు. సుకుమార్ ఆయనను మునుపెన్నడూ చూడని విభిన్నమైన అవతార్‌లో చూపించనున్నారు. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్, విజయ ప్రసాద్ బండ్రెడ్డి, భూషణ్ కుమార్ ఈ చిత్రాన్ని పాన్ ఇండియా ప్రేక్షకులను ఆకట్టుకునేలా భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ సినిమా అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో నీలం, ఆకుపచ్చ, బంగారు రంగుల కలయికతో రూపొందించిన అద్భుతమైన నెమలి ఈక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ఆర్ట్ వర్క్ లో రామ్ చరణ్ ముఖాన్ని అందంగా మిళితం చేశారు. క్రియేటివ్ బ్రష్‌స్ట్రోక్స్ పోస్టర్‌కు ప్రత్యేకమైన ఆకర్షణ తీసుకొచ్చాయి. మేకర్స్ విడుదల చేసిన "యు కెన్ ఇమాజిన్" అనే క్యాప్షన్ ఈ ప్రతిష్ఠాత్మక కలయికపై ప్రేక్షకుల్లో ఉన్న భారీ అంచనాలను తెలియజేస్తోంది. రామ్ చరణ్, సుకుమార్ మరోసారి కలిసి పనిచేస్తుండటంతో ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే మ్యాసీవ్ బజ్ ఏర్పడింది. సినిమాలోని ఇతర నటీనటులు, సాంకేతిక బృందం వివరాలను మేకర్స్ త్వరలో ప్రకటించనున్నారు.

వుదయం సినిమా

గ్యాంగ్‌స్టర్‌గా బాలకృష్ణ..

'దాదా' నుంచి అదిరిపోయే అప్‌డేట్



వుదయం సినిమా : నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా, దర్శకుడు గోపీచంద్ మలినేని తెరకెక్కిస్తున్న 'దాదా' చిత్రం గురించి ఓ ఆసక్తికరమైన వార్త సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమా నుంచి తొలి పాటను దీపావళి పండుగ సందర్భంగా విడుదల చేసేందుకు చిత్ర బృందం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఇదే నిజమైతే పండుగ వేళ బాలయ్య అభిమానులకు ప్రత్యేక కానుక లభించినట్లేనని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కలయికలో వచ్చిన 'వీరసింహారెడ్డి' ఘన విజయం సాధించడంతో వీరి తాజా చిత్రంపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఈ సినిమాలో బాలకృష్ణను మునుపెన్నడూ చూడని విధంగా శక్తిమంతమైన గ్యాంగ్‌స్టర్ పాత్రలో దర్శకుడు చూపించబోతున్నారు.ప్రస్తుతం చిత్రీకరణ శరవేగంగా కొనసాగుతోంది. ముఖ్యంగా ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్న థమన్ పాటలు, నేపథ్య సంగీతంపై అభిమానులు భారీ ఆశలు పెట్టుకున్నారు. గతంలో బాలకృష్ణ చిత్రాలకు థమన్ అందించిన సంగీతం విశేష ఆదరణ పొందిన నేపథ్యంలో 'దాదా' పాటలపైనా అంచనాలు పెరిగాయి. ఈ క్రమంలో తొలి గీతం విడుదలకు దీపావళిని వేదికగా చేసుకోనున్నారనే వార్త అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. ఈ చిత్రంలో కాజల్, నర్గిస్ ఫక్రి కథానాయికలుగా నటిస్తున్నారు. వృద్ధి సినిమాస్ సంస్థ భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. బాలకృష్ణ, గోపీచంద్ మలినేని మరోసారి ఎలాంటి విజయాన్ని అందుకుంటారోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



సూర్య కొత్త అవతారం..

'సీన్'తో దీపావళి సందడి

వుదయం సినిమా : కథానాయకుడు సూర్య నటిస్తున్న తాజా చిత్రం 'సీన్' ట్రైలర్ విడుదలైంది. మలయాళంలో సంచలన విజయం సాధించిన 'ఆవేశం' చిత్ర దర్శకుడు జిత్తు మాధవన్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. యాక్షన్, హాస్యం, ఉత్కంఠభరిత సన్నివేశాల కలయికతో రూపొందిన ఈ ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఇందులో నజ్రియా నజీమ్ కథానాయికగా నటిస్తుండగా, ఆనంద్ రాజ్, లాల్, రాజ్ ప్రియన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జ్యోతిక, సూర్య తమ జాగరం స్టూడియోస్, 2డీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జయశ్రీ దామోదరన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన చిత్ర నామ పరిచయ దృశ్యాలు, ప్రచార చిత్రాలు సినిమాపై ఆసక్తిని పెంచాయి. తొలి రెండు పాటలకు కూడా మంచి స్పందన లభించింది. తాజాగా విడుదలైన ట్రైలర్‌లో డీఎస్పీ ప్రేమ్‌రాజ్‌గా సూర్య కనిపించిన తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆయన పాత్రను దర్శకుడు విభిన్నంగా తీర్చిదిద్దినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. కెరీర్‌లో అత్యున్నత స్థాయిలో ఉన్న సమయంలో ఉద్యోగానికి రాజీనామా చేసి ఏం చేస్తావని అడిగిన ప్రశ్నకు.. రాజకీయాల్లోకి వెళ్తానంటూ సూర్య చెప్పే సమాధానం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇక ఈశ్వరన్ పాత్రలో నస్లేన్ తనదైన నటనతో ఆకట్టుకున్నారు. అతడిని పట్టుకునేందుకు డీఎస్పీ ప్రేమ్‌రాజ్ చేసే ప్రయత్నాలు, ఈ క్రమంలో ఎదురయ్యే సవాళ్లు కథలో ఉత్కంఠను పెంచుతున్నాయి. మరోవైపు పనిమనిషి పాత్రలో నజ్రియా నజీమ్ కనిపించనున్న తీరు కూడా కొత్తగా ఉంది. విభిన్నమైన పాత్రలు, వినోదభరిత సన్నివేశాలతో దర్శకుడు జిత్తు మాధవన్ సినిమాను ఆసక్తికరంగా మలిచినట్లు తెలుస్తోంది. సాంకేతికంగా కూడా చిత్రం ఆకట్టుకునేలా కనిపిస్తోంది. వినీత్ అగస్టిన్ ఛాయాగ్రహణం, సుశిన్ శ్యామ్ అందించిన సంగీతం ట్రైలర్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా యాక్షన్, భావోద్వేగ సన్నివేశాలకు సంగీతం మరింత బలాన్ని చేకూర్చింది. అజ్మల్ సాబు కూర్పు బాధ్యతలు నిర్వహించగా, అశ్విని కాలే నిర్మాణ రూపకల్పన అందించారు. మొత్తంగా యాక్షన్, హాస్యం, ఉత్కంఠభరిత అంశాలతో రూపొందిన 'సీన్' ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రముఖ పంపిణీ సంస్థ ఎన్వీఆర్ సినిమా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 6, 2026న దీపావళి కానుకగా ఈ సినిమా థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

కుటుంబ ప్రేక్షకుల కోసం అందమైన ప్రేమకథ..



వుదయం సినిమా : సకల సమృద్ధి ఆర్ట్స్ పతాకంపై రూపొందుతున్న ప్రొడక్షన్ నంబర్ 1 చిత్రం ఈరోజు పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభం అయింది. హీరో రాజీవ్ వర్మ, హీరోయిన్ మలైకా టి. వాసుపాల్ జంటగా నటిస్తున్నారు. ఈ జంటపై క్లాప్ చంద్రబోస్ కొట్టారు. ప్రొడ్యూసర్ కనుమూరి ప్రసాద్ రాజు కెమెరా స్విచ్ ఆన్ చేయగా, చిత్ర దర్శకుడు గౌతమ్ ప్రసాద్ యల్లపు ఫస్ట్ షాట్ డైరెక్షన్ చేశారు. ఈ చిత్రం తొలి షెడ్యూల్ ఈ నెల 12 నుంచి ప్రారంభం కానుంది. ఈ చిత్రంతో గౌతమ్ ప్రసాద్ యల్లపు దర్శకుడిగా పరిచయం కానున్నారు. ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లేను సైతం గౌతమ్ ప్రసాద్ యల్లపు అందిస్తున్నారు. ఈ చిత్రంలో అజయ్ ఘోష్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, కుమనన్ అలియాస్ రమణ, జెమిని సురేష్, రమణ భార్గవ్, శివాజీ రాజా, ఆయూషి కీలక పాత్రలు పోషిస్తున్నారు. కనుమూరి ప్రసాద్ రాజు నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఆర్‌కే సేనాపతి సినిమాటోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు. హైదరాబాద్‌లో ఈ నెల 12వ తేది నుంచి తొలి షెడ్యూల్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ చిత్రాన్ని నాలుగు షెడ్యూల్స్‌లో ముగించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. మిగిలిన షెడ్యూల్స్ కోనసీమ పరిసర ప్రాంతంలో జరుగనున్నాయి. ఇది ఫ్యామిలీ బ్యాక్ డ్రాప్‌లో జరిగే ప్రేమ కథ చిత్రం, కుటుంబం మొత్తం ఈ చిత్రాన్ని చూసి హాయిగా ఎంజాయ్ చేసే విధంగా దర్శకుడు చిత్రీకరిస్తున్నారు.

కొత్త ప్రేమకథతో అలరించేందుకు వస్తున్న

'ఇట్లు అర్జున'



వుదయం సినిమా : కింగ్ నాగార్జున సమర్పణలో రూపొందుతున్న నూతన చిత్రం 'ఇట్లు అర్జున' విడుదల తేదీ ఖరారైంది. అనీష్ కథానాయకుడిగా పరిచయమవుతున్న ఈ సినిమాలో మలయాళ నటి అనస్వర రాజన్ కథానాయికగా నటిస్తున్నారు. మహేష్ ఉప్పల ఈ చిత్రంతో దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు. మరో విశేషమేమిటంటే.. దర్శకుడు వెంకీ కుడుముల ఈ సినిమా ద్వారా నిర్మాతగానూ కొత్త ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నారు. ఆయన స్థాపించిన వాట్ నెక్స్ట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నవంబర్ 13న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాను విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రచార చిత్రానికి మంచి స్పందన లభిస్తోంది. భారీ క్యాలెండర్‌పై అనీష్, అనస్వర రాజన్ పక్కపక్కనే కూర్చున్నట్లుగా రూపొందించిన ఈ చిత్రం ఆకట్టుకుంటోంది. గులాబీ రంగు దుస్తుల్లో అనస్వర రాజన్ అందంగా కనిపిస్తుండగా, సాధారణమైన ఆధునిక దుస్తుల్లో అనీష్ స్టైలిష్‌గా దర్శనమిచ్చారు. ఓ మూగ యువకుడి జీవితంలో చోటుచేసుకునే ప్రేమ సంఘటనల నేపథ్యంలో ఈ చిత్ర కథ సాగనుంది. అర్జున్ అనే యువకుడు కీర్తిని తన మనసులోనే ప్రేమిస్తూ ఉంటాడు. తన ప్రేమను వ్యక్తం చేయలేని అతడి జీవితంలో అనూహ్యమైన పరిణామాలు చోటుచేసుకుంటాయి. ప్రేమ, హాస్యం, సాహసం, అనుకోని మలుపులతో కథ ఆసక్తికరంగా సాగుతుందని చిత్ర వర్గాలు వెల్లడించాయి. భావోద్వేగాలకు వినోదాన్ని జోడిస్తూ విభిన్నమైన ప్రేమకథగా ఈ సినిమాను తెరకెక్కించారు. ఇప్పటికే కింగ్ నాగార్జున ఈ చిత్రాన్ని వీక్షించి, కథాంశం, కథనంలోని కొత్తదనాన్ని ప్రశంసించినట్లు చిత్ర బృందం వెల్లడించింది. ఆయన అందించిన ప్రోత్సాహం యువ నటీనటులు, సాంకేతిక నిపుణుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. సాంకేతిక విభాగంలోనూ పలువురు కొత్త వారు ఈ సినిమాతో పరిచయమవుతున్నారు. రాజా మహదేవన్ ఛాయాగ్రాహకుడిగా అరంగేట్రం చేస్తుండగా, తమన్ ఎస్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు సంగీత ప్రియులను ఆకట్టుకుంటున్నాయి.

రావణుడి పాత్ర వెనుక ఆసక్తికర అనుభవం పంచుకున్న యశ్



వుదయం సినిమా : రాకింగ్ స్టార్ యశ్ ప్రస్తుతం ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న 'రామాయణ' చిత్రంలో రావణుడి పాత్రను పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా తన కుమారుడితో జరిగిన ఆసక్తికర సంభాషణను ఆయన గుర్తుచేసుకున్నారు. తాను రావణుడిగా నటిస్తున్నానని చెప్పినప్పుడు తన చిన్న కుమారుడు ఆశ్చర్యపోయాడని, అసలు ఆ పాత్ర ఎందుకు చేస్తున్నావంటూ ప్రశ్నించాడని వెల్లడించారు. నితేశ్ తివారీ దర్శకత్వంలో రెండు భాగాలుగా రూపొందుతున్న ఈ ఇతిహాస చిత్రంలో యశ్ నటించడంతో పాటు, తన మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంస్థ ద్వారా సహ నిర్మాతగానూ వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా కోసం సిద్ధమవుతున్న సమయంలో తన కుమారుడికి రామాయణంలోని పాత్రల స్వభావం, వాటి వెనుక ఉన్న సందేశాన్ని వివరించాల్సి వచ్చిందని తెలిపారు. తన తండ్రి రావణుడి పాత్రలో నటిస్తున్నాడని తెలుసుకున్న కుమారుడు తొలుత నమ్మలేకపోయాడని యశ్ చెప్పారు. రామాయణ కథను పూర్తిగా అర్థం చేసుకోవాలంటే అందులోని అన్ని పాత్రలను తెరపై చూపించాల్సిన అవసరం ఉందని తనకు వివరించినట్లు తెలిపారు. ఒక నటుడు పోషించే పాత్రకు, నిజ జీవితంలో అతడి వ్యక్తిత్వానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని చిన్నారికి అర్థమయ్యేలా చెప్పడం కొంత సవాలుగా మారిందన్నారు. ఈ సందర్భంగా కుమారుడికి శ్రీరాముడి గొప్పతనాన్ని వివరిస్తూ.. రామాయణంలో ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాల్సిన వ్యక్తి శ్రీరాముడేనని చెప్పినట్లు యశ్ వెల్లడించారు.

'జంగా'పై పెరుగుతున్న అంచనాలు



వుదయం సినిమా : శ్రీమతి వనిత కిలారి సమర్పణలో ఆర్‌కె ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్ మీద రమ్య కిలారి, జయ చంద్ర నాయుడు కిలారి నిర్మిస్తున్న చిత్రం 'జంగా'. త్రిగుణ్, నేహా పఠాన్, వరలక్ష్మీ శరత్ కుమార్, శ్రావణ్, మధునందన్ , గగన్ విహారి, చందు గౌడ,సమీర్, నాగ మహేష్,భూపాల్, రఘు కారుమంచి, రచ్చ రవి, ప్రధాన పాత్రల్లో రాబోతోన్న ఈ మూవీకి కెవిన్ గడ్డం(శ్రీహరి) కథ, స్క్రీన్ ప్లే అందిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటి వరకు వదిలిన పోస్టర్లు సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. తాజాగా హీరో త్రిగుణ్ పాత్రను రివీల్ చేస్తూ పోస్టర్‌ను వదిలారు 'జంగా' చిత్రంలో త్రిగుణ్ 'శివ' అనే పాత్రలో రా అండ్ రస్టిక్ కారెక్టర్‌ను పోషిస్తున్నారు. తాజాగా వదిలిన ఫస్ట్ లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ప్రస్తుతం త్రిగుణ్ బిగ్ బాస్ ఇంట్లో రప్ఫాడిస్తున్న సంగతి తెలిసిందే. ఆల్రెడీ ఇప్పుడు బిగ్ బాస్ విన్నర్ రేసులో త్రిగుణ్ దూసుకుపోతోన్న సంగతి తెలిసిందే. మరో త్రిగుణ్ నటిస్తున్న చిత్రాలకు సంబంధించిన పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఇకపై 'జంగా' టీం నుంచి వరుసగా అప్డేట్లు రానున్నాయి. ఈ సినిమాకి కృష్ణ సౌరభ్ సంగీతాన్ని అందిస్తుండగా.. వెంకట్ సి. దిలీప్ కె మెరామెన్‌గా పని చేస్తున్నారు.ప్రసాద్ వర్మ, ప్రేమ్ రాజ్ మాటలు రాయగా.. కాసర్ల శ్యాం, పూర్ణాచారి, కళ్యాణ్ చక్రవర్తి పాటల్ని రాస్తున్నారు.ప్రవీణ్ పూడి ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. త్రిగుణ్, నేహా పఠాన్, వరలక్ష్మీ శరత్ కుమార్, శ్రావణ్, మధునందన్ , గగన్ విహారి, చందు గౌడ,సమీర్, నాగ మహేష్,భూపాల్ రాజు , రఘు కారుమంచి, రచ్చ రవి కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

చిన్న సినిమాల మనుగడ ప్రశ్నార్థకం..



వుదయం సినిమా : తెలుగు చిత్ర పరిశ్రమలో చిన్న సినిమాలకు అన్యాయం జరుగుతోందని, కొద్దిమంది చేతుల్లోనే ఇండస్ట్రీ వ్యవస్థ నడుస్తోందని 'ఓ అందాల రాక్షసీ' సినిమా హీరో, దర్శకుడు షిరాజ్ మెహదీ సంచలన ఆరోపణలు చేశారు. చిన్న సినిమాలు ఎదగకుండా అడ్డుకుంటున్నారని,వంద సినిమాలు విడుదలైతే కేవలం రెండు, మూడు చిత్రాలకే ప్రాధాన్యం ఇస్తూ మిగిలిన వాటిని నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన ఇండస్ట్రీలోని పరిస్థితులపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

ఏడాదిన్నరగా ఒంటరి పోరాటం!

తెలుగు సినీ పరిశ్రమలో తాను గత ఏడాదిన్నరగా వ్యవస్థతో పోరాడుతున్నానని షిరాజ్ మెహదీ తెలిపారు. తన వెనుక పెద్దవాళ్లు ఎవరూ లేరని, తప్పు చేసినవారే పెద్దవాళ్లుగా చలామణి అవుతున్నారని వ్యాఖ్యానించారు. తప్పు చేసినవారిలోనే భయం ఉంటుందని పేర్కొంటూ, చిన్న సినిమా నిర్మాతలకు న్యాయం జరిగే వరకు తన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

నోటీసులిచ్చినా స్పందన కరువు!

పీవీఆర్, ఐనాక్స్, ఏషియన్ ఫిల్మ్స్‌తో పాటు పలువురు సినీ ప్రముఖులకు నోటీసులు, తుది నోటీసులు, ఫిర్యాదులు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు స్పందన రాలేదని ఆయన ఆరోపించారు. సునీల్, దిల్‌రాజు, సురేష్‌బాబు, అశోక్‌కుమార్, ప్రసన్నకుమార్, భరత్ చౌదరి, భరత్ భూషణ్ తదితరుల పేర్లను ప్రస్తావిస్తూ తనకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

Printed, Published & Owned by Sirikonda Maria, Printed at Sri Rama Avadutha Offset, 9-2-57, Mayuri Centre, Khammam - 507001 and Published from H. No. 10-6-77, Mamillagudem, Khammam - 507001, Telangana.
Editor : Sirikonda Maria, RNI No. APTEL/2013/53008. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676.